ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

| శనివారం, నవంబర్ 22, 2025 | సంపుటి - 22 | సంచిక 61 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ కట్టుకథే..

- నిరాధుయులను పట్టుకుని కాల్చి చంపిండ్లు
- ఈనెల 23న నిరసన దినం పాటించాలి
- మావో కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అజయ్ పేరిట లేఖ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

రెండు రోజుల క్రితం మారేడుమిల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్ పూర్తిగా పోలీసుల కట్టుకథ అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట ఓ లేఖ విడుదల చేశారు. కేంద్రకమిటీ సభ్యూడు, దండ కరణ్య స్పెషల్ జోనల్ కమిటీ కారూదర్శి కామ్రేడ్ మాడ్వి ఎన్‌కౌంటర్ బూటకమని ఆయన తెలిపారు. కేంద్రకమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మాడ్వి హిడ్మా, కామ్రేడ్ రాజే తో పాటు కొంతమందిని

2


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

## గత జీవోల ఆధారంగానే

# భూ కేటాయింపులు



## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

### గతంలోలాగా భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు

- అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

2

*2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం.*

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):**

పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు

## తెలంగాణలో భారీ

# భూ కుంభకోణం

### రూ.4 లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు

- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.

2

**హైదరాబాద్, నవంబర్21(నినాదం):**

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూము లు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిరదని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు.

### ఉపరితల ఆవర్తన ప్రభావం

ఏపీలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు



**అమరావతి, నినాదం:**

వాతావరణంలో నెలకొన్న పరిస్థితుల ప్రభావంతో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారంకి దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు.

6

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

- ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,నవంబర్21(నినాదం):**

2

65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని



### హైదరాబాద్ చేరుకున్న

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

2

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):**

ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

## కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

- ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలి
- లేదంటే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం
- సిఎం చంద్రబాబుకు జగన్ లేఖ



*కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ సిఎం జగన్ అన్నారు. ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను సమర్థవంతంగా వినిపించాలని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్ర బాబుకు మాజీ సీఎం వైఎస్ జగన్ 9 పేజీలతో కూడిన లేఖ రాశారు.*

## కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

- యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా
- మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు
- మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు

2

**అమరావతి,నవంబర్21(నినాదం):**

సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు.



6

## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

- స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ
- పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం



**హైదరాబాద్, (నినాదం):**

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

5

## నాగార్జున సాగర్ కుడికాలువకు గండి

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రులు

### యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు

నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు.

## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

- పోలీసుల వద్ద ఉన్నారనే ఆధారాలు లేవు
- హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు స్పష్టీకరణ



**అమరావతి, నినాదం:**

2

మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసనం మూసివేసింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని

### ఎపి టెన్త్ పరీక్షల తేదీలు

## విడుదల

### మార్చి 16వ నుంచి ఏప్రిల్ 1వరకు షెడ్యూల్

**అమరావతి, నినాదం:**

ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. ఈమేరకు రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు వివరాలను వెల్లడిరచింది. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది.16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు.

### 2025-26కి గాను ఉన్నత విద్యాభ్యాస స్కాలర్‌షిప్‌ల కోసం

## దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ముథూట్ ఫైనాన్స్

- 210 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ ఏడాది స్కాలర్‌షిప్‌ల మంజూరు

2

Muthoot Finance

భారతదేశపు అతి పెద్ద గోల్డ్ లోన్ ఎన్‌బీఎఫ్‌సీ అయిన ముథూట్ ఫైనాన్స్, 2025-26కి గాను 9వ విడత ముథూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. ప్రొఫెషనల్ కోర్సుల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు అందించే లక్ష్యంతో 2025-26 ప్రొఫెషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

- డిసెంబర్‌లో చారిత్రక నాణేల సదస్సు
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



2

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):**

హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణెలిల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక

## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## గత జీవోల ఆధారంగానే భూ కేటాయింపులు

చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ కట్టుకథే..

విజయవాడలో నవంబర్ 15న నిరాయుధంగా ఉన్నవారిని పట్టుకుని క్రూరంగా హత్య చేసి మారెడుమిల్లి ఎన్ కౌంటర్ కట్టుకథను అల్లారని పేర్కొన్నారు. కేంద్రకమిటీ సభ్యుడైన కామ్రేడ్ హిడ్మా అతని సహచరి కామ్రేడ్ రాజే కొద్దిమంది వ్యక్తులతో కలిసి చికిత్స నిమిత్తం విజయవాడకు వెళ్లారని చికిత్స పొందుతున్న క్రమంలో కొందరు చేసిన ద్రోహం వలన స్పష్టమైన సమాచారం పోలీసులకు చేరిందన్నారు. కేంద్ర హోం మినిస్ట్రీ డైరెక్షన్ లో ఆంధ్ర ఎస్బ్బ నవంబర్ 15న వీరిని తమ అదుపులోకి తీసుకుని లొంగదీసుకోవడానికి ప్రయత్నించి విఫలమై క్రూరంగా హత్య చేశారని ఆయన ఆరోపించారు. మారెడుమిల్లి అడవుల్లో ఎన్ కౌంటర్ జరిగిందని, ఆయుధాలు దొరికాయని, ఆరుగురు చనిపోయారని ప్రకటించటంలాంటివన్ని పచ్చి అబద్దాలేనన్నారు. తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి, ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంత పటిమను చూపించిన కామ్రేడ్ హిడ్మాకు సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా శ్రద్ధాంజలి అర్పిస్తుందన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ – బీజేపీ మనువాదులు పచ్చి ఫాసిస్టు దమనకాండను కొనసాగిస్తున్నారని. నిత్యం హత్యలతో ప్రజలను భయకంపితులను చేసే ప్రయత్నం చేస్తున్నారని ఫాసిస్టు ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఈ హత్యలను చేస్తుందన్నారు. ఈ క్రూర హత్యకాండకు వ్యతిరేకంగా 'నవంబర్ 23'న దేశవ్యాప్త నిరసన దినంగా పాటించాలనిఆయన లేఖలో పిలుపునిచ్చారు.

## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవ్ జీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరపు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరుపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్బంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

జాతీయ నాణెళిల సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంచనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణెళిల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణెళిల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మాటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణెళిల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ



త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు



తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడిరచారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్దిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.


**HINDUJA HOUSING FINANCE**

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ రామదాసు గారి బాల నరసింహులు తండ్రి ఆర్. పుల్లయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి రామదాసు గారి లక్ష్మి భర్త ఆర్. బాల నరసింహులు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 7-100, రామస్వామి గుడివీధి, నార్పాల, అనంతపురం జిల్లా - 515425. రుణ ఖాతా నెంబు. AP/ANP/ANPR/A000000029. | 07-07-2025 రూ. 7,57,338/- | 21-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): అనంతపురం జిల్లా, సింగనమల ఉప జిల్లా, నార్పాల గ్రామం మరియు మండల భూములు, పంచాయతీ ఏరియా, 7వ వార్డు, సర్వే నెం. 144/1ఎ, కొలతలు తూర్పు - పడమర 29 అడుగులు లేదా 8.8 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 13 అడుగులు లేదా 3.96 మీటర్ల స్థలం, డి.నెం. 7/101, అసెస్‌మెంట్ నెం: 3950, ఆర్‌సిసి దాబాతో కూడిన స్థలం 41.88 చ।।గ।।ల విస్తీర్ణములో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తలారి శ్రీరాములు యొక్క ఇల్లు, దక్షిణం: చాకల పుల్లమ్మ యొక్క ఇల్లు, తూర్పు: శాతగిరి యొక్క ఇల్లు, పడమర: దారి. ఈ సరిహద్దులలో తూర్పు - పడమర 29 అడుగులు లేదా 8.8. మీటర్లు, ఉత్తరం - దక్షిణం 13 అడుగులు, లేదా 3.96 మీటర్ల స్థలం, డి.నెం. 7/101, అసెస్‌మెంట్ నెం: 3950, ఆర్‌సిసి దాబాతో కూడిన స్థలం 41.88 చ।।గ।।ల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు, అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధ హక్కులు ఉన్నాయి. | | |
| 2 | 1. శ్రీ నగరం నాగరాజ తండ్రి ఎన్. సాల్వయ్య (రుణగ్రహీత), 2. శ్రీ ఎన్. సత్య తండ్రి నాగరాజ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 15-19, అడుసుపల్లి, ఇర్రంగారిపల్లి, పాకాల, చిత్తూరు జిల్లా-517112. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000524. | 18-08-2025 రూ. 6,73,269/- | 18-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తిరుపతి జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, పాకాల మండలం, ఎరంగారి గ్రామపంచాయతీ, పాకాల గ్రా।। మజరా, అడుసుపల్లి హెచ్.డబ్ల్యు, తిరుపతి జిల్లా, సర్వే నెం. 851/1ఎ, వార్డ్ నెం: 13తో గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్. బాటసారి యొక్క ఇల్లు, దక్షిణం: ఎన్. రెడ్డప్ప యొక్క ఇల్లు, పడమర: కె. వాసు యొక్క ఇల్లు, ఉత్తరం: రాజా వీధి. ఈ సరిహద్దులలో 78 చ।।గ।।లు లేదా 700 చ।।అ।।ల ఖాళీ స్థలం సర్వే నెం. 851/1ఎలో ఉంది. | | |
| 3 | 1. శ్రీమతి పుట్టా ప్రభావతి భర్త పి. మునిశంకర్ (రుణగ్రహీత), 2. శ్రీ పి. మునిశంకర్ తండ్రి పి. మునికృష్ణయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 4-12, మంబేడు, వెదురుకుప్పం, చిత్తూరు జిల్లా - 517589. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000046. | 10-07-2025 రూ. 8,27,743/- | 20-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటి నగరం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వెదురుకుప్పం మండలం, మంబేడు పంచాయతీ ఏరియా, దిగువ గిరిడోనా ఎ.ఎ.డబ్ల్యు గ్రామం, సర్వే నెం. 242/11బి, డోర్ నెం: 4-12, అసెస్‌మెంట్ నెం: 203, దానిలో తూర్పు- పడమర 45.5 అడుగులు లేదా 13.868 మీటర్లు, ఉత్తరం- దక్షిణం 41.5 అడుగులు లేదా 12.649 మీటర్లు, కొలతలు 209.80 చ।।గ।।ల స్థలంలో సగం పూర్తైన ఆర్‌సిసి భవనం, గ్రౌండ్ ఫ్లోర్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: బి. వెంకట ముని కి చెందిన ఆస్తి, తూర్పు: పి. చిన్న గురువయ్యకు చెందిన ఇల్లు, పడమర: గుట్ట. వీటిలో 209.80 చ।।గ।।ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి దాబా ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్‌తో 930.41 చ।।అ।।ల విస్తీర్ణము మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 4 | 1. శ్రీమతి టి.ఆర్. విజయ భర్త టి.ఆర్. శివలింగం (రుణగ్రహీత), 2. శ్రీ టి.ఆర్. శివలింగం తండ్రి టి.జి. రాగేంద్రన్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: శ్రీరాములు గుడి వీధి, కరకంటపురం, నగరి, చిత్తూరు జిల్లా - 517592. రుణ ఖాతా నెంబు. AP/NLR/TPTI/A000000389. | 11-07-2025 రూ. 7,13,178/- | 18-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం మరియు నగరి మండలం, నెం. 84 సత్రవాడ గ్రామం, కరకంటపురం గ్రామం, మున్సిపల్ డోర్: 7-1-213, దళితవాడ గ్రామకంఠం, సర్వే నెం. 242, దీనిలో అసెస్‌మెంట్ నెం: 118004554, ఆర్‌సిసితో నిర్మించబడిన మోల్డింగ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తూర్పు వైపు వీధి, దక్షిణం: సోమసుందరం మొదలియార్ భూమి, తూర్పు: టి.సి. దేశయ్య యొక్క స్లాబ్ ఇల్లు, పడమర: అమావాసయ్య యొక్క స్లాబ్ ఇల్లు. ఈ సరిహద్దుల్లో 1834 చ।।అ।।లు లేదా 203.77 చ।।గ।।లు, 170.23 చ।।గ।।ల ఆర్‌సిసి మోల్డింగ్ ఇంటి స్థలం 434 చ।।అ।।ల విస్తీర్ణం, అన్ని ఫిట్టింగులు మరియు ఫిక్చర్లు అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 22-11-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**Muthoot Finance** **వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్** **GSTN - 36AABCT0343B1ZZ**

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

**కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.**

**మొదటి వేలం తేదీ : 03.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.6-6-11/3/14/1, 1వ అంతస్తు, బి.రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్ (ఆదిలాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.6-6-11/3/14/1, 1వ అంతస్థు, బి.రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్, ఎమ్.జి. రోడ్డు, ఆదిలాబాద్ (ఆదిలాబాద్ జిల్లా).** అదిలాబాదు-ద్వారకా నగర్(2244)- MAL- 15059, 15195, SRS- 193, 66, 249, ఆదిలాబాద్-M G రోడ్(2243)- SRS- 35, 185, MHL- 362,

**మొదటి వేలం తేదీ : 05.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 1-1-83/15/1A, 1వ అంతస్థు, బి.ఎస్.ఎస్.ఎల్ ఆఫీసు దగ్గర, తాడ్కోలే రోడ్డు, బన్సువాడ 08466226660 (బాన్సువాడ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-5-72 1వ అంతస్థు, హెచ్.డి.ఎఫ్.సి వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా).** బాన్సువాడ(AP)(2299)- MAL- 12085, 12592, 12436, 12309, SRS- 35, 213, 34, 26, 168,

**మొదటి వేలం తేదీ : 05.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-5-114/36/6 నుండి 12, మొదటి అంతస్థు, ఎదురుగా: రామకృష్ణ థియేటర్, నిజామాబాద్ రోడ్డు, బాన్స్వాడా (బాన్సువాడా నిజామాబాద్ రోడ్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-5-72 1వ అంతస్థు, హెచ్.డి.ఎఫ్.సి వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా).** బాన్స్వాడ-నిజాంబాద్ రోడ్(3986)- MSL- 12126, 12191, SRS- 70, 71, MHL- 50,

**మొదటి వేలం తేదీ : 09.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.1-5-75/72/B, 1వ అంతస్థు, Nr. మహాలక్ష్మి జ్యుయలరీ మార్కెట్, భైంసా08752-232299 (ముధోలే తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.5-11-24, 1వ అంతస్థు, షాప్ నెం.5, దత్తా సాయి కాంప్లెక్స్, Nr. మోహన్ ఎలక్ట్రానిక్స్, పాత బస్టాండ్, నిర్మల్ (నిర్మల్ జిల్లా).** భైంసా(AP)(3662)- MAL- 17231, 17433, 17607, 17741, 18366, 17686, 18454, SRS- 83, 114, MHL- 277, ZIP- 37,

**మొదటి వేలం తేదీ : 10.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం: 13-69/17, 13-69/18, ఫస్ట్ ఫ్లోర్, ఎదురుగా: కొత్త బస్టాండ్ (భీంగల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** భీమ్‌గల్(TE)(4973)- MAL- 1439, SRS- 49, 76, MHL- 154,

**మొదటి వేలం తేదీ : 10.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెంబరు 1 4 338 మొదటి అంతస్థు, ఎస్.బి.హెచ్ బస్టాండ్ మెయిన్ రోడ్డు (బోధన్ తాలూకా) పైన. | 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** బోధన్(AP)(3948)- MAL- 6943, MSL- 13581, SRS- 26, 186, 187, 27,

**మొదటి వేలం తేదీ : 15.12.2025,09:30AM, వేలం చిరునామా : H No. 7-64, 1వ అంతస్థు, ఎదురుగా C.B. వెంకటేశం క్లాత్ స్టోర్, మెయిన్ రోడ్డు దుబ్బాక్-502108 (దుబ్బాక తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #9-3-139, 1వ అంతస్థు, మెదక్ రోడ్డు, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా).** దుబ్బాక్(TE)(4741)- MAL- 4377, SRS- 20, 86, 87,

**మొదటి వేలం తేదీ : 04.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 2-5-259, ఫస్ట్ ఫ్లోర్, రామ్ బజార్ రోడ్డు (జగిత్యాల తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #2-5-259, ఫస్ట్ ఫ్లోర్, రాంబజార్ రోడ్డు, జగిత్యల్ (జగిత్యాల జిల్లా).** జగ్తిఅల్(AP)(4340)- MAL- 5254, 5814, SRS- 37, MHL- 367, 465, ZIP- 119, MDD- 65,

**మొదటి వేలం తేదీ : 06.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ H No:1-46/1/1, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, జన్నారం (గ్రామం & మండలం) (జన్నరం తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెంబరు 30-127.ఫస్ట్ ఫ్లోర్, అమర్ కృష్ణ Loadge.Sg రోడ్డు, జాడ్చర్ల.509301, మెహబూబ్ నగర్, తెలంగాణ (మెహబూబ్ నగర్ జిల్లా).** జన్నారం(TE)(5113)- MHL- 341, 307, 228,

**మొదటి వేలం తేదీ : 12.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెంబరు 8-59 నుండి 8-59/3 1వ అంతస్థు, భగత్ సింగ్ రోడ్డు (జోగిపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్థు, Adj. పోలీస్ స్టేషన్ కు, పోతిరెడ్డిపల్లి "ఎక్స్" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా).** జోగిపేట్(AP)(4443)- MAL- 9605, MSL- 10645, MHL- 326,

**మొదటి వేలం తేదీ : 05.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-5-72 1వ అంతస్థు, హెచ్.డి.ఎఫ్.సి వివేకానంద కాలనీ, కామారెడ్డి 08468224046 (కామారెడ్డి తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-5-72 1వ అంతస్థు, హెచ్.డి.ఎఫ్.సి వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా).** కామారెడ్డి-వివేకానంద కాలనీ(3414)- SRS- 169, 17, 152, 78,

**మొదటి వేలం తేదీ : 09.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ Hno:- 9-128/A 9-128/B, గ్రౌండ్ ఫ్లోర్, ఖానాపూర్ (గ్రామం మరియు మండలం), నిర్మల్ జిల్లా, పిన్:504203, తెలంగాణ రాష్ట్రం. (ఖానాపూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** ఖానాపుర(TE)(5152)- MAL- 1114, 790, 969, 868, MHL- 137, MDL- 215,

**మొదటి వేలం తేదీ : 04.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 2-2-87 నుండి 90 మెయిన్ రోడ్డు పోస్ట్ & MDL: కోరుట్ల, కరీంనగర్, ఫోన్ 08725254449 (కోరుట్ల తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #2-5-259, ఫస్ట్ ఫ్లోర్, రాంబజార్ రోడ్డు, జగిత్యల్ (జగిత్యాల జిల్లా).** కోరుట్ల(AP)(3716)- MAL- 5871, MDD- 154, MDL- 272,

**మొదటి వేలం తేదీ : 08.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.1-9-1/1/E/6, శ్రీ సిద్దిలింగ కాంప్లెక్స్, 1వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ పైన, చమన్ (మెదక్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెంబరు - 3-9-124 మరియు 3-9-125, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, ఆటో నగర్ మెదక్ (మెదక్ జిల్లా).** మెదక్-రితేహున్ బజార్(0769)- MAL- 16048, SRS- 213, తూప్రాన్(AP)(3836)- MHL- 488,

**మొదటి వేలం తేదీ : 10.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H నెం:4-1/2B (నందిపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** నందిపేట్(TE)(4738)- MAL- 6164, 6046, 5699, 5750, 6360, SRS- 37, MHL- 11,

**మొదటి వేలం తేదీ : 12.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.2-3-142, మొదటి అంతస్థు (నారాయణఖేడ్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్థు, Adj. పోలీస్ స్టేషన్ కు, పోతిరెడ్డిపల్లి "ఎక్స్" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా).** నారాయణఖేడ్(AP)(4287)- MAL- 10268, 10339, SRS- 64, MBL- 3106,

**మొదటి వేలం తేదీ : 08.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, లిమిటెడ్ బిల్డింగ్ నెం.1, మొదటి అంతస్థు, హనుమాన్ దేవాలయం దగ్గర, మెయిన్ రోడ్డు, నర్సాపూర్, మెదక్ జిల్లా-502313 (నర్సాపూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెంబరు - 3-9-124 మరియు 3-9-125, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, ఆటో నగర్ మెదక్ (మెదక్ జిల్లా).** నర్సాపూర్(AP)(3581)- SRS- 82, 95, 96, MHL- 677,

**మొదటి వేలం తేదీ : 09.12.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-11-24, 1వ అంతస్థు, షాప్ నెం.5, దత్తా సాయి కాంప్లెక్స్, ఎస్.ఆర్. మోహన్ ఎలక్ట్రానిక్స్, పాత బస్టాండ్, నిర్మల్ (నిర్మల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.5-11-24, 1వ అంతస్థు, షాప్ నెం.5, దత్తా సాయి కాంప్లెక్స్, Nr. మోహన్ ఎలక్ట్రానిక్స్, పాత బస్టాండ్, నిర్మల్ (నిర్మల్ జిల్లా).** నిర్మల్(AP)(3248)- MAL- 13411, 13979, 13897, 13688, MHL- 555, ZIP- 57, MBL- 5096, **| 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** నిర్మల్ - మంచేరియల్ X రోడ్(5153)- MAL- 708, MHL- 196, 161, MDD- 48,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం: 9-2-149 (కొత్తది) 9-2-107 (పాతది), మొదటి అంతస్థు (నిజామాబాద్ - క్యిలా రోడ్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** నిజామాబాద్ - క్యిలా రోడ్(5031)- MAL- 1145, 1182, 1100,

**మొదటి వేలం తేదీ : 11.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #7-1-61/1, ఫస్ట్ ఫ్లోర్, రామ్ గోపాల్ స్ట్రీట్, నిజామాబాద్-503001, 08462-233159ఎపి (నిజామాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా).** నిజామాబాదు-వినాయక్ నగర్(4774)- MAL- 1072, MSL- 3933, నిజామాబాదు-కంఠేశ్వర్(2116)- MAL- 13710, SRS- 74, 59, 43, 60, MML- 2918, నిజామాబాదు(0886)- MAL- 18427, 18553, 18312, SRS- 287, 289, 78, 297, MHL- 584, నిజామాబాదు-ఆర్మూరు(2840)- MAL- 12019, 12052, 12026, SRS- 95, 43, 44, 52, 113, నిజామాబాద్-హైదరాబాద్ రోడ్(2730)- MAL- 8237, SRS- 95, 93, MHL- 444, 270, నిజామాబాద్-బోధన్ రోడ్(2392)- MAL- 17653, 17854, 17715, MHL- 994, 577, ZIP- 71, 173, MBL- 4639, MML- 4566,

**మొదటి వేలం తేదీ : 06.12.2025,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం: 3-109/12, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్ రోడ్డు (పిట్లాం తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-5-72 1వ అంతస్థు, హెచ్.డి.ఎఫ్.సి వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా).** పిట్లం(TE)(5005)- MDD- 5, 63,

**మొదటి వేలం తేదీ : 12.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డి నెం.6-2-19/5 మొదటి అంతస్థు, రైతు బజార్ మెయిన్ రావుడ్ సంగారెడ్డి ఎదురుగా, మెదక్ డిస్ (సంగారెడ్డి తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్థు, Adj. పోలీస్ స్టేషన్ కు, పోతిరెడ్డిపల్లి "ఎక్స్" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా).** పోతిరెడ్డిపల్లి(AP)(2632)- SRS- 60, 46, 105, MHL- 485, 606, సదాశివ్‌పేట్(AP)(2631)- MAL- 14604, 14738, 14483, 14618, 10486, 14679, MSL- 29557, SRS- 39, ZIP- 106, MDD- 176, MDL- 513, MBL- 6796, MHP- 260, సంగారెడ్డి(0878)- MAL- 16242, 16433, 16306, SRS- 114, 60, MHL- 370, 551, 292, సంగారెడ్డి-భవాని నగర్(3013)- MHL- 61,

**మొదటి వేలం తేదీ : 15.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No:8-2-25To29, ఫస్ట్ ఫ్లోర్, M.G.Mటవర్స్, ఓల్డ్ బస్ స్టాండ్ ఎదురుగా.సిద్దిపేట-502103 (సిద్దిపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #9-3-139, 1వ అంతస్థు, మెదక్ రోడ్డు, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా).** సిద్ధిపేట-రైతు బజార్(3070)- MAL- 10465, 10714, MSL- 28900, 29025, 29089, SRS- 175, MHL- 151, 179, ZIP- 166, MDL- 275, 324, MDS- 53, సిద్ధిపేట(1016)- MAL- 25619, 25366, SRS- 177, MHL- 1337, 885, MBL- 8659,

**మొదటి వేలం తేదీ : 13.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎదురుగా: మున్సిపల్ ఆఫీసు, గాంధీ రోడ్డు (రాజన్న సిరిసిల్లా తాలూకా). | 2వ వేలం తేదీ : 17.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-7-10 1వ అంతస్థు, శ్రీ సాయి రాధాకృష్ణ కాంప్లెక్స్ సమీపంలో అంబ్కార్ చౌక్, ఎదురుగా: మున్సిపల్ ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్, గాంధీ రోడ్డు, సిరిసిల్లా (సిరిసిల్లా జిల్లా).** సిరిసిల్ల(AP)(2383)- MAL- 12742, 12453, 12911, 12912, SRS- 242, 435, 398, 300, MHL- 666, MDD- 154, 252,

**మొదటి వేలం తేదీ : 03.12.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno:1-18/1 ఎదురుగా: సేవాలాల్ మహారాజ్ హాస్పిటల్ (ఉట్నూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 16.12.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.6-6-11/3/14/1, 1వ అంతస్థు, బి.రాములు కాంప్లెక్స్, అంబేద్కర్ చౌక్, ఎమ్.జి. రోడ్డు, ఆదిలాబాద్ (ఆదిలాబాద్ జిల్లా).** ఉట్నూర్(TE)(4987)- MAL- 1447, MHL- 180,

**మొదటి వేలం తేదీ : 06.12.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్ నెం:1-1-78/2, ఎల్లారెడ్డి (గ్రామం) (ఎల్లారెడ్డి తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్.నెం.5-5-72 1వ అంతస్థు, హెచ్.డి.ఎఫ్.సి వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా).** యెల్లారెడ్డి(TE)(4746)- SRS- 36, 66, MHP- 98,

**మొదటి వేలం తేదీ : 12.12.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెంబరు: 2-1-9/1-B, 1వ అంతస్థు, సెంట్రల్ మాల్, (జహీరాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 18.12.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.2, NH9. 1వ అంతస్థు, Adj. పోలీస్ స్టేషన్ కు, పోతిరెడ్డిపల్లి "ఎక్స్" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా).** జెహీరాబాద్-అల్లిపుర్(4119)- SRS- 96, 443, ZIP- 47, జెహీరాబాద్(AP)(2205)- MHL- 702,

గమనిక:- వేలం వేసే తేదీ (03.12.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

**Place : నిజామాబాదు**
**Date : 22.11.2025**

**For Muthoot Finance,**
**M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,**
**Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62**


## దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ముథూట్ ఫైనాన్స్

**కోచి, నినాదం:**

భారతదేశపు అతి పెద్ద గోల్డ్ లోన్ ఎన్‌బీఎఫ్‌సీ అయిన ముథూట్ ఫైనాన్స్, 2025-26కి గాను 9వ విడత ముథూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. ప్రొఫెషనల్ కోర్సుల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు అందించే లక్ష్యంతో 2025-26 ప్రొఫెషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. గత తొమ్మిది ఎడిషన్లలో 394 మంది విద్యార్థులకు మొత్తం రూ. 3.94 కోట్ల మేర ఉపకార వేతనపరమైన తోడ్పాటు అందించబడింది. 2025 విద్యా సంవత్సరంలో బీటెక్, ఎంబీబీఎస్ లేదా బీఎస్సీ నర్సింగ్ ప్రోగ్రామ్స్‌లో అడ్మిషన్ పొందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ కార్యక్రమం కింద 210 స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి. కేరళతో పాటు బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, చెన్నై మరియు కోల్‌కతాలాంటి ప్రధాన నగరాలకు చెందిన, అర్హత గల విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ కోసం ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చు. స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తును సమర్పించేటప్పుడు తాము అడ్మిషన్ పొందిన కాలేజీ ఉన్న ప్రాంతం కాకుండా తమ శాశ్వత నివాస ప్రాంతానికి చెందిన రీజియన్‌ను దరఖాస్తుదారులు ఎంచుకోవాల్సి ఉంటుంది. అర్హులైన విద్యార్థులు ఈ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు: https://mgmscholarship.muthootgroup.com/.

దరఖాస్తులను సమర్పించడానికి ఆఖరు తేదీ 2025 నవంబర్ 30.

స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హతలు: క్వాలిఫయింగ్ పరీక్ష (+2)లో అభ్యర్థి 90 శాతం లేదా తత్సమాన గ్రేడింగ్‌ను పొంది ఉండాలి దరఖాస్తుదారు యొక్క కుటుంబ వార్షికాదాయం రూ. 2 లక్షలకు మించరాదు. అభ్యర్థి నిర్దేశిత ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణులై, గుర్తింపు పొందిన విద్యాసంస్థలో అడ్మిషన్ పొంది ఉండాలి. ఎంపికైన ప్రతి ఎంబీబీఎస్ విద్యార్థికి మొత్తం రూ. 2,40,000 స్కాలర్‌షిప్ లభిస్తుంది. అలాగే బీటెక్, బీఎస్సీ నర్సింగ్ చేస్తున్న విద్యార్థులకు నాలుగేళ్ల కోర్సు వ్యవధికి తలో రూ. 1,20,000 లభిస్తుంది. ఎంబీబీఎస్, బీటెక్, బీఎస్సీ నర్సింగ్‌లాంటి ఒక్కో స్ట్రీమ్ నుండి 10 మంది విద్యార్థులు (మొత్తం 30 మంది విద్యార్థులు) ప్రతి ప్రాంతం నుంచి ఉపకారవేతనాల కోసం ఎంపిక చేయబడతారు. ప్రస్తుతం తొమ్మిదో ఎడిషన్‌లోకి ప్రవేశిస్తున్న ముథూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ అనేది ఉన్నత విద్యను మరింత అందుబాటులోకి తేవడంపైన, అభ్యాసానికి సంబంధించి సమ్మిళితమైన, సమానమైన అవకాశాలను కల్పించడం ద్వారా భారతీయ యువతకు సాధికారత కల్పించడంపైన కంపెనీకి గల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. "వ్యక్తులతో పాటు మొత్తం కమ్యూనిటీలను కూడా మార్చివేయగలిగే శక్తి విద్యకు ఉంది. ఆర్థిక సవాళ్లెలా ఉన్న అర్హులైన ప్రతి విద్యార్థికి తమ కలలను సాకారం చేసుకునేందుకు సమాన అవకాశాలు లభించాలని ముత్తూట్ ఫైనాన్స్ విశ్వసిస్తుంది. ముథూట్ ఎం జార్జ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ ద్వారా ప్రతిభావంతులైన యువత తమ సామర్థ్యాలను తెలుసుకుని, సమాజ పురోగతికి అర్థవంతమైన విధంగా తోడ్పాటు అందించాలనేది మా లక్ష్యం" అని ముథూట్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండీ Mr. జార్జ్ అలెగ్జాండర్ ముథూట్ తెలిపారు.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్, నినాదం:**

4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్`2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్`2025లో రికార్డ్ బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

I KALIGITHI DAVID, R/O. H.NO-6-3-1092/6, SOMAJIGUDA,KHAIRATABAD HYDERABAD 500082 TELANGANA, INDIA, DO HEREBY STATE THAT MY SPOUSE NAME IS KALIGITHI NAVANEETHA

PUBLIC NOTICE

I KALIGITHI NAVANEETHA, R/O.H.NO-6-3-1092/6, SOMAJIGUDA,KHAIRATABA D HYDERABAD 500082 TELANGANA, INDIA, DO HEREBY STATE THAT MY SPOUSE NAME IS KALIGITHI DAVID

PUBLIC NOTICE

The General public hereby informed that **Sri. GIRKABAI NAGESH S/o. Sri. GIRKABAI LINGAM,** aged about 36 years, Occu: Pvt. Employee, R/o. H.No. 1-1-130, Gandhi Nagar, Kapra, ECIL Post, Medchal-Malkajgiri District., Telangana State., has approached the Kushaiguda Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objections, right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. GIRKABAI NAGESH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part of Residential House Bearing No. 1-1-130 (PTIN No. 1010101691), of Gramakantam, admeasuring 115.88 Sq. yds., or equivalent to 96.87 Sq. mts., (Out of 440.51 Sq. yds or equivalent to 368.26 Sq. mts.,), with plinth area of 100 Sft., Situated at Gandhi Nagar, Kapra, Under GHMC, Kapra Circle and Mandal Medchal - Malkajgiri District., (Covered under Ward No. 01 & Block No. 01), Telangana State and bounded by: **NORTH :** H. No. 1-1-113 belongs to G. Mallesh, **SOUTH :** Temple & H.No. 1-1-130 belongs to Venkatesham, **EAST**: 6' Wide Passage & H. No. 1-1-190/10 belongs to K. Damodar Chary, **WEST**: H.No. 1-1-129 belongs to K. Narendar.

**P. SRINIVASA RAO,**
Advocate
Flat No. A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarsh Nagar, Uppal., Hyderabad - 39.
Cell: 9346666438.

**IN THE COURT OF THE HONORABLE VII Addl. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT, AT:HAYATHNAGAR**
O.S.No. 943 of 2025

**Between:-**
1. Burri Sandhya W/o Late Burri Krishna kumar,Age:40 years, Occ: House wife,
2. Burri Sheshir S/o Late Burri Krishna kumar, Age: 20 years, Occ: Student,
3. Burri Dreethi D/o Late Burri Krishnakumar, Age: 19 years,Occ:Student(Above all are R/o, Hno:1-50/P/87/WP/A1 Ground floor, Manasa township, Munganoor, Abdullahpurmet, Rangareddy Dist, Telangana.- 501510) ...Plaintiffs

**AND**

1. The Tahsildar,RTC Supervisors Colony,Near Vijayawada Highway&Police Station,Hayath Nagar, Hyderabad, Telangana-501505.
2. All Concerned ...**Defendants**

That the above-named Plaintiff Nos. 1 to 3, has filed the above suit seeking a declaration that they are the legal heirs of the deceased Late Burri Krishna Kumar. Therefore, any person having any objection or claim in respect of the said matter is hereby called upon to appear before the Hon'ble Court on 28.11.2025 at 10:30 a.m., either in person or through a pleader. Failing which, the matter will be adjudicated and decided in accordance with law."

**SUIT SCHEDULE PROPERTY**

All the piece and parcel of the land bearing Plot No. 126 admeasuring 200 sq.yards or equivalent to 167.33 sq.mts in survey No.639 situated at vintage Homes, Phase -111, Turkayamjal Village, Hayathnagar Revenue mandal, Rangareddy District. North:Plot No.125,South:Plot No.127 East Plot No.193,West: 40 feet wide road

// BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
**M/s. BASHA LAW CHAMBERS**
P.Hasan basha, Advocate
Flat no:201,Sankoth towers, Kingkoti "X"road, Hyderabad. 500001.
Mb.no:8309608150.

# న్యాయసాకారం చెరువు లక్ష్యంతో అడ్వకేట్లు సహకరించాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, నవంబర్ 21 (నినాదం) :** ఇటీవల మల్కాజ్గిరి సాయిరాం థియేటర్ సమీపంలో ప్రారంభమైన "న్యాయ సంస్థిత లా ఛాంబర్స్ అడ్వకేట్స్ అండ్ అసోసియేట్స్" కార్యాలయాన్ని ఈరోజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అందుబాటులో ఉండే న్యాయ సేవలు, ప్రజలకు సులభంగా న్యాయం అందించే విధానంపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అడ్వకేట్లతో చర్చించారు. ప్రజలకు న్యాయ సహకారం చేరువ చేసే లక్ష్యంతో ఇలాంటి లా ఛాంబర్స్ ఏర్పాటు కావడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు వంశీ కృష్ణ, అరుణ్ కుమార్, ఆదిత్య, వంశీ, శ్రీనివాస్ రాజా, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, స్థానిక నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, కిట్టు, ఉపేందర్, బాబూరావు, జంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట టూ కామారెడ్డి

## రేషన్ బియ్యం అక్రమ రవాణా

**పట్టుకున్న స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్**

**150 క్వింటాళ్ల రైస్ స్వాధీనం**







(ప్రత్యేక ప్రతినిధి,నినాదం21(నినాదం): సిద్దిపేట కేంద్రంగా ఓ ముఠా రేషన్ బియ్యం స్మగ్లింగ్ సాగిస్తోంది అని చెప్పిన 'నినాదం' మాట నిజమైంది. గత కొంత కాలంగా సదరు ఈ ముఠా కొళ్లగొడుతున్న ప్రభుత్వ సంపద అంతా,ఇంతా కాదు,కోట్లల్లో ఉంటుంది దనటం లో ఏమాత్రం సందేహం లేదు. తాజాగా గురువారం కామారెడ్డిలో వెలుగుచూసిన ఘటన, నినాదం మునుపటి కథనంలోని అంశాలకు అద్దంపడుతోంది.

ఇదీ జరిగింది.. పీడీఎస్ రైస్ తో నిండిన ఓ ఐచర్ వాహనం గురువారం సిద్దిపేట నుండి కామారెడ్డికి బయలుదేరింది. దీనిపై విశ్వసనీయంగా సమాచారమందుకున్న స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్ బృందం వెంబడించి మరీ చాకచక్యంగా కామారెడ్డి వద్ద పట్టుకుంది. అనంతరం సుమారు 150 క్వింటాళ్ల బియ్యం,ఒక ఐచర్ వాహనాన్ని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సభ్యులు తెలిపారు.

## హిందూ దేవాలయాల జోలికొస్తే సహించేది లేదు : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** హిందూ దేవాలయాలపై దాడులను ఎంతమాత్రం సహించేదేలేదని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. గత 20 సంవత్సరాలుగా మాధాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు వద్ద ఉన్న పురాతన హనుమాన్ దేవాలయాన్ని శుక్రవారం హైడ్రా అధికారులు తొలగించాలని చూడగ బీజేపీ ఆధ్వర్యంలో వి.హెచ్.పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకుని అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు తదనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ తో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నారని, హైడ్రా అధికారులు తొలగించాలని చూడటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయం చేస్తున్న హైడ్రా అధికారులు తీరు సరైనది కాదని, నిన్న మొన్నటి వరకు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ఇప్పుడు హిందూ దేవాలయాలపై కన్నేసి కూల్చి వేస్తున్నారని మండిపడ్డారు. పైన దేవుడు, ఇక్కడి ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. కొన్ని నెలల క్రితం నానక్ రామ్ గూడలోని కాళీ మాత అమ్మవారి ఆలయాన్ని ఇలాగే తొలగించాలని నోటీసులు ఇస్తే అడ్డుకున్నామన్నారు. ఇప్పుడు సున్నం చెరువు హనుమాన్ టెంపుల్ జోలికి వచ్చారని, రోడ్ మధ్యలో ఉన్న దర్గాలు, మసీదు స్మశాన వాటికలను, పక్కనే ఉన్న దర్గా జోలికి వెళ్ళే దమ్ము లేదా మీకు హిందువులు ఎంతో పవిత్రంగా పూజలు చేసే దేవుళ్ళు అంటే చులకన అని అన్నారు. హైడ్రా అధికారులు చూపుతున్న అత్యుత్సాహం, కబ్జాలు, అక్రమాల మీద దృష్టి పెడితే అందరూ హర్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, శివ కుమార్ యాదవ్, లింగస్వామి, నరేష్, రాము యాదవ్, సుమన్, శీను నాయక్, ప్రవంతి, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ వారు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సారె..

# కోటి మందికి కోటి చీరల పంపిణీ

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**




**వనపర్తి (ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) :** ఉక్కు మహిళా, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళలకు సారె ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం ఈ క్రమంలో పెద్దమందడి మండలంలో ప్రారంభించగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 మండలాలు ఉండగా మొదటగా తన స్వంత మండలం పెద్దమందడిలో ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు 89 వేల పైచిలుకు చీరలు వచ్చాయని, మున్సిపాలిటీలకు మరో 40 వేల చీరలు వస్తాయని తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి ఇందిరమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగిందన్నారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు ఏదైనా పని మీద వనపర్తి పట్టణానికి వస్తే సేద తీరడానికి, మహిళా సమస్యలపై చర్చించుకోవడానికి రూ. 5 కోట్ల వ్యయంతో జిల్లా మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి, గ్రామానికి రోడ్లు, సీసీ రోడ్లు వేయించడమే కాకుండా అన్ని విధాలైన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి ఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తున్నారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు మహిళా సంఘం సభ్యులు చాలా చక్కగా బాధ్యతతో తిరిగి చెల్లిస్తారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయి ఇల్లు కట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి మహిళా సంఘం ద్వారా బ్యాంకు రుణం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 105 మంది మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే సంఘం సభ్యులు ఇప్పించాలని సూచించారు.మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్, మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. పెద్దమందడి మండలం, జగత్ పల్లి గ్రామ పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా రాజనగరం నుండి పెద్దమందడి వరకు రూ.40 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన రెండు వరుసల రోడ్డు కు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేశారు.రోడ్డు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి సత్వరమైన తగ్గించి రోడ్డు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, తహసిల్దార్ పాండు, ఎంపీడీఓ పరిణత, జిల్లా మహిళా సమాఖ్య చైర్పర్సన్ స్వరూప,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టన్న, వెంకటస్వామి, ఏ.సత్యా రెడ్డి, రఘు ప్రసాద్, ఎపియం సక్రూ నాయక్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు



**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్ జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులు (సెక్యూర్డ్ ఆస్తులు)లను **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకుముందు SMHFC గా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్")** వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనెందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున **"ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (ల) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | **Lan No. - 616339211583462** 1. నందిపాటి వసుధ భర్త బచ్చు శ్రీనాథ్ 2. బచ్చు విందు ప్రొప్రైటర్ 3. బచ్చు శ్రీనాథ్ తండ్రి బచ్చు లక్ష్మణ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బండ్లగూడ మండలం, బండ్లగూడ ఖల్సా గ్రామంలో గల సర్వే నెం.166 (ఇప్పుడు వార్డు నెం.18 మరియు బ్లాక్ నెం.13గా)లో 99 చ.గ.లు లేదా 82.77 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన మున్సిపల్ నెం.8-1-131 (పాత), 8-1-131/ఎఫ్ (కొత్త) ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : రోడ్, దక్షిణం : రోడ్, పడమర : టి. సురేందర్ యాదవ్ పోర్షన్, ఉత్తరం : రోడ్. | రూ. **63,80,000/-** <br> రూ. **6,38,000/-** | 30.12.2025 న ఉ.11.00 గం.ల నుండి మ.01.00 గం.ల వరకు | 29.12.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్ వెబ్‌సైట్ చిరునామా: (**https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf**)కు రిఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు **శ్రీ కర్రి సాయి రాం,** మొబైల్ నెం.7032999880, ఇ-మెయిల్ **karri.Sriram@grihashakti.com** మరియు **శ్రీ నిలోయ్ దేయ్,** మొబైల్ నెం.9920697801, ఇ-మెయిల్: **niloy.Dey@grihashakti.com** కు సంప్రదించవచ్చును.

సం/-
అధీకృత అధికారి
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేది: 19.11.2025

बैंक ऑफ़ इंडिया **BOI** Bank of India

**రికవరీ -శాఖ**

10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

**SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారుల చట్టబద్ద వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **స్వాధీనం చేసుకొని** క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి వారి ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు క్రింద తెలిపిన ఆస్తులను **"అక్కడ ఏమున్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏదైతే ఉన్నదో అది మొత్తం"** ప్రాతిపదికన విక్రయించనున్నారు. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

**అమ్మకం తేది & సమయం: 24.12.2025ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)**

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీలతో వ్యవహరించుట పూర్తిగా వారి యొక్క రిస్కు మరియు సొంత బాధ్యతలపై ఉంటుంది మరియు ఏదేని ఈ విషయంలో థర్డ్ పార్టీతో వారి నిర్వహించే చెల్లింపులకు, లావాదేవీలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్‌ఆర్‌ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే విచారించుకొని సంతృప్తి చెందవలెను.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు, రుణగ్రహీత/హామీదారులు/రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ద వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద) |
|---|---|
| 1. | **ఖైరతాబాద్ బ్రాంచ్: 1) శ్రీ నిత్య వెంకటేష్ కల్లా,** 8-3-260/1, యూసుఫ్ గూడ, హైదరాబాద్ - 500045, తెలంగాణ, **శ్రీ నిత్య ఈశ్వర్ కుమార్ కల్లా,** 8-3-260/1, యూసుఫ్ గూడ, హైదరాబాద్ - 500045, తెలంగాణ **ఇంకా ఇక్కడ కూడా: శ్రీ నిత్య వెంకటేష్ కల్లా,** 8-4-380/1/4, ప్రేమ్‌నగర్, ఎర్రగడ్డ, హైదరాబాద్ - 500045, తెలంగాణ, **శ్రీ నిత్య ఈశ్వర్ కుమార్ కల్లా,** 8-4-380/1/4, ప్రేమ్‌నగర్, ఎర్రగడ్డ, హైదరాబాద్ - 500045, తెలంగాణ. <br> **బకాయి మొత్తం: రూ. 7672971.88 + @** 7.75% చొప్పున వడ్డీ మరియు నెలసరిపై **30.06.2021** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 12.07.2021, స్వాధీనతా తేది: 28.09.2021.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎర్రగడ్డ, ప్రేమ్ నగర్ వద్ద సర్వే నెం. 77 లో మొత్తం భూమి విస్తీర్ణము 612 చ॥గ॥లు లేదా 511.63 చ॥మీ॥లలో 174.00 చ॥గ॥లు దానికి సమానమైన 145.46 చ॥మీ॥ల విస్తీర్ణముతో మున్సిపల్ నెం. 8-4-380/1/4 (పిటిఐఎన్ నెం. 1108001901) ఉన్న ఇంటి దక్షిణం వైపు ఆస్తి యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ఇంటి నెం. 8-4-380/1/4 యొక్క ఉత్తరం వైపు భాగము, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** ఇంటి నెం. 8-4-380/1/3, **పడమర:** ఇంటి నెం. 8-4-380/1/5/6. సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: 1526/2020, తేది: 02-03-2020, ఎస్‌ఆర్‌ఓ: బంజారాహిల్స్, MOD డాక్యుమెంట్ నెం. & తేది: 2468/2020, తేది: 12-06-2020, ఎస్‌ఆర్‌ఓ: బంజారాహిల్స్. <br> **PROPERTY ID: BKID198177087. GOOGLE CO-ORDINATES: 17.455451, 78.431212.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 65,25,000/-, బయానా: రూ. 6,52,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 75,000/-.** |
| 2. | **సిద్దిపేట బ్రాంచ్: 1. శ్రీ ముస్కానిపేట్ రాజు,** ఇంటి నెం. 18-8-108/ఆర్28, ప్రశాంత్ నగర్, సిద్దిపేట్, తెలంగాణ - 502103 **(రుణగ్రహీత - తనఖా) మరియు ముస్కానిపేట్ అనిత,** ఇంటి నెం. 18-8-108/ఆర్28, ప్రశాంత్ నగర్, సిద్దిపేట, తెలంగాణ - 502103 **(సహ-రుణగ్రహీత - తనఖాదారు), 2. శ్రీ ముస్కానిపేట్ రాజు,** ఇంటి నెం. 2-75, అల్లీపూర్, చిన్నకోదూర్ మండలం, మెదక్, తెలంగాణ - 502310 **(రుణగ్రహీత - తనఖాదారు) మరియు ముస్కానిపేట్ అనిత,** ఇంటి నెం. 2-75, అల్లీపూర్, చిన్నకోదూర్ మండలం, మెదక్, తెలంగాణ - 502310 **(సహ-రుణగ్రహీత - తనఖాదారు).** <br> **బకాయి మొత్తం: రూ. 2840675.98 + @**9.20% చొప్పున వడ్డీ మరియు నెలసరిపై **10.09.2024** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 12-11-2024, స్వాధీనతా తేది: 14-10-2025.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: శ్రీమతి ముష్కానిపేట అనిత** పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట సిటీ మరియు జిల్లా, ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీలో విలీనం చేయబడి, పాత జి.పి. ప్రశాంత్‌నగర్ వద్ద సర్వే నెం. 1959/2 లో మొత్తం ఏరియా విస్తీర్ణము 200.00 చ॥గ॥లలో రోడ్డు ప్రభావిత ప్రాంతం 14.00 చ॥గ॥లు తగ్గించిన తర్వాత, 186.00 చ॥గ॥ల విస్తీర్ణముతో నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇతరుల ఖాళీ స్థలం, **దక్షిణం:** 21 అడుగుల రోడ్డు, **తూర్పు:** మంగలి శరబయ్య యొక్క ప్లాటు, **పడమర:** బేతి రాధిక యొక్క ప్లాటు. సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: 7415/2022, తేది: 13-06-2022, ఎస్‌ఆర్‌ఓ: సిద్దిపేట. **PROPERTY ID: BKID206033113. GOOGLE CO-ORDINATES: 18.114575, 78.823490.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 44,21,000/-, బయానా: రూ. 4,42,100/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 3. | **నిజామాబాద్ బ్రాంచ్: 1) మంత్రి కర్నాకర్ గౌడ్ (రుణగ్రహీత) తండ్రి మంత్రి బాబా గౌడ్,** ఇంటి నెం. 1-143, ధర్మారం (మం॥), నిజామాబాద్ (జిల్లా) 503003, మొబైల్: 9440680360, **2) మంత్రి బాబా గౌడ్ (సహ-రుణగ్రహీత),** ఇంటి నెం. 1-143, ధర్మారం (మం॥), నిజామాబాద్ (జిల్లా) 503003, మొబైల్: 9493662151. <br> **బకాయి మొత్తం: రూ. 850302.92 + @**9.10% చొప్పున వడ్డీ మరియు నెలసరిపై **28.11.2024** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 03.12.2024, స్వాధీనతా తేది: 04.02.2025.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: శ్రీ మంత్రి కర్నాకర్ గౌడ్** పేరున ఉండి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ధర్మారం (ఎం) గ్రా॥ పరిధిలోని గ్రామపంచాయతీ పరిధి నిజామాబాద్ జిల్లా మరియు మం॥, ధర్మారం (ఎం) గ్రా॥ వద్ద (150.00) చ॥గ॥లు లేదా (125.41) చ॥మీ॥ల విస్తీర్ణము, ప్లింత్ ఏరియా (770.00)చ॥అ॥లు, ఖాళీ స్థలంతో ఉన్న ఆర్‌సిసి రూఫ్ గృహము జి.పి. నెం. (1-143/1) కలిగి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** అమ్మకందారు యొక్క ఇల్లు, **దక్షిణం:** జి.పి. రోడ్డు, **తూర్పు:** చిన్న గంగారం యొక్క ఇల్లు, **పడమర:** గ్రామపంచాయతీ యొక్క ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం. 2776/2017, తేది: 23.05.2017, ఎస్‌ఆర్‌ఓ: నిజామాబాద్ రూరల్-నిజామాబాద్. **PROPERTY ID: BKID183573711. GOOGLE CO-ORDINATES: 18.619500, 78.075361.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 22,50,000/-, బయానా: రూ. 2,25,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 4. | **బషీర్‌బాగ్ బ్రాంచ్: శ్రీ డా॥ యాదగిరి రెడ్డి వడ్డే,** ఫ్లాట్ నెం. 104, 1వ అంతస్తు, సౌందర్య సదన్, ప్లాట్ నెం. 71 భాగము, సర్వే నెం. 66/3, డి.నెం. 3-11-331/2/104, శ్రీనివాస కాలనీ, మన్సూరాబాద్ (గ్రా॥), వార్డు నెం. 3, బ్లాక్ నెం. 8, సరూర్‌నగర్ (మం॥), రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500074. <br> **బకాయి మొత్తం: రూ. 43,50,478.43 + @**9.70% చొప్పున వడ్డీ మరియు నెలసరిపై **10.05.2025** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 09.06.2025, స్వాధీనతా తేది: 28.08.2025.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** జిహెచ్‌ఎంసి క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, మన్సూరాబాద్ గ్రా॥, శ్రీనివాస కాలనీ వద్ద సర్వే నెం. 66/3లోని ప్లాట్ నెం. 71 భాగము పై 450 చ॥గ॥లలో 35.00 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో 810.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్ కలుపుకొని) కలిగిన "సౌందర్య సదన్"లోని మొదటి అంతస్తు గల నివాస ఫ్లాట్ నెం. 104 గల ఇంటి నెం. 3-11-331/2/104 (పిటిఐ నెం. 1030308086) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 71 (దక్షిణ భాగము), **తూర్పు:** ప్లాట్ నెం. 5, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం 104 కొరకు సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ మరియు కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఫ్లాట్ నెం. 103, **పడమర:** ఖాళీ ప్రదేశం. <br> **PROPERTY ID: BKID204638272. GOOGLE CO-ORDINATES: 17.354459, 78.553065.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 37,57,000/-, బయానా: రూ. 3,75,700/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 5. | **బంజారాహిల్స్ బ్రాంచ్: 1. శ్రీ కోటా శ్రీనివాస్ తండ్రి కె లక్ష్మి నారాయణ శాస్త్రి,** ఇంటి నెం. 8-3-230/1/ఎ/14/ఎ, వెంకటగిరి, జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045. **2. శ్రీ కోటా శ్రీనివాస్ తండ్రి కె లక్ష్మి నారాయణ శాస్త్రి,** ఇంటి నెం. 05-051/ఎ/2, ప్లాట్ నెం. 06, పేట్ బషీర్‌బాగ్ గ్రా॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500067. **3. శ్రీ రుద్రారపు దుర్గా ప్రసాద్ - హామీదారు,** ఇంటి నెం. 21-67/ఎ, గ్రౌండ్ ఫ్లోర్, వివేకానంద నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500060. <br> **బకాయి మొత్తం: రూ. 79,02,679.97 + 30.07.2023 నుండి వర్తించని వడ్డీ @**10.50% చొప్పున + నెలసరిపై సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ + చార్జీలు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 31.08.2023, స్వాధీనతా తేది: 08.01.2024.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, జిహెచ్‌ఎంసి సర్కిల్ క్రింద, పేట్‌బషీర్‌బాద్ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 5 క్రింద కవర్‌చేయబడి, సర్వే నెం. 48/1లో 220 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 183.92 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 6/భాగము (భాగము నెం. 3)లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్‌సిసితో 1800 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఇంటినెం. 05-051/ఎ/2, పిటిఐఎన్ నెం. 1150606547 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెంలు. 7 & 14, **దక్షిణం:** 20'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 6/భాగము (భాగము నెం. 4), **పడమర:** ప్లాట్ నెం. 6/భాగము (భాగము నెం. 2). డాక్యుమెంట్ నెం. 22802/2019 తేది: 01-10-2019 & ఎస్‌ఆర్‌ఓ: కుత్బుల్లాపూర్. **PROPERTY ID: BKID196075306. GOOGLE CO-ORDINATES: 17.509556, 78.477421.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 91,84,000/-, బయానా: రూ. 9,18,400/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-** |
| 6. | **బంజారాహిల్స్ బ్రాంచ్: 1. శ్రీ తాల జగన్ మోహన్ గౌడ్ తండ్రి టి ముత్యమయ్య,** ఇంటి నెం. 11-5-281, రోడ్ నెం. 3, వెంకటేశ్వర కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 035. **2. శ్రీ తాల భాగ్య లక్ష్మి భర్త తాల జగన్ మోహన్ గౌడ్,** ఇంటి నెం. 11-5-281, రోడ్ నెం. 3, వెంకటేశ్వర కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 035. <br> **బకాయి మొత్తం: రూ. 45,91,407.02 + 30-06-2025 నుండి వర్తించని వడ్డీ @**7.70% చొప్పున + నెలసరిపై సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ + చార్జీలు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 01.08.2025, స్వాధీనతా తేది: 04.11.2025.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ రాష్ట్రం, వనస్థలిపురం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా క్రింద, హయత్ నగర్ సర్కిల్-3, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, సాహెబ్‌నగర్ కలాన్ గ్రా॥, బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ, పద్మావతి నగర్ వద్ద చిన్న తోట బావిగా పిలువడుతూ సర్వే నెం. 60 లో 150 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 125.41 చ॥మీ॥ల విస్తీర్ణములో 150 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన భూమి ప్లాట్ నెం. 39 ఉత్తర భాగము (విఎల్‌టిఎన్/అసెస్‌మెంట్ నెం. 6030146477) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 38, **దక్షిణం:** ప్లాట్ నెం. 39 దక్షిణ భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 40, **పడమర:** 30'-0" వెడల్పు రోడ్డు. డాక్యుమెంట్ నెం. 8558/2024 తేది: 19-09-2024 & ఎస్‌ఆర్‌ఓ: వనస్థలిపురం. <br> **PROPERTY ID: BKID182029796. GOOGLE CO-ORDINATES: 17.321434, 78.579558.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 73,31,000/-, బయానా: రూ. 7,33,100/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 75,000/-.** |
| 7. | **హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్: శ్రీ ప్రవీణ్ గౌడ్ కూరెల్లి తండ్రి కూరెల్లి సహదేవ్,** ఇంటి నెం. 1-7-122, అకాష్ జ్యోతి అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, బ్లాక్ నెం. 7, కమలా నగర్, కాప్రా, ఇసిఐఎల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500062. **శ్రీ ప్రశాంత్ గౌడ్ కూరెల్లి తండ్రి కూరెల్లి సహదేవ్,** ఇంటి నెం. 1-7-122, అకాష్ జ్యోతి అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, బ్లాక్ నెం. 7, కమలా నగర్, కాప్రా, ఇసిఐఎల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500062. **మెస్సర్స్ శ్రాణ్ ఫర్నీచర్స్, ప్రొప్రైటర్ పేరు: శ్రీ ప్రశాంత్ గౌడ్ కూరెల్లి,** 3వ బిల్డింగ్, రోడ్ నెం. 1, సాయినగర్, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500036. <br> **బకాయి మొత్తం: రూ. 78,38,438.41 + 01.08.2022 నుండి వడ్డీ @**8.35% చొప్పున నెలసరిపై చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 30-08-2022, స్వాధీనతా తేది: 12-03-2025.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు కీసర మం॥, రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా , జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ & మం॥ క్రింద, కమలానగర్, బ్లాక్ నెం. 7 వద్ద సర్వే నెం. 316లో 270 చ॥గ॥లు లేదా 225.72 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 86లోని ఆర్‌సిసి రూఫ్‌తో 1537 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన నివాస ఇంటి నెం. 1-7-122 **(కూరెల్లి ప్రవీణ్ గౌడ్‌కు చెందియుండి,** సేల్ డీడ్ నెం. 3710/2018, ఎస్‌ఆర్‌ఓ కాప్రా) (పిటిఐఎన్ 1010104818) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 85, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 87, **పడమర:** పొరుగువారి ప్లాటు. డాక్యుమెంట్ నెం. 3710/2018 తేది: 05-07-2018, ఎస్‌ఆర్‌ఓ: కాప్రా. <br> **PROPERTY ID: BKID186321293. GOOGLE CO-ORDINATES: 17.473444, 78.567250.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 1,63,75,000/-, బయానా: రూ. 16,37,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,75,000/-.** |
| 8. | **హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్: శ్రీ లక్ష్మణ్ సేరిపల్లి,** ఫ్లాట్ నెం. 149/పి, శ్రీనివాస నగర్, చింతల్, హెచ్‌ఎంటి టౌన్‌షిప్, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా - 500054, తెలంగాణ, ఫోన్ నెం. 7095370111. <br> **బకాయి మొత్తం: రూ. 46,40,617.00 (రూపాయలు నలభై ఆరు లక్షల నలభై వేల ఆరు వందల పదిహేడు మాత్రమే) + @**9.00% చొప్పున తదుపరి వడ్డీ మరియు నెలసరిపై **31.05.2024** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో అన్ని ఖర్చులు, చార్జీలు, బ్యాంకు చేసిన వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. <br> **డిమాండ్ నోటీసు తేది: 16-12-2024, స్వాధీనతా తేది: 24-03-2025.** <br> **విక్రయించబడనున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ రాష్ట్రం, జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, జిహెచ్‌ఎంసి సర్కిల్ & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా క్రింద, కుత్బుల్లాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 93, 94, 96, 99, 102, 107 & 109 (బ్లాక్ నెం. 49 క్రింద కవర్‌చేయబడింది) లలో 400 చ॥గ॥లలో 40 చ॥గ॥ల దామాషా ప్రకారం భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 470 లోని "పద్మ ప్రైడ్ అపార్ట్‌మెంట్" నందు 1175.0 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఒక కార్ పార్కింగ్ స్థలం కలుపుకొని) రెండు అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. **ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. **ప్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 469, **దక్షిణం:** ప్లాట్ నెం. 471, **తూర్పు:** ప్లాట్ నెం. 482, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. డాక్యుమెంట్ నెం. 4041/2022 తేది: 03.01.2022, ఎస్‌ఆర్‌ఓ: కుత్బుల్లాపూర్. **PROPERTY ID: BKID207131807. GOOGLE CO-ORDINATES: 17.496985, 78.463022.** <br> **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 49,34,000/-, బయానా: రూ. 4,93,400/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |

**నియమ నిబంధనలు:**

1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.com ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా **తేది: 24.12.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు** (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం నిర్వహించబడును.
3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ **https://baanknet.com/eauction-psb/bidder-registration** వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి **baanknet e-wallet** కు డిపాజిట్ చేయవలెను.
4) బిడ్డను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడెంత నగదు కలిగియుండవలెను.
5) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in** ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in/** లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) **ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైన వాటితో సహా వేలం కొనుగోలుదారులు టిడిఎస్‌ని భరించవలెను.**
11) అమ్మకము నిర్ధారణ సెక్యూరిటైజేషన్ దరఖాస్తులు ఏవైన వచ్చిన యెడల వాటి పరిష్కారమునకు లోబడి ఉంటుంది.

**గమనిక:** గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 22.11.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బల్దియా నోటీసులు

**హైదరాబాద్, నవంబర్ 21 (నినాదం) :** అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు బల్దియా బిగ్‌షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజుకు సంబంధించి రెండు స్టూడియోలకు జీహెచ్‌ఎంసీ నోటీసులు జారీ చేసింది. ఈ రెండు స్టూడియోలు ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువ చెల్లిస్తున్నట్లు బల్దియా గుర్తించింది. అలాగే వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు బయటపడింది. దీంతో పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ రెండు స్టూడియోలకు జీహెచ్‌ఎంసీ అధికారులు నోటీసులు పంపారు. కాగా అన్నపూర్ణ స్టూడియో రూ. 11.52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ. 49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తేలింది. అలాగే రూ. 1.92 లక్షలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం రూ. 1900 మాత్రమే చెల్లిస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ సర్కిల్ 18 అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు.

# హోంగార్డుల ఆరోగ్యం, ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య బీమా

## అదనపు డిసిపి (ఏఆర్) కె. రామచంద్ర రావు






**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) :** హోంగార్డుల ఆరోగ్యం, ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య భీమా రక్షణగా నిలుస్తుందని అదనపు డిసిపి (ఏఆర్) కె. రామచంద్ర రావు అన్నారు. నిజామాబాదు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అదనపు డిసి.పి (ఏఆర్) కె. రామచంద్ర రావు హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి (ఏఆర్) మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హోంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా మొదటి బాధ్యత అన్నారు. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా, ఆరోగ్య భీమా మీకు రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ముందుగానే భీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలమవుతుందన్నారు. మీ ఆరోగ్యం %-% మీ కుటుంబ ఆనందం. అందరికీ పూర్తి అవగాహనతో, నిర్భయంగా ఆరోగ్య భీమా తీసుకొని భద్రతను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ హెచ్.సతీష్ (హోమ్ గార్డ్స్), శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ), కె. శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్), కార్పొరేట్ శాలరీ మేనేజర్ సి.వెంకటేష్, బ్యాంక్ అధికారులు, హోంగార్డ్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మంచిప్ప 21 ప్యాకేజ్ పనులు పూర్తి చేసి 84 వేల ఎకరాలకు నీళ్లందించాలి

**ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ఎఐకెఎంఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ వినతి**



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) : మంచిప్ప 21 ప్యాకేజ్ పనులు పూర్తిచేసి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 84 వేల ఎకరాలకు నీళ్ల అందించాలని ఎఐకెఎంఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మోపాల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఏఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ తుమ్మిడి వట్టి దగ్గర మరికొన్ని ప్యాకేజి పనులు పెండింగులో ఉన్నందున వాటిని పరిష్కరించి 21వ ప్యాకేజి పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు తుమ్మిడి హెట్టి దగ్గర ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు ప్రారంభించారని ఆ తరువాత అధికారం లోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సెగ్మెంట్ కు నీళ్లు ఇచ్చేందుకుగాను మోపాల్ మండలంలోని మంచిప్ప ప్రాజెక్టు నీటిని 2623 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 21 ప్యాకేజ్ పనులు సకాలంలో పూర్తి కాలేదన్నారు. 2022లో వ్యయం ను రివైజ్ చేస్తూ 3650 కోట్లు కు పెంచిన ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించలేదని, ఈ మొత్తం పనులు పూర్తి కావడానికి మరో 2 వేల కోట్లు రూపాయలు విడుదల చేయాలన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 7 మండలాలలోని 77 గ్రామాలు, వాటి అనుబంధ తండాలకు 84 వేల ఎకరాలకు నీళ్లందుతాయని దీనితోపాటు ఈ ప్రాంత చెరువులు, కుంటలు నింపవచ్చన్నారు. ఈ పనులు 50 శాతం వరకే పూర్తయ్యాయని, మిగతా పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. మధ్యలో అర్ధంతరంగా ఆగిపోయిన 21 ప్యాకేజీ పనులకు తగిన నిధులు కేటాయించడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తుందని వెంటనే 2 వేల కోట్లు కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా ప్రభుత్వం జీవో విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న,చిన్నయ్య, గంగాధర్, తిరుపతి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోతున్న మావోయిస్టులు

# సిపిఐలో చేరాలి..

## దేశానికి ప్రమాదకరం మోడీ బిజెపి : సిపిఐ




**ఇల్లందు, నవంబర్ 21 (నినాదం):** బిజెపి చేపట్టిన దుర్మార్గపు ఆపరేషన్ కగార్ మూలాన బూటకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని లొంగిపోతున్న మావోయిస్టులు అంత సీపీఐ పార్టీలో చేరాలని మాజీ ఎమ్మెల్యే సిపిఐ కేంద్ర కమిటీ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.భారతదేశంలో సిపిఐ పార్టీ స్థాపించబడి వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి కళాజాత బస్ యాత్ర ఇల్లందుకు చేరుకోగా స్థానిక నాయకత్వం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి బిజెపి పార్టీతో పాటు ప్రధాని మోదీ ప్రమాదకరంగా మారాడని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో మత విద్వేషాలు కులాల మధ్య కుంపట్లు పెరిగిపోయిందని మండిపడ్డారు. కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగా కార్మిక ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడిన ప్రతి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి కుట్ర పన్నిందన్నారు. ప్రజా పక్షాన పోరాటం చేస్తున్న కమ్యూనిస్టు పార్టీలను అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను అంతం చేసి వేల లక్షల కోట్ల విలువైనటువంటి ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసేందుకు ప్రధాని మోదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారీ కుట్ర చేస్తున్నారన్నారు. సాయుధ పోరాట సమయంలో కూడా పురుడు పోసుకొని బిజెపి నేడు మతవిద్వేషాలు రెచ్చగొడుతూ కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అధికారంలోకి వచ్చి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కమ్యూనిస్టు పాలనలో ప్రజలు సుఖశాంతులతో సమస్యలు లేకుండా జీవిస్తూ కేరళ రాష్ట్రంలో కొనసాగుతున్న కమ్యూనిస్టు ప్రభుత్వ పాలనే నిదర్శనం అన్నారు. 100% అక్షరాస్యత పూర్తిస్థాయి పేదరిక నిర్మూలన చేసిన ఏకైక ప్రభుత్వం కేరళ ప్రభుత్వం అన్నారు. ఎవరిని కుట్రలు చేసినా ప్రజాపక్షాన పోరాటం చేయడంలో వెనుకడు వేసే ప్రసక్తే లేదన్నారు. ఇది ఇలా ఉండగా వచ్చేనెల ఖమ్మం జిల్లాలో నిర్వహించే సిపిఐ జాతీయ శత దినోత్సవ కార్యక్రమానికి సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాష , కే సారయ్య, బా స శ్రీను, బంధం నాగయ్య, దేవరకొండ శంకర్,నజీర్ అహ్మద్,దాసరి రాజారా%శ్% కుమ్మరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం



**నాగర్కర్నూల్ ప్రతినిధి నవంబర్ 21 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు బచ్చలి వెంకటయ్య మత్స్య కారుల జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల నాగర్ కర్నూల్ మండల అధ్యక్షుడు గుళ్ళ హరికృష్ణ మాట్లాడుతూ. ప్రపంచ మత్స్యదినోత్సవంనవంబర్ 21న ప్రతిఏట జరుపుకో వడం జరుగుతుందని మత్స్యకారుల సంఘీభావాన్ని చేపల పెంపక దారుల కృషిని ఈరోజు గుర్తిస్తుందని అన్నారు సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యత మత్స్య వనరుల స్థిరమైన నిలువలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముదిరాజులను బిసి-డి నుండి బీసీ ఏకు మార్చేందుకు ముదిరాజ్ బిడ్డలు దరూ పోరాట నికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఇందుకోసం అందరం కలిసి కట్టుగా ఉంటూ పోరాడుతూ సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తవిటి నిరంజన్ గౌడుగు సహదేవుడు తెప్ప రుద్రయ్య ఆఫీస యాదయ్య తవిటి నరసింహ గున్నమోరి నరసింహ బచ్చలి వెంకటస్వామి కొండమోని రాజు కరుణాకర్ శివ శ్రీశైలం కురుమయ్య పర్వతాలు రాజు తేప్పబాబు శోభన్ నంద మురళి అంజి అర్జున్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్లలో ఫుట్‌పాత్ ఏర్పాటుకు చర్యలు..

**ఫుట్‌పాత్‌పై ప్లాంటేషన్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి: కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21(నినాదం): నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పా టు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికా రులతో సమీక్షించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధా న రోడ్లకు సంబం ధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటే షన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొం దించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరా లలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుది ట్టమైన చర్యలుతీసుకోవాలన్నారు. ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదా రులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) : అమెరికాకు చెందిన హెల్ప్ టు అదర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థినిలను చలి నుండి కాపాడేందుకు హెల్ప్ టు అదర్స్ సంస్థ రగ్గులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చిన్నప్పటి నుంచి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. హెల్ప్ టు అదర్స్ తెలంగాణ కో ఆర్డినేటర్ జిల్కర్ విజయానంద్ మాట్లాడుతూ చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అమెరికాలో నివాసముంటున్న హెల్ప్ టు అదర్స్ సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీలత కొరడా రగ్గులు సమకూర్చారని చెప్పారు. డిచ్‌పల్లి ప్రభుత్వ బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దివ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఆంజనేయులు, జిల్లా కో- ఆర్డినేటర్ చింతల గంగాదాసు, రెడ్ క్రాస్ పీఆర్వో రామకృష్ణ పాల్గొన్నారు.

# పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్

## మంచిప్పలో నూతన పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి




నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని, మంచిప్ప గ్రామం, పరిసర తండాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మంచిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానా గ్రామస్తులకు, చుట్టుపక్కల తండాలకు ఈ దవాఖాన ఎంతో ఉపయోగ కరమని ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, వ్యాధిగ్రస్తులు నాణ్యమైన వైద్యం పొంద డానికి ఇది పెద్ద సహాయమని తెలిపారు. పాత డిజైన్ ప్రకారమే రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని, ఒక్క గుంట భూమి కూడా ప్రజల నుంచి తీసుకోబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లక్షా 50 వేల రుణ భరోసా కల్పించామని చెప్పారు. మహిళా సంఘాలు కలిసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే మోడల్, సోలార్ ప్లాంట్‌ల ద్వారా విద్యుత్ సరఫరా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వానికి బలం చేకూర్చుతున్నాయని తెలిపారు. అదే విధంగా మునుపటి ప్రభుత్వంలో మంచిప్ప రిజర్వాయర్ పరిమాణం పెంచే నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి తాము కూడా నిరసన తెలిపిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్‌కే కట్టుబడి ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వంలో మంచిప్ప బ్యాంకును ఎత్తివేయాలని ప్రయత్నించగా, తాము గెలవగానే ఆ నిర్ణయాన్ని నిలిపివేసినట్లు తెలిపారు. త్వరలో క్రొత్త బ్యాంక్ భవనాన్ని ప్రారంభించబో తున్నామని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో మంచిప్ప గ్రామంలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకుండా, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, మండల అధ్యక్షులు సాయి రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రాజేష్, మాజీ జెడ్పిటిసి మోహన్, మాజీ ఎంపీటీసీ శంకర్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా టీజీపీఈఈఓఏ కమిటీ ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) :** తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీ సర్స్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి డీపీఈఓ కార్యాల యంలో నిర్వహించారు. పీఅండ్ఈఐ సీహెచ్. విలాస్‌కుమార్ ఎన్నికల అధికారిగా, పరిశీలకు లుగా వ్యవహరించారు. అధ్యక్షులుగా ఆర్మూర్ పీ అండ్ ఈఐ ఎస్ హెచ్ ఓ ఎ.అంజిత్ రావు, జనరల్ సెక్రటరీగా కామారెడ్డి పీ అండ్ ఎస్ఐ ఎస్ హెచ్ ఓ ఎం.విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా నిజామాబాద్ పీఅండ్ఎస్ఐ, ఎస్‌హెచ్ఓ ఎ.గంగా ధర్, వైస్ ప్రెసిడెంట్ గా బోధన్ పీ అండ్ ఈఐ, ఎస్‌హెచ్ఓ భాస్కరరావు, కోశాధికారిగా ఆర్మూర్ పీ అండ్ ఎస్ఐ, ఎస్ హెచ్ ఓ జె.ప్రమోద్ చైతన్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిజామాబాద్ పీ అండ్ ఎస్ఐ,ఎస్‌హెచ్ఓ మల్లేష్, జాయింట్ సెక్రటరీగా నిజామాబాద్ పీఅండ్ఈఐ, ఏసీ, ఎన్ ఫోర్స్ మెంట్ ఎ.వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈసీ మెంబర్లుగా బాన్సువాడ పీ అండ్ ఈఐ, ఎస్ హెచ్ ఓ బి.దిలీప్, దోమకొండ పీఅండ్ఈఐ, ఎస్ హెచ్ఓ మధుసూ దన్ రావు, బాన్సువాడ పీ అండ్ ఈ ఎస్ఐ, ఎస్ హెచ్ ఓ తేజస్విని, కామారెడ్డి పీ అండ్ ఈఎస్ఐ, డీటీఎఫ్ శరత్ లను ఎన్నుకున్నారు.

### సంక్షేమం పేదల అభివృద్ధి

# కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందే

## కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మోపాల్ మండలం కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను రాష్ట్ర మత్స్యశాఖ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలను అందిస్తోందన్నారు. చెరువులను శుభ్రంగా ఉంచడం, కాలుష్యం లేకుండా సంరక్షించడం, గంగపుత్రుల కీలక బాధ్యతని సూచించారు. చెరువుల్లో పెంచిన చేపలను మార్కెట్‌లో అమ్ముకోవడం ద్వారా గంగపుత్రులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. అలాగే సంవత్సరానికి మూడు సార్లు గంగపుత్రులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, వారికి లైసెన్సులు జారీ చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత రేషన్ బియ్యం, ఉచిత రేషన్ కార్డ్, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా శక్తి క్యాంటీన్లు వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిందని అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీలకు వ్యతిరేక దృక్పథంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి పోటీలో దింపుతామని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ఒకటయ్యాయని, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు కలిసి ప్రచారం చేశాయి కానీ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడి అభ్యర్థిని గెలిపించారని చెప్పారు. కులాస్‌పూర్ చెరువును పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చెరువులో దిగేందుకు మెట్లు, గట్టు పక్కన ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, మండల తహసీల్దార్, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం

## ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21:(నినాదం):** జర్నలిస్టుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ టీ.డబ్ల్యూ .జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పాత పద్ధతిలో ఇండ్ల స్థలాలు వచ్చే అవకాశం లేనందున ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు రూపొం దించి సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గత ప్రభుత్వం స్థలం కేటాయిం చిందని గుర్తు చేస్తూ కొత్త నిబం ధనలతో జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు అన్ని నియోజకవర్గ, మండ ల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు హైదరాబాద్ లోని నిమ్స్ మినహా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు గౌరవిం చడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చేం దుకు కొత్త నిబంధనలు రూపొంది స్తున్నందున వాటిని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కాంట్రిబ్యూషన్ కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నరగా పాత అక్రిడిటేషన్లకే స్టిక్కర్లు వేసి కొనసా గిస్తున్నారని దీంతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా అక్రిడిటేషన్ల కమిటీలు ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్తగా అక్రిడి టేషన్లను అందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేం దుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పో లీసు, రెవెన్యూ, సమాచార, జీవీడి శాఖలతో కలిపి హైపవర్ కమిటీ లను నియమించాలని కోరారు. కార్మిక శాఖలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సాతుపాటి రామయ్య, బోయినపల్లి అంజ య్య, నాయకులు కందికొండ శ్రీని వాస్, చెబ్రోలు నారాయణ, కె.శ్రీని వాస్, ఋషి, షరీఫ్, మందా సత్యా నందం పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన

### కురుమ సంఘ కళ్యాణ మండపానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి,(నినాదం):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలంలోని కాస్‌బాగ్ తాండలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల నిధులతో కూడిన గ్రామ పంచాయతీ భవనానికి నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాస్ బాగ్ తాండ కు గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుటకు నిధులు కేటా యించాలని అన్నారు. ఆరునెలల లోపేభవ నాన్ని నిర్మిం చి ప్రారంభోత్సవానికి తయారు చేయాలని అధికారులను సూచించారు. అలాగే మోపాల్ మండల కేంద్రంలో కురుమ సంఘ కళ్యాణ మండపం కోసం భూమి పూజ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కురుమ కులస్తు లకు కళ్యాణ మండపానికి తన వంతు నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. త్వరగా భవన నిర్మా ణం చేపట్టాలని తన సొంత ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు కేటాయిస్తాని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘ ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘ సభ్యుడు కలిసి ఉండాలని, కళ్యాణ మండప నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వాటిని కోరారు. అలాగే సారం గాపూర్ ఫ్యాక్టరీని బెల్లం ఫ్యాక్టరీగా మార్చడానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వం దీన్ని అడుకుంటుందని ఎద్దేవా చేశారు. బిజెపి టీఆర్ఎస్ కలిపి పనిచేస్తున్నాయని, టిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఎన్నికల రాగానే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, అభ్య ర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశవ వేణు, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కురుమ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**గుండాల, నవంబర్ 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సృజనాత్మకతను సైన్స్ నైపుణ్యత పెంపొందించే విధంగా సైన్స్ టాలెంట్ టెస్టును గుండాల మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయిలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల వేదికగా గుండాల ఎస్ఐ సైదా రఫూఫ్,మండల విద్యా శాఖ అధికారి పార్వతమ్మ ల సమక్షం లో పేపర్ ను ఓపెన్ చేసి వారి చేతుల మీదుగా పరీక్షను నిర్వహించడం జరిగిందని మండలం కన్వీనర్ ఎట్టి సుందర్ తెలిపారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ మన మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశా లలు, కేజీబీవీ, ఆశ్రమ స్కూల్స్ మొత్తం 6 పాఠశాలలు హాజరైనారు.. ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్ఐ సైదా రఫూఫ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ టాలెంట్ విద్యార్థుల్లో మూఢనమ్మకాలు, అబూతకల్పనలు,మంత్రాలు తంత్రాలు, ప్రార దోలే విధంగా మంచి విజ్ఞానాన్ని కల్పిస్తుందని,విద్యార్థులు ఇదే విధంగా మండల స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి వరకు వెళ్లి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను అభినందించారు.మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల గుండాల,తెలుగు మీడియం లో జెడ్పీహెచ్ఎస్ గుండాల,ఇంగ్లీష్ మీడియం లో జెడ్పీహెచ్ఎస్ గుండాల జిల్లా స్థాయి కి సెలెక్ట్ అవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాచనపల్లి ఆశ్రమ బాలికల స్పోర్ట్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాలల గైడ్ టీచర్స్,తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్





**పాలేరు నవంబర్. 21.( నినాదం):** జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది,ఈ టాలెంట్ టెస్టులో 17 ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ టాలెంట్ టెస్ట్ ను మండల విద్యాశాఖ అధికారి శ్రీ బి. చలపతిరావు, మండల పరిషత్తు పర్యవేక్షణ అధికారి సిహెచ్ రాజ్యలక్ష్మి మరియు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు సుంతర మో ని నాగార్జున సిహెచ్ భాస్కర్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలిన చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఇ.వెంకటేశ్వర్లు మరియు బి.రవి కన్నెగంటి వెంకటయ్య, జయరాజు, బి. తిరుమల ప్రసాద్, పి. రామారావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం ద్వితీయ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేలకొండపల్లి తృతీయ స్థానం గురుకుల పాఠశాల అనంత నగర్ నిలిచాయి. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ ద్వితీయ స్థానం ఎస్ఎఫ్ఎస్ కొత్తూరు తృతీయ స్థానం చైతన్య భారతి చెరువు మాదారం సాధించారు. విజేతలకు జన విజ్ఞాన వేదిక వారుబహుమతులు అందించారు.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి.
రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఎఎన్/రుణ మొత్తం | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ శ్రీనివాసరావు చింతా తండ్రి వెంకట స్వామి, ...రుణగ్రహీత 2. శ్రీమతి నాగమల్లేశ్వరి చింత భర్త శ్రీనివాసరావు చింత, ...సహ-రుణగ్రహీత డి.నెం.1-15, మామిళ్లపల్లి (గ్రా), సంతమంగులూరు, ప్రకాశం (జి), ఆంధ్ర ప్రదేశ్- 523303. రుణ మొత్తం రూ.9,20,000/- రుణ దరఖాస్తు నం. AP/GNT/CHRL/A000000346. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.9,04,017/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - నరసరావుపేట జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, నరసరావుపేట ఉప జిల్లా కార్యాలయం, బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం, మామిళ్లపల్లి పంచాయతీ గ్రామ ప్రాంతం, మామిళ్లపల్లి శివారు కుందూరు తూర్పు గ్రామ సర్వే నెం.1005/హెచ్/సి12, మరియు అస్సెస్‌మెంట్ నెం. 409 మరియు డోర్ నెం. 1-15, విస్తీర్ణం 242 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: చింత ఏడుకొండలు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ, రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: కాసిమల్ల వెంకటరావు ఆస్తి | | |
| 2 | 1. శ్రీ రత్నబాబు తాడికొండ తండ్రి ఇస్రాయేలు, ...రుణగ్రహీత 2. శ్రీమతి దీనమ్మ తాడికొండ భర్త రత్నబాబు, ...సహ-రుణగ్రహీత డి.నెం. 2-109, ములుకుదురు (గ్రా), తూఫాన్ షెల్టర్, పొన్నూరు (మం), గుంటూరు (జి), ఆంధ్ర ప్రదేశ్ - 522124. రుణ మొత్తం రూ.7,00,000/- రుణ దరఖాస్తు నం. AP/GNT/CHRL/A000000398. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.6,94,456/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - గుంటూరు జిల్లా, పొన్నూరు ఉప జిల్లా, పొన్నూరు మండలం, ములుకుదురు గ్రామ పంచాయతీ, సర్వే నెం.149/5లోని ములుకుదురు గ్రామం, 145 చ.గ.ల స్థలంతో పాటు 638 చదరపు. అడుగుల ఆర్‌సిసి భవనం గల ఇంటి డోర్ నెం.2-91, అసెస్‌మెంట్ నెం. 263 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: తాడికొండ నాగమ్మ స్థలం, పశ్చిమం: పాఠశాల స్థలం, ఉత్తరం: తాడికొండ రవిబాబు స్థలం. | | |
| 3 | 1. శ్రీ సయ్యద్ వలి తండ్రి సయ్యద్ ఖాదర్ భాషా, ...రుణగ్రహీత 2. శ్రీమతి సయ్యద్ నజియా బేగం భర్త సయ్యద్ వలి, ...సహ-రుణగ్రహీత డి.నెం. 6-145 కొత్తది 12-32, రమణన్న పేట (గ్రా), వేటపాలెం (మం), బాపట్ల (జి), ఆంధ్ర ప్రదేశ్- 523187 రుణ మొత్తం రూ.12,50,000/- రుణ దరఖాస్తు నం. AP/GNT/CHRL/A000000457. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.12,17,256/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - గతంలో ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, చీరాల ఉప జిల్లా, వేటపాలెం మండలం, గతంలో వేటపాలెం మునిసిపల్, ప్రస్తుత వేటపాలెం గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం.4, సర్వే నెం.321/11 వద్ద ఉన్న 292 చ.గ.ల విస్తీర్ణం గల స్థలం, 600 చ.అ.ల ఆర్‌సిసి భవనము మరియు 30 చ.అ.ల ఎసిసి వగైరా కలిగిన డోర్ నెం.12-32, అసెస్‌మెంట్ నెం.1259 తో కూడిన అన్ని స్థాపనలు మరియు ఫిట్టింగులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాసి గల్లి (39-06 అడుగులు) దక్షిణం: రాసి గల్లి (66-00 అడుగులు) పడమర: షేక్ బాజీ స్థలం (39-05 అడుగులు) ఉత్తరం: రాసి గల్లి (66-00 అడుగులు) | | |
| 4 | 1. శ్రీమతి పైడి చెన్నమ్మ భర్త చిన్న కొండయ్య, ...రుణగ్రహీత 2. శ్రీ పైడి చిన్న కొండయ్య తండ్రి కొండయ్య, ...సహ-రుణగ్రహీత గంధంవారిపాలెం వీధి, జీరవారిపాలెం గ్రా, కలిగిరి మండలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524224. రుణ మొత్తం రూ. 10,00,000/- రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000310. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.9,32,899/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వింజమూరు సబ్-రిజిస్ట్రేషన్, కలిగిరి మండలం, కలిగిరి గ్రామ పంచాయతీ, కలిగిరి మజారా, జీరవారిపాలెం ప్రాంతం, బ్లాక్ నెం. 12, డోర్ నెం. 12/54 సమీపాన, ఆస్తి డోర్ నెం. 9-7, అస్సెస్‌మెంట్ నెం. 1124, కలిగిరి గ్రామం, సర్వే నెం. 306, దానిలో 58 అంకణం లేదా 464 చదరపు గజాల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: కావలి నుండి ఉదయగిరి రోడ్డు, పశ్చిమం: బజార్, ఉత్తరం: బజార్. ఈ సరిహద్దుల లోపల 10 అంకణం స్థలం, దానిలో 720 చదరపు అడుగులు, ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, ఈ ఇంటికి అసెస్‌మెంట్ నం. 1124 స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి, మరియు అన్ని అనుభోగ హక్కులతో సహా. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నం. 1889/2022. తేదీ. 19.03.2022 ఎస్ఆర్ఓ వింజమూర్ | | |
| 5 | 1. శ్రీ అందవరపు శ్యామ్ సుందర్ రావు తండ్రి అమ్మి నాయుడు, ...రుణగ్రహీత 2. శ్రీమతి అందవరపు వెంకట రమణమ్మ భర్త శ్యామ్ సుందర్ రావు, ...సహ- రుణగ్రహీత, రామలింగపురం, ముత్తుకూరు గ్రా & మం, నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 524344. రుణ మొత్తం రూ.12,40,000/- రుణ దరఖాస్తు నం. AP/NLR/NLOR/A000000625. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 రూ.12,70,378/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్, ముత్తుకూరు మండలం, ముత్తుకూరు గ్రామ పంచాయతీ, ముత్తుకూరు రెవెన్యూ గ్రామం, రిలయన్స్ కాలనీ దగ్గర, సి.వి.ఆర్. రామలింగపురం ప్రాంతం, 8వ వార్డు, సర్వే నం. 514-1లోని 20 అంకణం లేదా 160 చదరపు గజాల ఖాళీ స్థలం గల యావదాస్తి. దీని సరిహద్దులు:- తూర్పు: జంపని కల్పన ఖాళీ స్థలం, దక్షిణం: కాతి రామయ్య ఖాళీ స్థలం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: వైదానీ భార్గవి ఖాళీ స్థలం. ఈ సరిహద్దులలో 20 అంకణం లేదా 160 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానికి సంబంధించిన అన్ని అనుభోగ హక్కులతో సహా | | |
| 6 | 1. శ్రీ అందె అశోక్ కుమార్ తండ్రి విజయ్ కుమార్, ...రుణగ్రహీత 2. శ్రీమతి పగడాల లావణ్య భర్త అశోక్ కుమార్, ...సహ-రుణగ్రహీత డి.నెం. 16/2/478, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు టౌన్ & జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-524001. రుణ మొత్తం రూ.23,00,000/- రుణ దరఖాస్తు నం. AP/NLR/NLOR/A000000880. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.21,98,643/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు నగరం, నెల్లూరు బిట్ -2 ప్రాంతం, సర్వే నెం. 536లోని ఎ. 1.21 సెంట్ల భూమిని నివాస లేఅవుట్ ప్లాన్ ప్లాట్‌లుగా విభజించారు, బాలాజీ నగర్, ప్లాట్ నంబర్ 02, ఎ.0.18 సెంట్లు, మధ్య భాగం, 37 అంకణం సైట్ 1" అంశం :- 14 అంకణం లేదా 112 చదరపు గజాల స్థలం, దానిలో డోర్ నంబర్ 27-1-421, కొత్త డోర్ నంబర్ 27-3-600, అసెస్‌మెంట్ నంబర్ 1031057675 ఆర్.సి.సి. స్లాబ్ హౌస్, మొదలైనవి. సరిహద్దులు:- తూర్పు: మున్సిపల్ రోడ్, దక్షిణం: 2వ ఐటెమ్ సైట్‌కు ఉమ్మడి మార్గం, పశ్చిమం: 2వ ఐటెమ్ సైట్, ఉత్తరం: పరంధామి రెడ్డి ఇల్లు, ఈ సరిహద్దుల లోపల 14 అంకణం లేదా 112 చదరపు గజాల స్థలం, దానిలో 576 చదరపు అడుగులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్.సి.సి. స్లాబ్ హౌస్, మొదటి అంతస్తులో ఆర్.సి.సి. స్లాబ్ హౌస్, దానిలో, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు సైట్, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగులు, దానికి అనుబంధంగా ఉన్న అన్ని అనుభోగ హక్కులతో సహా. 2వ ఐటం :- 06 అంకణం లేదా 48 చదరపు గజాల స్థలం సరిహద్దులు:- తూర్పు : 1వ ఐటం ఆస్తి, దక్షిణం : 4 అడుగులు, ఉమ్మడి మార్గం, పశ్చిమం: శ్రీరామ్ నిత్యానంద్ స్థలం ఉత్తరం: ఎస్.కె.ఇబదుల్ ఇల్లు ఈ సరిహద్దుల లోపల 06 అంకణం లేదా 48 చదరపు గజాల స్థలం మరియు దానికి అనుబంధంగా ఉన్న అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 7 | 1. శ్రీమతి గుండాల భారతి భర్త సుందరం, ...రుణగ్రహీత 2. శ్రీ గుండాల సుందరం తండ్రి మస్తానయ్య, 3. శ్రీ గుండాల సాయి సందీప్ తండ్రి సుందరం, ...సహ-రుణగ్రహీత డి.నెం. 10/135-2, అశోక్ నగర్, మాయాబజార్, గూడూరు గ్రా & మం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 524101. రుణ మొత్తం రూ.12,00,000/- రుణ దరఖాస్తు నం. AP/NLR/VERN/A000000138. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.9,46,313/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు ఉప జిల్లా, గూడూరు మండలం, తూర్పు గూడూరు గ్రామం, సర్వే నం.577/4, గూడూరు మునిసిపల్ ప్రాంతం, అశోక్ నగర్, వార్డ్ నం.10, డోర్ నం.135, అసెస్‌మెంట్ నం.1029004365 ఇల్లు మరియు ఖాళీ స్థలం కలిగిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దుంపల ఇల్లు వెంకట కృష్ణయ్య, దక్షిణం: గాడి లక్ష్మమ్మ స్థలానికి ఆనుకుని ఉన్న ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ వాల్, పశ్చిమం: సిమెంట్ రోడ్డు. ఉత్తరం: కర్లపూడి శంకరయ్య ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల లోపల 16 అంకణం లేదా 128 చదరపు గజాల ఖాళీ స్థలం, దానిలో గ్రౌండ్‌లో 817 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, మొదటి అంతస్తులో 683.27 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, దానిలోని అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 8 | 1. శ్రీ కొమరబత్తిన శ్రీనివాసరావు తండ్రి కోటయ్య, ...రుణగ్రహీత 2. శ్రీమతి కొమరబత్తిన సుకన్య భర్త శ్రీనివాసరావు, ...సహ-రుణగ్రహీత డోర్ నెం.1 7-132, ఎయిర్టెల్ టవర్ సమీపాన, పంగులూరు గ్రామం, జె.పంగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523261. రుణ మొత్తం రూ.9,30,000/- రుణ దరఖాస్తు నం. AP/ONG/ONGL/A000000173. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.8,80,483/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - బాపట్ల జిల్లా - ఇంకొల్లు ఎస్.డి. - జె. పంగులూరు మండలం - పంగులూరు గ్రామ పంచాయతీ ప్రాంతం - పంగులు గ్రామం సర్వే నెం. 82 - వార్డ్ నం.7 - డోర్ నం.132, అసెస్‌మెంట్ నం.1023 ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: రాకపోకల కొరకు 9 అడుగుల వెడల్పు మార్గం, దక్షిణం: కంకణాల రవి స్థలం. పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం : రాపూరి వెంకటేశ్వర్లు స్థలం 238 చ.కి. గజాలు లేదా 197.4 చ. .మీ.ల సైట్ యొక్క దీనిలో 378 చ.అ.ల ఆర్‌సిసి భవనం అన్ని స్థాపనలు మరియు అనుభోగ హక్కులతో సహా. రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నెం. 1161/2016, తేదీ: 01.06.2016, ఎస్ఆర్ఓ: ఇంకొల్లు | | |
| 9 | 1. శ్రీ పొనుగుపాటి నాగరాజు తండ్రి ఫ్రాన్సిస్, ...రుణగ్రహీత 2. శ్రీమతి పొనుగుపాటి హేమలత భర్త నాగరాజు, ...సహ-రుణగ్రహీత డి.నెం. 5-277ఎ, శివాలయం దగ్గర, కుంకలమర్రు (కరమద్ర), కారంచేడు (మం), ప్రకాశం (జి), ఆంధ్రప్రదేశ్ - 523168 రుణ మొత్తం - రూ.9,00,000/- రుణ దరఖాస్తు నం. AP/ONG/ONGL/A000000299. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.6,55,578/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, చీరాల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కారంచేడు మండలం, కుంకలమర్రు గ్రామపంచాయతీ ప్రాంతం, కుంకలమర్రు గ్రామం, డి.నెం.536/1, మింజుమలే డోర్ నెం.5-277/ఎ, అస్సెస్‌మెంట్ నెం. 1377 గల ఇంటి సైట్ యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: పనుగుపాటి పేతురు సరిహద్దు, దక్షిణం : పంచాయితీ బజార్ సరిహద్దు, పశ్చిమం : పనుగుపాటి కృపాదాసు ఆస్తి సరిహద్దు, ఉత్తరం : కసుకుర్తి పాపారావు ఆస్తి సరిహద్దు. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1064/2024, తేదీ: 18.1.2024, ఎస్ఆర్ఓ: నరసరావుపేట | | |
| 10 | 1. శ్రీమతి గంది రాములు భర్త ఆదమ్, ...రుణగ్రహీత 2. శ్రీ గంది ఆదమ్ తండ్రి యలమంద ...సహ-రుణగ్రహీత, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రంగసాయి పురం (గ్రా), చీమకుర్తి (మం), ప్రకాశం (జిల్లా), ఆంధ్ర ప్రదేశ్- 523263 రుణ మొత్తం - రూ.8,20,000/- రుణ దరఖాస్తు నం. AP/ONG/ONGL/A000000337. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.8,20,429/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - ప్రకాశం జిల్లా - చీమకుర్తి ఎస్.ఆర్. - చీమకుర్తి మండలం - గాదిపర్తివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధి రంగసాయిపురం గ్రామ సర్వే నెం. 12/2 - గాదిపర్తివారిపాలెం గ్రామ వార్డ్ నం.2, అసెస్‌మెంట్ నెం.344, డోర్ నెం.2-109- 242 చదరపు గజాల ఆర్‌సిసి హౌస్, 326 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం గల యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: పైడిపాగ భాస్కర రావు యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: గంది యేలియా ఇల్లు, పశ్చిమం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు, ఉత్తరం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు. రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నెం. 1655/2019, తేదీ: 30.07.2019, ఎస్ఆర్ఓ: చీమకుర్తి. | | |
| 11 | 1. శ్రీ దుగ్గిరాల హేమంత్ కుమార్ తండ్రి గోవింద రాజులు, ...రుణగ్రహీత 2. శ్రీమతి కొచ్చెర్ల ఐశ్వర్యయ్య భర్త హేమంత్ కుమార్, ...సహ-రుణగ్రహీత డి.నెం.4-40బి, జంగ్రాదన్ పురం (గ్రా), మెయిన్ రోడ్ సమీపాన, జరుగుమల్లి (మం), ప్రకాశం (జి), ఆంధ్రప్రదేశ్ - 523271. రుణ మొత్తం రూ.8,00,000/- రుణ దరఖాస్తు నం. AP/ONG/ONGL/A000000653. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ : 11/11/2025 బకాయి మొత్తం 06-11-2025 నాటికి రూ.8,08,844/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ - ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, జరుగుమల్లి మండలం, చటుకుపాడు గ్రామ పంచాయతీ, 4వ వార్డు ప్రాంతం, పైడిపాడు గ్రామ సర్వే నం.262, ఈ స్థలంలో ఆర్‌సిసి బిల్డింగ్ అసెస్‌మెంట్ నం.274తో సహా 242 చదరపు గజాల స్థలం, డోర్ నంబర్ 4-40బి గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సూకతోటి చెంచమ్మ ఇల్లు, దక్షిణం: దుగ్గిరాల వాసు సైట్, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గుర్రంపాటి వెంకట రెడ్డి ఇల్లు. ఈ సరిహద్దులలో 242 చదరపు గజాలు లేదా 203.28 చదరపు మీటర్ల స్థలం, 1050 చదరపు అడుగుల ఆర్‌సిసి బిల్డింగ్ మరియు ఈ భవనంలో స్థిరపడిన అన్ని ఉపకరణాలు అన్ని అనుభోగ మరియు కస్టమరీ హక్కులతో సహా. రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నం.11672/2024, తేదీ.12-08-2024, ఎస్ఆర్ఓ: సింగరాయకొండ. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 22.11.2025, ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ — సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

### ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టీటీడీ



తిరుమల, నవంబర్ 21(నినాదం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు. వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టిన భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిన భక్తులను ప్రేమగా పలకరించింది రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చాక్లెట్లు పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు.. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.. అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

## నాగార్జున సాగర్

# కుడికాలువకు గండి

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రులు
### యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు

అమరావతి,నవంబర్21(నినాదం): నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సవరించ గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చుతున్నారు. అంతేగాక గ్రామస్తులకు సూచిస్తున్నారు. మధ్యాహ్నం కల్లా గండి పూడ్చి వేత పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అధికారులను అప్రమత్తమై సప్లైని గణనీయంగా తగ్గించాలని పేర్కొన్నారు. గండిని పూడ్చడంతో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇకపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గురువారం అర్ధరాత్రి గండిపడింది. ఎస్కేప్ ఛానల్ వద్ద కట్టకు గండి పడటంతో నాగులేరు వాగుకు ప్రవాహం పెరిగింది. దీంతో వాగు పరీవాహక ప్రాంత ప్రజలు భయాందోళన చెందారు. సమాచారం అందుకున్న అధికారులు అప్రమత్తమై శుక్రవారం ఉదయం గండిని పూడ్చారు. నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిరది. కాలువకు గండి పడటంతో నాగులేరు వాగుకు ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ పోతోంది. వీరుల తిరునాళ్లలో ఏర్పాటు చేసిన దుకాణాల్లోకి నీరు చేరింది. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నవరించ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు అప్రమత్తమై గండిపడిన చోటుకు చేరుకున్నారు. గండిని పూడ్చే పనులు చేపట్టారు. ప్రాజెక్ట్ వద్ద నీటిని నిలుపుదల చేయాలని స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తులు కట్టను ధ్వంసం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన

### కేబుల్ పనికోసం వచ్చినట్లుగా గుర్తింపు
### ఆరా తీసిన స్థానిక పోలీసులు

ఏలూరు,నవంబర్21(నినాదం): ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు తీసుకున్నారు. 10 నెలల క్రితం అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భార్యాభర్తలు ఉన్నారు. వారితో పాటు మరో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నట్లు వీరవల్లి పోలీసుల విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుకుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వారెవరని ఆరా తీస్తున్నారు. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. నవంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతో పాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

## మద్యం కుంభకోణంలో రిమాండ్ పొడిగింపు

అమరావతి, నవంబర్ 21(నినాదం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ ముగియడంతో అధికారులు వారిని విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను జిల్లా జైలు నుంచి న్యాయస్థానానికి తీసుకువచ్చారు. గుంటూరు జైలు నుంచి మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను హాజరుపరిచారు. ఈక్రమంలో ఏపీ మద్యం కేసు నిందితులకు న్యాయస్థానం డిసెంబర్ 5 వరకు రిమాండ్ పొడిగించింది. డిఫాల్ట్ బెయిల్ పొందిన నిందితులు మినహా మిగతా వారికి రిమాండ్ పొడిగించింది.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ డి.వై. రాజీవ్ గాంధీ తండ్రి డి.వై. దాస్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి డి. ఇంద్రాణి భర్త డి.వై. దాస్ .....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 4/2490, ఇరువరం, చిత్తూరు జిల్లా-517002. రుణ మొత్తం: రూ. 8,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/CTR/CHTR/A000000254. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 8,25,010/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు ఉప జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు జిల్లా పరిషత్, ఇరువరం గ్రామ ఖాతాలు గ్రామకంఠం, ఇరువరం గ్రామపంచాయతీ మరియు సర్వే నెం. 525 స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పి. చిన్నబ్బ యొక్క స్థలం, పడమర: వీధి, ఉత్తరం: శాంతమ్మ యొక్క స్థలం, దక్షిణం: లేన్ దారి. కొలతలు తూర్పు - పడమర 19 అడుగులు లేదా 5.795 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 35 1/2 అడుగులు లేదా 10.827 మీటర్లు, కొలతలు 674 1/2 చ॥అ॥లు లేదా 75 చ॥గ॥ల స్థలం. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2584/2023, తేది: 06/04/2023, ఎస్ఆర్ఓ. చిత్తూరు. | | |
| 2 | 1. శ్రీమతి దొడ్డి పెద్దక్క భర్త డి. రాము ....రుణగ్రహీత, 2. శ్రీ దొడ్డి రాము తండ్రి హరిజన నరసింహుడు ...సహ-రుణగ్రహీత, డి.నెం. 2/64/2, బ్రాహ్మణ యాలేరు, అనంతపురం జిల్లా-515002. రుణ మొత్తం: రూ. 5,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000110. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 4,74,035/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి, బి. యాలేరు గ్రామం మరియు పంచాయతీ ప్రాంతంలోని పొలాలలో ఉన్న గ్రామీణ ప్రాంతం, ఆత్మకూర్ మండలం, అనంతపురం జిల్లా, బాబు వివరణ - సర్కారు ఖుష్కి, సర్వే నెం. - 203 పైకి, ఎ. 0.01.80, హెచ్.ఎస్. - 0.008, డోర్ నెం. 3/492, అసెస్‌మెంట్ నెం. 492తో ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె. పోలమ్మ యొక్క ఇల్లు 17.4 అడుగులు లేదా 5.30 మీటర్లు, పడమర: టి. నరసింహులు యొక్క ఇల్లు 17.4 అడుగులు లేదా 5.30 మీటర్లు, ఉత్తరం: రోడ్డు 44.10 అడుగులు లేదా 13.68 మీటర్లు, దక్షిణం: ఇతర ప్రదేశం 44.10 అడుగులు లేదా 13.68 మీటర్లు. విస్తీర్ణం: 87.12 చ॥గ॥లు. | | |
| 3 | 1. శ్రీమతి డి. భార్గవి కేరాఫ్ డి. మనోహర్ బాబు ....రుణగ్రహీత, 2. శ్రీ డి. మనోహర్ బాబు తండ్రి డి. నారాయణ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-101, ఎనుములవారిపల్లి, అగ్రహారం, అన్నమయ్య జిల్లా-517214. రుణ మొత్తం: రూ. 7,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000393. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 7,09,787/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇంతకుముందు చిత్తూరు జిల్లా, ప్రస్తుత అన్నమయ్య జిల్లా, పీలేరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పీలేరు మండలం, అగ్రహారం గ్రామ పంచాయతీ ఖాతాలు, యెనమలవారిపల్లి, సర్వే నెం. 720/3తోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి. శ్రీనివాసులు యొక్క ఇల్లు, పడమర: కార్యనిర్వాహకుడి యొక్క స్థలం, ఉత్తరం: డి. సుబ్రహ్మణ్యం యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు. ఈ సరిహద్దులలో 94.6 చ॥గ॥లు లేదా 23.65 అంకణాల విస్తీర్ణములోని ఖాళీ స్థలం, అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 4 | 1. శ్రీమతి చెన్నూరు భారతి భర్త చెన్నూరు రాములు ....రుణగ్రహీత, 2. శ్రీ చెన్నూరు రాము తండ్రి చెన్నూరు సుబ్బయ్య ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 21/16-ఎ, పొలిమేరపల్లి ((గ్రా॥), టి- సుండుపల్లి (మం॥), అన్నమయ్య జిల్లా-516130. రుణ మొత్తం: రూ. 12,30,000/-. రుణ దరఖాస్తు నెం. AP/CDP/CUDP/A000000265. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 12,11,894/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అన్నమయ్య జిల్లా, టి. సుండుపల్లి సబ్ జిల్లా, టి. సుండుపల్లి మండలం, పొలిమేరపల్లి పంచాయతీ, ఎర్రగుట్టపల్లి గ్రామము పద్ద సర్వే నెం. 642 లో 144.79 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలంతో సెక్యూరిటీ అందించబడిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వీధి రోడ్డు, పడమర: వీధి రోడ్డు, ఉత్తరం: సి. గంగయ్య మరియు వీర నాగయ్య యొక్క ఇల్లు, దక్షిణం: వీధి రోడ్డు. మొత్తం విస్తీర్ణము: 144.79 చ॥గ॥లు. | | |
| 5 | 1. శ్రీ సి. నాగభూషణ తండ్రి సి. యెర్రిస్వామి ....రుణగ్రహీత, 2. శ్రీమతి సి. లింగమ్మ భర్త సి. నాగభూషణ ...సహ-రుణగ్రహీత, డి.నెం. 1-10, బొమ్మేపర్తి, రాప్తాడు, అనంతపురం జిల్లా-515722. రుణ మొత్తం: రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000311. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 12,39,940/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 423/224, 11.01.2024, ఎస్ఆర్ఓ అనంతపురం, అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, బొమ్మేపర్తి గ్రామము, డి.నెం. 2-64, ప్రస్తుత వార్డు నెం. 2, సర్వే నెం. 132, తూర్పు-పడమర: 21 చ॥గ॥లు, ఉత్తరం-దక్షిణం: 37 చ॥గ॥లు, 86.33 చ॥గ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గురువ వెంకట రాముడు ఇల్లు, పడమర: నరసింహులు ఇల్లు, ఉత్తరం: 2వ ఐటం స్థలం, దక్షిణం: తిరుపతి రెడ్డి ఇల్లు. | | |
| 6 | 1. శ్రీమతి ఎం. యస్త్ర భర్త ఎం. గోపాల్ ....రుణగ్రహీత, 2. శ్రీ ఎం. గోపాల్ తండ్రి ఎం. మునస్వామి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5-30, చిరుటానిగుంట, తాటిమాకులపల్లె, పెనుమూరు, చిత్తూరు జిల్లా-517126. రుణ మొత్తం: రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000343. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 14/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 9,84,722/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల ఉప జిల్లా, పెనుమూరు మండలం, చిత్తూరు జిల్లా, కామచిన్నాయిపల్లి గ్రామం హామ్లెట్, చిరుతనిగుంట గ్రామకంఠం, సర్వే నెం: 1022/6 లోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎం. చిన్నక్క, ఎస్. కృష్ణమ్మ ల యొక్క ఇల్లు, పడమర: ఎస్. చెల్లమ్మ యొక్క ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: ముని కృష్ణయ్య యొక్క ఖాళీ స్థలం. కొలతలు: తూర్పు - పడమర 46 అడుగులు లేదా 14.02 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 71 అడుగులు లేదా 21.64 మీటర్లు, విస్తీర్ణం 3266 చ॥అ॥లు లేదా 362.88 చ॥గ॥ల పూర్తి ఖాళీ స్థలం. | | |
| 7 | 1. శ్రీ సింగారి మద్దిలేటి తండ్రి ఎస్. గంగన్న ....రుణగ్రహీత, 2. శ్రీమతి సింగారి ఉషశ్రీ భర్త సింగారి మద్దిలేటి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి సింగారి గిరి ప్రసాద్ తండ్రి ఎస్. గంగన్న ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 28-1052-105, దేవా నగర్, నంద్యాల్ టౌన్ మరియు జిల్లా-518501. రుణ మొత్తం: రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000001182. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 14/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,40,633/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నంద్యాల ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ, నంద్యాల మున్సిపల్ పరిధి, మూలసాగరం గ్రామంలోని సర్వే నెం. 631/1, 150 చ॥గ॥లు మరియు 1080 చ॥అ॥ల విస్తీర్ణము, దేవనగర్, వార్డు నెం. 28, ప్లాట్ నెం. 290, ఇంటి నెం. 28-1052-101జె యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎం. వేద నాయకం యొక్క ఇల్లు, పడమర: ప్రసాద్ యొక్క ఇల్లు, ఉత్తరం: రసూల్ యొక్క ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు. | | |
| 8 | 1. శ్రీ షేక్ గౌస్ పీరా తండ్రి ఎస్. చిన్న మాపేరా ....రుణగ్రహీత, 2. శ్రీమతి ముల్లా అప్పన తండ్రి ముల్లా అబ్దుల్లా ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-2-231, రామలక్ష్మి కొట్టాల్, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా-518543. రుణ మొత్తం: రూ. 10,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KNL/NNDL/A000000054. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 14/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 10,58,171/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ ఎస్ఆర్ఓ మరియు ఆర్ఓ, ఆళ్ళగడ్డ టౌన్ మరియు మం॥, వార్డు నెం. 18, పాత 8వ వార్డు, కొత్త 5వ వార్డు, సర్వే నెం. 274/బి1 లో 49.0 చ॥గ॥ల విస్తీర్ణములో 315 చ॥అ॥ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా, ఇంటి నెం. 8-7-50 యావదాస్తి. డి.నెం. 18-10-44, సరిహద్దులు: తూర్పు: మల్లా దస్తగిరి యొక్క ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: గౌస్ పీర యొక్క ఇల్లు, దక్షిణం: షేక్ మదార్ వల్లి యొక్క ఇల్లు. | | |
| 9 | 1. శ్రీ షేక్ రియాజుల్లా తండ్రి ఎస్. సమీవుల్లా ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్. సబీహా బాను భర్త షేక్ రియాజుల్లా ...సహ-రుణగ్రహీత, డి.నెం. 3-10-71/3, ముక్కిడిపేట, హిందూపూర్, అనంతపురం జిల్లా-515201. రుణ మొత్తం: రూ. 11,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HND/HNPR/A000000006. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 14/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 10,94,427/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, హిందూపూర్ ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ మరియు హిందూపూర్ మున్సిపల్ ఏరియా మరియు మం॥, హిందూపూర్ గ్రా॥ మరియు జిపి, డి.నెం. 18-10-44, సర్వే నెం. 33.4 మరియు 33.6 లలో 133.33 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 30 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 31, పడమర: ప్లాట్ నెం. 29, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: అదే సర్వే నంబరు ఆస్తి. | | |
| 10 | 1. శ్రీమతి పల్లపు అనురాధ కేరాఫ్ గండికోట నాగ మహేష్ ....రుణగ్రహీత, 2. శ్రీ గండికోట నాగ మహేష్ తండ్రి జి. ఆంజనేయులు .....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 101/70-55, వేమ్‌నగర్, విశ్వనాథపురం, కడప జిల్లా-516004. రుణ మొత్తం: రూ. 29,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/CDP/CUDP/A000000021 and CO/CPC/CPOF/A000007751. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 14/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 28,10,316/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కడప జిల్లా మరియు కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశ్వనాథపురం రెవెన్యూ ఫీల్డ్స్, వేమ్‌నగర్ వద్ద సెక్యూరిటీగా ఇవ్వబడిన ఆస్తి నివాస ఖాళీ ప్లాట్ నెం: 55, దీని విస్తీర్ణం ఎ. 1.44 1/2 సెంట్లలో ఎ. 0.03 సెంట్లు మరియు 099 చ॥ లింకులు సర్వే నంబర్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. సర్వే నెం. 129-ఎ. 0.47 సెంట్లలో ఎ. 0.54 సెంట్లలో ఎ. 0.08 సెంట్లు, సర్వే నెం. 129 - ఎ. 0.47 సెంట్లలో ఎ. 0.14 సెంట్లలో ఎ. 0.04 సెంట్లు, సర్వే నెం. 130/2 - ఎ. 0.77 సెంట్లలో ఎ. 0.54 సెంట్లలో ఎ. 0.20 సెంట్లు, సర్వే నెం. 130/2 - ఎ. 0.77 సెంట్లలో ఎ. 0.23 సెంట్లలో ఎ. 0.08 సెంట్లు, పైన సూచించబడిన సర్వే నంబర్లలో ఎ. 0.40 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న స్థలం (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6364/2021 ప్రకారం) సర్వే నెం. 127-4 - ఎ. 0.26 సెంట్లలో ఎ. 0.18 సెంట్లు, సర్వే నెం. 162-2 - ఎ. 0.05 సెంట్లలో ఎ. 0.03 1/2 సెంట్లు, సర్వే నెం. 162-3 - ఎ. 0.11 సెంట్లలో ఎ. 0.07 1/2 సెంట్లు, సర్వే నెం. 127-4 - ఎ. 0.26 సెంట్లలో ఎ. 0.18 సెంట్లు, సర్వే నెం. 162-2 - ఎ. 0.05 సెంట్లలో ఎ. 0.01 సెంట్లు, సర్వే నెం. 162-3 - ఎ. 0.11 సెంట్లలో ఎ. 0.03 సెంట్లు, సర్వే నెం. 163 - ఎ. 0.24 సెంట్లలో ఎ. 0.17 సెంట్లు, సర్వే నెం. 163 - ఎ. 0.24 సెంట్లలో ఎ. 0.07 సెంట్లు. పైన సూచించబడిన సర్వే నంబర్లలో ఎ. 0.65 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న స్థలం (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1180/2022 ప్రకారం) సర్వే నెం. 128-4 - ఎ. 0.23 సెంట్లలో ఎ. 0.15 1/2 సెంట్లు, సర్వే నెం. 164 - ఎ. 0.17 సెంట్లలో ఎ. 0.12 సెంట్లు, సర్వే నెం. 126 - ఎ. 0.23 సెంట్లలో ఎ. 0.07 సెంట్లు, సర్వే నెం. 164 - ఎ. 0.17 సెంట్లలో ఎ. 0.05 సెంట్లు. పైన సూచించబడిన సర్వే నంబర్లలో ఎ. 0.39 1/2 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న స్థలం (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1181/2022 ప్రకారం) పైన సూచించబడిన మూడు రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లలో, పైన చూపిన సర్వే నంబర్లలో ఎ. 1.44 1/2 సెంట్లు ఉన్న మొత్తం స్థలం ప్లాట్ నెం: 55, ఎ. 0.03 సెంట్లు మరియు 099 చదరపు లింకులు, 149.99 చ॥గ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్‌నెం. 42లోని స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 56లోని స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 54లోని స్థలం. | | |
| 11 | 1. శ్రీ నల్లోళ్ల గుర్రప్ప తండ్రి ఎన్. పక్కీరన్న ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎన్. కదరమ్మ భర్త నల్లోళ్ల గుర్రప్ప ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-59, పెద్ద కంబలూరు, కర్నూలు జిల్లా-518594. రుణ మొత్తం: రూ. 5,40,000/-. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000001164. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 5,56,673/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నంద్యాల జిల్లా మరియు ఆర్‌డి, సిరివెల్ల ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ, రుద్రవరం మం॥, పెద్దకంబలూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీలోని సర్వే నెం. 479/21, 242 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 3-59 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నల్లల్ల లజారు యొక్క ఇల్లు, పడమర: చిటికల బాబు యొక్క స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 5739/2024, తేదీ: 30.07.2024, ఎస్ఆర్ఓ సిరివెల్ల. | | |
| 12 | 1. శ్రీ కె. రమేష్ తండ్రి కె. కృష్ణప్ప ...రుణగ్రహీత, 2. శ్రీమతి కె. మంజుల భర్త కె. రమేష్ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-82, మబ్బువల్లపేట, గంగవరం, మేలుమాయి, చిత్తూరు జిల్లా-517408. రుణ మొత్తం: రూ. 20,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/MAD/GRMK/A000000109. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 17,36,257/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్-రిజిస్ట్రార్, గంగవరం గ్రామం మరియు మండలం, 4వ వార్డు, శ్రీలంకా కాలనీ, ఆర్.ఎస్. నెం: 315, సబ్-డివిజన్ 315/బి పైకి తర్వాత, ప్లాట్ నెం: 40 భాగం, 138.88 చ॥గ॥ల మరియు అతని ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కృష్ణప్ప మరియు అమృతరాజ్ లకు చెందిన స్థలం, పడమర: బి. శ్రీనివాసులుకు చెందిన స్థల, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పాండు రోడ్డు స్థలం. విస్తీర్ణం: తూర్పు నుండి పడమర రెండు వైపులా 25 అడుగులు లేదా 7.620 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం రెండు వైపులా 50 అడుగులు లేదా 15.240 మీటర్లు, 138.88 చ॥గ॥ల స్థలం మరియు ఇల్లు. | | |
| 13 | 1. శ్రీ జె. మంజునాథ రెడ్డి తండ్రి జె. ఈశ్వర రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి జె. కుసుమ భర్త జె. మంజునాథ రెడ్డి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-40ఎ, మంజునాథ దేవాలయం, 2 - వార్డు, బెళుగుప్ప, అనంతపురం జిల్లా-515741. రుణ మొత్తం: రూ. 15,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000258. | 05/11/2025 | డిమాండ్ నోటీసు తేదీ: 08/11/2025 06-11-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,63,572/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 169/2024, తేది: 11.07.2024, ఎస్ఆర్ఓ కళ్యాణదుర్గం, అనంతపురం జిల్లా, బెలుగుప్ప గ్రామం మరియు మండలం, వార్డు నెం. 2, సర్వే నెం. 325-1ఎ, డి.నెం. 2/40, తూర్పు-పడమర: 7.62 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 15.25 మీటర్లు, 138.88 చ॥మీ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: డి. పరమేశ్వరప్ప ఇల్లు, పడమర: బచ్చలప్ప ఇల్లు 2/39, ఉత్తరం: రాస్తా, దక్షిణం: జయరామప్ప ఇల్లు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడి ంది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 22.11.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వీరఘట్టంలో మంత్రి అచ్చన్న పర్యటన

### రైతు సేవా కార్యక్రమాలతో చైతన్యం

మన్యం,నవంబర్21(నినాదం): వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం మన్యం జిల్లా వీరఘట్టానికి విచ్చేశారు. అక్కడ సవిరీక్షా సమావేశానికి హాజరవుతున్న సందర్భంగా వీరఘట్టం పట్టణంలో నిమ్మక జయకృష్ణ, టీడీపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి నిమ్మక పాండురంగ, తోటపల్లి ప్రాజెక్ట్ ఛైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టీడీపి అధ్యక్షులు ఉదయ్ భాస్కర్, పట్టణ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మి నారాయణ, కళింగ వైశ్య డైరెక్టర్ తూముల రమేష్, నీటి సంఘ అధ్యక్షులు చింత ఉమా, గౌరునాయుడు, బల్ల హరి, జంపు శేఖర్, మత్స వెంకటరమణ, లింగాల చంటి, చుక్కా శ్రీను, ఇషాక్ తదితరులు కలిసి మంత్రికి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వీరికోసం.. రైతన్నా' పేరుతో ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో పలు వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వెల్లడిరచారు. వ్యవసాయంలో పంచ సూత్రాల విధానాన్ని



అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాలతో వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రతి రైతుకి, అతని కుటుంబ సభ్యులకు దీనిపై అవగాహన కల్పించాలని నిర్ణయించామని చెప్పారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో సిఎం చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' పంచ సూత్రాలపై రైతులతో పాటు పశుపోషకులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులు, ఆక్వా, ఉద్యాన, పట్టు పరిశ్రమ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో శిక్షణా కార్యశాలలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయ గిట్టుబాటు అయ్యేలా అధునిక పద్ధతులతో పంటలకు మరింత విలువను జోడిరచేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. రైతు బజార్లలోను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులను చైతన్యం చేస్తామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు.

# వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమం

### రైతులకు పనిముట్లు అందించిన తానా సభ్యులు

విజయవాడ,నవంబర్21(నినాదం): రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నది. రైతు కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎంతో సా యపడుతోంది. తాజాగా, వీరవల్లి లో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని తానా విజయవంతంగా నిర్వహిం చింది. ఈ సందర్భంగా గ్రామంలో ని రైతులకు రూ. 20 లక్షల విలువైన పవర్ స్ప్రేయర్లు, పరజా లు, భద్రతా కిట్లు అందజేసింది. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, గన్నవరం ఎమ్మెల్యే వెంకటరావు యర్లగడ్డ, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడవల్లి నరసయ్య లాంటి ప్రము ఖులు హాజరయ్యారు. తానా అధ్యక్షు డు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో, పు రుగుమందులు తగ్గించడానికి ఉప యోగపడే ఆధునిక పవర్ స్ప్రేయ ర్లు, కోత అనంతరం పంటలను వర్షం, గాలి వంటి సమస్యల నుండి రక్షించే పరజాలు పంపిణీ చేశారు. గ్రామ రైతులు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ పేద, మధ్య తరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఇవి ఎంతో ఉపయోగక రమని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న నాయకులు.. తానా ట్రెజరర్ రాజా కసుకుర్తితో పాటు ఇతర నాయకుల సేవా స్ఫూర్తిని అభినందించారు. భారతీ య రైతుల సంక్షేమం కోసం ప్రవాస భారతీయ సంస్థ చేస్తున్న ఈ సేవ 'అమూల్యమైనది, మాతృభూమికి గొప్ప సేవ' అని పేర్కొన్నారు. స్థానిక తానా వాలంటీర్, రైతు నా యకుడు శ్రీధర్ కలపాల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు ప్రపంచాన్ని పోషించే వారు కాబట్టి, ఇలాంటి సేవలు చాలా అవసరమని తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు అళ్ళ గోపాలకృష్ణ, బుజ్జి గుండపనేని, శ్రీనివాస్ వెముల్లపల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని తానాకు కృతజ్ఞతలు తెలిపారు.

### అక్రమార్జన కేసులో

# సూర్యకళ అరెస్ట్

అమరావతి,నవంబర్21(నినాదం): అక్రమార్జన కేసులో రాష్ట్ర వైద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ మల్లాది వెంకట సూర్య కళను అవినీతి నిరోధకశాఖ అధికారులు అరెస్టు చేశారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే అభి యోగాలపై వచ్చిన సమాచారం మేరకు హైద రాబాద్, విశాఖపట్నం, విజయవాడలోని సూర్య కళకు చెందిన, బంధువుల ఇళ్లల్లో సోదాలు జరిపారు. నాలుగు చోట్ల ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఇంకా ఈ సోదాలు కొనసాగు తున్నాయి. ఇప్పటివరకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములకు సంబంధించి 27 డాక్యుమెంట్లను గుర్తించారు. వివిధ బ్యాంకుల్లో రూ.2కోట్ల వరకు ఫిక్సిడ్ డిపాజిట్లు కనుగొ న్నారు. సూర్యకళ నివాసంలో రూ.9లక్షల నగ దు, బంగారం, వెండి ఆభరణాలు, రెండు కార్ల ను గుర్తించారు. వీటి విలువ రూ.6 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. సూర్యకళను అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రకటించా రు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి జరుగుతుంటే ఆ సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఏసీబీ మొబైల్ నెంబరు 9440440057 లేదా ఏసీబీ ఈ మెయిల్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

సంపాదకీయం

# నక్సల్స్ ఏరివేతే కాదు... గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్‌కు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండిరచాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే. ఆపరేషన్ కగార్ చేపట్టినతరువాత అంతా అయిపోయిందనుకుంటే పొరపాటు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ముందుకు సాగితే పరిస్థితుల్లో మార్పు రాదని ప్రభుత్వాలు గుర్తించాలి.

# పంచాయతీ ఎన్నికలకు 'ఫైనాన్స్' ఫిక్సింగ్!

**తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ డెడ్‌లైన్ రాజకీయ వర్గాల్లో పెను వేడి పుట్టిస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన సుమారు ₹3,000 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను కాపాడుకునే ఏకైక లక్ష్యంతో, మార్చి 31వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25 లేదా 26 తేదీల్లో షెడ్యూల్ విడుదల చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది.**




డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్ల నివేదిక ప్రభుత్వానికి చేరినప్పటికీ, 50% పరిమితి, బీసీ కోటాపై హైకోర్టు విచారణ వంటి చట్టపరమైన సవాళ్లు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. 'ప్రజా పాలన వారోత్సవాలు' ముగిసేలోపే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడం వెనుక, అధికార పార్టీ తమ పథకాల ప్రచారాన్ని ఎన్నికల ప్రయోజనాలకు వాడుకోవాలనే 'రహస్య వ్యూహం' ఉందని ప్రతిపక్షాలు గట్టిగా ఆరోపిస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో పాత జీవోలను రద్దు చేయకుండా హడావుడిగా కొత్త నివేదికకు ఆమోదం తెలపడం చట్టపరమైన సవాల్‌ను ఉద్దేశపూర్వకంగా ఆహ్వానించినట్లేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైనా, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమవుతుండగా, ఆశావహులు తమ నామినేషన్లకు ముందే 'బినామీ' వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు.

## నిర్ణయాలు ఏకపక్షమేనా?

ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 20-25 తేదీల లోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనే సమాచారం వెలువడింది. భద్రతా కారణాల దృష్ట్యా మూడు దఫాల్లో పోలింగ్ నిర్వహించడానికి ఎస్ఈసీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## కోర్టు తీర్పునకు లొంగుతారా?

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అతిపెద్ద సవాలుగా ఉన్న రిజర్వేషన్ల అంశంపైనే ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024 నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. అయితే, గతంలో 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించగా కోర్టు అడ్డుకోవడంతో, ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుందనే వాదన బలంగా ఉంది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు బీసీల రిజర్వేషన్ కోటా పెంచుతారా లేదా పాత పద్ధతి (సుమారు 22.3%) నే కొనసాగిస్తారా అనేది తేలాల్సి ఉంది. ఈ అంశంపై హైకోర్టు తీర్పు, ప్రభుత్వ చిత్తశుద్ధికి పరీక్ష కానుంది.

## అధికారులపై ఒత్తిడి..

డెడికేటెడ్ కమిషన్ నివేదికకు సర్క్యులేషన్ విధానంలో కేబినెట్ మంత్రుల ఆమోదం తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే, పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ జీవో జారీ చేయనుంది. జీవో రాగానే, జిల్లా అధికారులు రెండు రోజుల్లో స్థానిక జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేసి, జాబితాను గెజిట్ రూపంలో ఈ నెల 23న ప్రచురించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాత మార్పులు చేయరాదనే ఎస్ఈసీ ఆదేశంతో, అధికారులు తప్పులు చేయకుండా ఉండాలనే తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు.


## అధికార దుర్వినియోగానికి తావుందా?

ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎస్ఈసీ పూర్తి చేస్తోంది. 23వ తేదీన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురించనున్నారు. ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యంగా, ఒకే ఇంట్లోని ఓటర్లు వేర్వేరు వార్డుల్లో ఉండకుండా, ఒకే వార్డు పరిధిలోకి వచ్చే విధంగా మ్యాపింగ్‌లో తప్పులను సవరించాలని ఎస్ఈసీ అధికారులను ఆదేశించింది. పాత జాబితాలో కొత్తగా ఓటర్లను చేర్చడం, తీసివేయడం చేయవద్దని స్పష్టం చేయడం ద్వారా, వివాదాలకు తావు లేకుండా ఎన్నికలకు వెళ్లాలని యంత్రాంగం భావిస్తోంది. అయినప్పటికీ, అధికార దుర్వినియోగం జరగకుండా పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉంది.

## నియంత్రణ కొరవడితే..

మొత్తంగా, డిసెంబర్ డెడ్‌లైన్‌ను చేరుకునేందుకు యంత్రాంగం వేగంగా కదులుతోంది. ఈ హడావుడి వెనుక ఉన్న ఆర్థిక ఒత్తిడిని పక్కన పెడితే, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడం అత్యవసరం. అయితే, క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ మద్దతుదారులు తమకు ఎన్నికల యంత్రాంగం నుంచి 'మౌన సహకారం' ఉంటుందనే ధీమాతో ఉండగా, ప్రతిపక్ష శిబిరంలో మాత్రం రిజర్వేషన్ల ప్రక్రియలో లోపాలు జరుగుతాయేమోననే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థుల ఎంపికలో పార్టీల 'బినామీ' వ్యూహాలు, ఆర్థిక బలం ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ముఖ్యంగా, 'డబ్బు, మద్యం పంపిణీ' సంస్కృతికి అడ్డుకట్ట వేయడంలో ఎస్ఈసీ విఫలమైతే, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్లపైనా, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎస్ఈసీపైనా ఉంది.

**ఫిరోజ్‌ఖాన్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**



## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

**అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి**
**సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలిన్ వ్యాఖ్య**

**చెన్నై, నినాదం:** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడిరచారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది.

# అంతరిక్ష ప్రయాణమే సులువు

**బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్‌పై శుభాంశు శుక్లా వ్యాఖ్యలు**

**వైరల్‌లగా మారి నెట్టింటో పెద్ద ఎత్తు చర్చ**

**బెంగళూరు, నినాదం:**

బెంగళూరులో రోడ్ల దుస్థితి , ట్రాఫిక్ సమస్యలపై విమర్శల వర్షం కొనసాగుతూనే ఉన్నది. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు కూడా ఈ సమస్యలను లేవనెత్తారు. ఇక ఆన్‌లైన్ ట్రక్కింగ్ స్టార్టప్ బ్లాక్‌బక్ సీఈవో రాజేశ్ యాబాజీ ఏకంగా తమ ఆఫీస్‌ను బెంగళూరు నుంచి మార్చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో వ్యోమగామి శుభాన్షు శుక్లా కూడా చేరారు. అంతరిక్షంలో ప్రయాణించ డమే తేలిక..అంటూ బెంగళూరు ట్రాఫిక్‌పై వ్యోమగామి శుభాన్షు శుక్లా కామెంట్ చేశారు. అంతరిక్షయానంపై
తాను చేసే ప్రసంగ సమయంతో పోలిస్తే బెంగళూరు రహదారులపై ప్రయాణం మూడు రెట్లు అధికమని వ్యోమగామి శుభాన్షు శుక్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. గురువారం బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు హాజరయ్యే క్రమంలో మారతహళ్లి నుంచి మూడు గంటలపాటు ప్రయాణం చేయాల్సి వచ్చిందని శుక్లా పేర్కొన్నారు. ఇందులో మూడో వంతు సమయంలోనే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానన్నారు. గత జూన్‌లో 'యాగ్జియం మిషన్' ద్వారా చేపట్టిన అంతరిక్ష ప్రయాణంపై ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో అడుగుపెట్టాక మన గుండెపై మోటారు వాహనం ప్రయాణించినట్లు ఉంటుందన్నారు. అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు కనీసం వారం రోజులు పడుతుందని వివరించారు. భూమికి వచ్చాక రెండు వారాలపాటు మన శరీరం అదుపు తప్పే ఉంటుందని తన అనుభవాన్ని వివరించారు. ఈ ప్రయాణం భారతీయ అంతరిక్ష విజయానికి ప్రతీక అని తెలిశాక గర్వంగా ఉందన్నారు. మనకు, మన అంతరిక్ష ప్రగతికి హద్దుల్లేవని ప్రకటించారు. అంతరిక్షం నుంచి భారతదేశం ఎలా కనపడుతుందో శుభాన్షు వీడియో రూపంలో చూపారు. ఈ సందర్భంగా ఆయన బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యపైనా చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. దేశ ఐటీ రాజధానిలో జరిగిన బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు శుభాన్షు శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను మారతహళ్లి నుంచి ఎగ్జిబిషన్ సెంటర్‌కు మూడు గంటలు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇందులో మూడో వంతు సమయంలో నే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానంటూ వ్యాఖ్యానించారు. మారతహళ్లి నుంచి బీఈఎస్ వేదిక అయిన బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు మధ్య 34 కిలోమీటర్ల దూరం ఉంటుంది. సాధారణంగా ఒక గంటలో ప్రయాణించవచ్చు.

# ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

మరింతగా క్షీణించినటు గుర్తింపు - స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు

- ప్రజలను హెచ్చరించిన అధికారులు

న్యూఢిల్లీ, నినాదం: ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢల్లీ` ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూరిఫై కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడిరచాయి. మాస్కులు, ఎయిర్ ప్యూరి ఫై ర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు` వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భారీ ఫైన్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

# నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

**గోల్డ్ మెడల్ సాధించినందుకు డిజిపి అభినందనలు**

హైదరాబాద్, నినాదం: ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తెలంగాణ డీజీపీ బీ. శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఎస్పీ నిఖత్ జరీన్‌ను అభినందించారు. మహిళల 51 కేజీల ఫైనల్స్‌లో తన ప్రత్యర్థిపై 5`0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. 'గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నాను. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శం' అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ కుటుంబం తరపున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ ఆకాంక్షించారు. ఇదిలావుంటే సీఐడీ విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాల్లో 'సేఫ్ విలేజ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్టు వెల్లడిరచారు.పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

**అమరావతి, నినాదం:**

కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ సిఎం జగన్ అన్నారు. ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను సమర్థవంతంగా వినిపించాలని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు మాజీ సీఎం వైఎస్ జగన్ 9 పేజీలతో కూడిన లేఖ రాశారు. పొరపాటు జరిగితే ఏపీ రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదిలో 763 టీఎంసీలను కేటాయించేందుకు ట్రిబ్యునల్ అంగీకరిస్తే ఏపీకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వాదనలు వినిపించాలని లేఖలో జగన్ కోరారు. 'రాయలసీమ ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.. 1996లో చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు, రైతులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అల్మట్టి ఎత్తు పెంపు వలన ఏపీ హక్కులకు ముప్పు ఏర్పడుతుంది. దీనిపై అప్పట్లో ఎన్ని ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని రైతుల ఆందోళనలను ఖాతరు చేయలేదు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతి ఇచ్చింది. అంతేకాదు 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఏపీ హక్కులను తెలంగాణకు పూర్తిగా వదిలేసింది. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సీఎంగా ఉన్న తరుణంలోనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఈ క్లిష్ట పరిస్థితిలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కులను సమర్థంగా కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ తగ్గినా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనికి చంద్రబాబు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి' అని వైఎస్ జగన్ లేఖలో రాసుకొచ్చారు.



# తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్ర సింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉపరితల ఆవర్తన ప్రభావం

ఇది పశ్చిమ `వాయవ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత 48 గంటల్లో పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని వివరించారు. దీంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు. వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# చలికాలం చన్నీటి స్నానం మంచిదేనా..?



చలికాలం వచ్చిందంటే చాలు.. ఉదయం నిద్ర లేవాలంటే శరీ రం మొండికేస్తుంది. రాత్రయితే చలి మరిం త చంపేస్తుంది. దు ప్పటి నిండా కప్పు కుంటే కానీ చలి ఆగదు. అలాంటి ఉద యం నిద్ర లేచాక కాలకృత్యాలు తీర్చు కోవాలంటే ఒంటి మీద నీళ్లు పడితే చాలు జల్లుమంటుంది.అలాంటిది చలి కాలం చన్నీటి తో స్నానం చేయాల్సిన పరిస్థితి వస్తే.. వామ్మో ఇంకా తట్టుకోగ లమా. నో.. నో.. నా వల్ల కాదంటూ ఖరాఖం డిగా చెప్పేస్తోంది శరీరం. మరీ చలికాలం స్నానం చేయాలంటే ఏ నీటి తో స్నానం చేయాలి.. 'వేడి నీళ్లతోనా, చన్నీళ్లతోనా.. అన్న ప్రశ్న వస్తే ముమ్మాటికి గరం గరం నీటితోనే అనే సమాధానం వినిపిస్తుంది. కానీ వేడి నీటితో స్నానం కూడా నష్టాన్నే తెచ్చిపెడుతుందంటున్నారు వైద్యులు. అలా అని చన్నీటితో స్నానం కూడా సేఫ్ కాదంటున్నారు. మరీ చలి కాలం ఏ నీటితో స్నానం చే యాలి? ఏది ప్రయోజనం? ఏది ప్రమా దం? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుం దాం రండి..

చలికాలంలో వేడి నీళ్లతో స్నానం చేస్తేనే మేలు అన్న అభిప్రాయం చాలామంది నుండి వినిపిస్తుంది. చలికాలంలో శరీరం గరంగరంగా ఉండాలంటే వేడి వేడి నీళ్లతో స్నానం చేస్తేనే ఒంటికి వెచ్చదనం అని అంతా భావిస్తారు. కానీ వేడి నీటితో స్నానం శరీరానికి హాయినిచ్చినా.. అలసట నుంచి ఉపశమనం కలి గించినా.. చల్లదనం నుంచి కాపాడుతుందని భావించినా.. అది ఒంటికి మంచిది కాదంటు న్నారు వైద్యులు. వేడి నీళ్లతో స్నానం చేస్తే చర్మానికి ప్రమాదమే అంటూ హెచ్చరిస్తున్నారు. చలి కాలంలో వేడి వేడి నీళ్లతో స్నానం చేస్తే చర్మం పొడి బారిపోయి, రోమాలు దెబ్బతింటాయని, సహజంగా శరీరంపై ఉండే ఆయిల్ లేయర్ కూడా నష్టపోతుందని చెప్తు న్నారు. శరీర ఉపరితలంపై కెరెటిన్ అనే కణాలు ఉంటాయని. వేడి నీళ్లతో స్నానం చేస్తే ఈ కణాలు దెబ్బతింటా యని. తామర, గజ్జి వంటి చర్మ సమ స్యలు ఉంటే అవి మరింత తీవ్రతరమవు తాయని చెప్తున్నారు వైద్య నిపుణులు. వేడి నీటి స్నానం చర్మ సహజ రక్షణ కవచాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారు. మరీ చన్నీటితో స్నానం చేయాలా అంటే అది కూడా ప్రమాదమే అంటున్నారు చర్మ వైద్య నిపుణులు.

**మరేం చేయాలి అంటే**

మరీ చలి కాదు మరీ వేడి కాదు గోరు వెచ్చని నీటితో స్నానమే ఉత్తమం అంటున్నారు. చలి ఏర్పడనంతగా వెచ్చదనాన్ని ఇచ్చేలా ఉండే గోరు వెచ్చని నీళ్లే ఉత్తమం అంటున్నారు. మానవ చర్మ బాహ్య పొరలో సెబమ్, లిపిడ్స్‌కు చెందిన పలుచని జిడ్డు పొర ఉంటుంది. అది బ్యాక్టీరియా, దుమ్ము, ధూళి, బాహ్య ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. చర్మం పొడిబారకుండా తేమగా, మృదువుగా ఉంచడంలో కూడా ఈ పొర చాలా కీలకం. శరీరంపై వేడి నీళ్లు పోసుకున్నప్పుడు, మన చర్మంపై ఉండే ముఖ్యమైన ఆయిల్స్ అన్ని పోతాయని ఎవరైనా మరీ వేడి నీళ్లు పోసుకుంటే, ఈ పొర త్వరగా పొడిబారుతుందని చెప్తున్నారు వైద్యులు. చర్మంపై ఉండే జిడ్డు పొర తొలగిపోతే దురదకు కారణమవుతాయని.. దాంతో చర్మ వ్యాదులు మరింత పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీరు పాలిసిథెమియా వెరా వ్యాదితో బాధపడుతుంటే.. వేడి నీళ్లతో స్నానం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. పాలిసిథెమియా వెరా అనేది.. చర్మం అవసరమైన దానికంటే ఎక్కువ ఎర్ర రక్త కణాలను విడుదల చేసే వ్యాధి. ఈ వ్యాధితో బాధపడే వారు ఎక్కువ వేడి నీళ్లతో స్నానం చేస్తే, చర్మం మరింత ఎర్రగా కందిపోతుందని పేర్కొంటు న్నారు చర్మ వైద్యులు. పట్టణ ప్రాంతాల్లో బిజీబిజీ జిందగీలో ఆలస్యంగా నిద్ర లేచి త్వర త్వరగా రెడీ అయిపోయి చన్నీ టీని కుమ్మరించుకుని స్నానం చేసేస్తుంటారు చాలా మంది. అయితే అలా చేయడం కూడా ప్రమాదమే అంటు న్నారు వైద్యులు. పట్టణాల్లో గ్లిజార్ లు, వాటర్ హీటర్ లు వాడి నీటిని వేడిచేసుకుని స్నానం చేస్తుంటారు. అలా చేయడం వల్ల కూడా అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని చెప్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో అయితే చాలావరకు బోరుబావులు, బావి నీళ్లతోనే స్నానం చేస్తుంటారు. చలికాలంలో ఈ నీళ్లు గోరువెచ్చగా.. వేసవి కాలంలో చల్లగా ఉంటాయి. అందుకే ఈ నీళ్లనే ఎక్కువగా వాడుతుంటారు గ్రామీణ ప్రాంత వాసులు. అయితే, అలా చేయడం కూడా ప్రమాదకరమే అంటున్నారు వైద్యులు. ఉష్ణోగ్రతల పరంగా చూసుకుంటే, చలికాలంలో ఈ నీరు కాస్త వేడిగా, వేసవిలో కాస్త చల్లగా అనిపిస్తుంటుం దని.. కానీ ఈ నీళ్లతో స్నానం చేస్తే కొన్ని సందర్భాలలో చర్మం మండ టం, దురద వంటి సమస్యలను కలగజేస్తాయని చెప్తున్నారు వైద్యులు. అందుకే పట్టణమైన పల్లెటూరైనా వేడి నీళ్లకి చల్ల నీళ్లు తోడు అన్నట్టుగా గోరు వెచ్చని నీటితోనే స్నానం చేయడం ఉత్తమం అంటున్నారు. ఎక్కువ వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల చర్మం పాడవ్వడమే కాకుండా.. జుట్టు కూడా దెబ్బ తింటుందని.. జుట్టుకు సహజంగా ఉండే తేమ పోయి, జుట్టు పొడిబారడం, చిక్కులు పడటం, విరిగిపోవడం జరుగుతుందని నిపుణు లు చెప్పుకొస్తున్నారు. అందుకే, ఎక్కువ వేడి నీళ్లతోను , ఎక్కువ చన్నీళ్లతోను స్నానం చేయకూ డదని న్యూరాలజిస్ట్ లు సూచిస్తున్నారు. ఎక్కువ చన్నీళ్లు బ్లడ్ ప్రెజర్ వేగంగా పెరిగేందుకు కారణమవుతుందని ఇది గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని వేగంగా పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. శీతాకాలంలో శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యంగా ఉంచుకోవడం అవసరమని సూచిస్తున్నారు. చలి కాలం లో గోరువెచ్చటి నీటితో స్నానం చేయడమే ఉత్తమం అంటున్నా రు వైద్యులు. స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవడం మరింత తప్పనిసరి అని సూచిస్తున్నారు వైద్యులు.

## జిమ్‌కు వెళ్లే పనిలేదు.. ఇలా చేస్తే..
# మీ కొవ్వు వెన్నలా కరగాల్సిందే



ఈ రోజుల్లో బరువు పెరగడం ఒక పెద్ద సమస్య. మారుతున్న ఆహారపు అలవాట్లు, బయట దొరికే ఆయిలీ, కల్తీ ఫుడ్ కారణంగా చాలా మంది అధిక బరువు పెరుగుతున్నారు.ఇందుకు తోడు మనుషులు శారీరక శ్రమను పూర్తిగా మర్చిపోయారు. పద్దస్తమానం ఉన్న చోటే కూర్చొని పని చేయడం కూడా ఒక కారణం.ఇక ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు జిమ్‌కు వెళ్లడం, కొందరు సప్లిమెంట్స్ తీసుకోవడం.. ఇలా ఎన్ని చేసినా వారు ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. బరువు తగ్గాలంటే కొన్ని విషయాలను పాటించడం చాలా ముఖ్యం.మీరు త్వరగా బరువు తగ్గడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.. అవును.. బరువు తగ్గడానికి నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు రోజూ ఉదయం నిద్రలేచిన వెంటనే రెండు గ్లాసుల నీరు త్రాగాలి. దానితో పాటు సరైన సమయంలో వ్యాయామం చేయాలి.ప్రతి భోజనానికి అరగంట ముందు మీరు రెండు గ్లాసుల నీరు త్రాగాలి. వీలైనంత ఎక్కువ నీరు త్రాగడంపై దృష్టి పెట్టండి. ఇది మిమ్మల్ని త్వరగా బరువు తగ్గేలా ప్రోత్సహిస్తుంది. దీనికి తోడూ మీ ఆహారంలో కొవ్వును తగ్గించే పోషకాలు ఉండేలా చూసుకోండి.అలాగూ రోజూ ఉదయం గోరువెచ్చని నీళ్లు తాగడం లాంటిది కాదు, కొన్ని సందర్భాల్లో నిమ్మకాయ నీటిని తాగడం కూడా బరువు తగ్గేందుకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇవన్నీ పాటిస్తే.. మీరు కొన్ని రోజుల్లోనే మీలో మార్పును గమనిస్తారు.

## నా మెరిసే చర్మం సీక్రెట్ అదే..

**-రివీల్ చేసేసిన ప్రియాంక?**



బాలీవుడ్‌లో గ్లోయింగ్ స్కిన్ అంటే ఒక బ్రాండ్, ఒక స్టేటస్. సెలబ్రిటీలు ఏదైనా బ్యూటీ సీక్రెట్ షేర్ చేస్తే చాలు, క్షణాల్లో వైరల్ అవుతుంది. తాజాగా ఓ స్టార్? హీరోయిన్? తన స్కిన్?స్కేర్? సీక్రెట్? ఏంటో చెప్పుకొచ్చింది.మెరిసే చర్మం కోసం తాను రోజూ పచ్చి అల్లం రసం తాగుతానంటూ సీక్రెట్? రివీల్ చేసింది. ఆమె స్కిన్ సీక్రెట్‌లు చూస్తే, ఎక్స్‌పెన్సివ్ ప్రొడక్ట్స్ కాదు, నేచురల్ హోమ్ రెమెడీస్.మార్నింగ్ షాట్స్ నుంచి నైట్ మాస్క్ వరకు, డైట్ టిప్స్ ఇవన్నీ ఆమె రొటీన్‌లో భాగం. ఈ హీరోయిన గ్లోబల్ ఐకాన్, హాలీవుడ్‌లో కూడా రాణిస్తోంది. ఆమె మాటల్లో, 'నా స్కిన్ గ్లో కోసం ఇవాల్ రెమెడీస్ ఉపయోగిస్తాను, అమ్మ, నాన్నమ్మల నుంచి నేర్చుకున్నవి' అంటూ, ఈ సీక్రెట్‌లతో 40 పైగా కూడా మెరిసే స్కిన్ మెయింటైన్ చేస్తోంది!ఇంతకీ ఈ బ్యూటీ సీక్రెట్? ఎవరిదీ? అని ఆలోచిస్తున్నారు. అది ఎవరో కాదు త్వరలోనే 'వారణాసి' తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తున్న స్టార్? హీరోయిన్? ప్రియాంక చోప్రా జోనస్?! బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు రాణిస్తున్న ప్రియాంకకు మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. తాజాగా సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇంటరాక్షన్‌లో పలు స్కిన్?కేర్?, హెల్త్? టిప్స్? షేర్ చేసింది ప్రియాంక. అందులో అందరినీ ఆశ్చర్యపరిచిన టిప్?.. ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడానికి పచ్చి వెల్లుల్లిను కాళ్లపై రుద్దుకోవడం. 'ది రా గార్లిక్ థింగ్ రియల్లీ హ్యాడ్ అ మోమెంట్, హహ్?' అని నవ్వుతూ చెప్పింది ప్రియాంక. డైట్, ఎక్సర్‌సైజ్, స్కిన్‌కేర్ తో ఇప్పటికీ గ్లోయింగ్? స్కిన్?తో ఫ్యాన్స్?ని కట్టిపడేస్తోంది.గ్లోబల్? స్టార్? ప్రియాంక మార్నింగ్? రొటీన్ పచ్చి అల్లం రసం.. అది ఆమె ఫేవరెట్ షాట్. పచ్చి అల్లం ముక్కని తురిమి, దాని రసాన్ని తీసి, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుందని చెప్పుకొచ్చింది ప్రియాంక. 'ఇది సోర్ థ్రోట్‌కు మంచి మెడిసిన్, ఇమ్యూన్ సిస్టమ్‌ను బూస్ట్ చేస్తుంది'అని చెప్పింది. ఇది కేవలం స్కిన్ కేర్? మాత్రమే కాదు, బ్లడ్ ప్యూరిఫికేషన్‌కి కూడా హెల్ప్ చేస్తుంది.

## నినాదం మార్కెట్

### మీ ముద్దుల కూతురు చేతికి
# రూ.72 లక్షలు..



### పోస్టాఫీస్‌లో ఈ సూపర్ స్కీమ్ గురించి తెలుసా..?..

తల్లిదండ్రులు తమ కూతురు భవిష్యత్తు సురక్షితంగా ఉండాలని, ఆమె చదువు లేదా వివాహం కోసం ఎవరిపైనా ఆర్థికంగా ఆధారపడాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని కలలు కంటారు.మన దేశంలో కూతురు భవిష్యత్తు కోసం ఎన్నో స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వ సుకన్య సమృద్ధి యోజన అత్యంత నమ్మదగిన, ఆకర్షణీయమైన పథకంగా మిగిలిపోయింది. పోస్టాఫీసు యొక్క ఈ చిన్న పొదుపు పథకం, ఇతర పథకాల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. ఈ 2025 త్రైమాసికానికి ఈ పథకం 8.2శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

**రూ.72 లక్షల నిధిని తయారు చేసే లెక్క**

మీరు మీ కూతురు కోసం భారీ నిధిని నిర్మించాలని చూస్తున్నట్లయితే.. క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి ద్వారా ఈ పథకం మీకు బెస్ట్ ఆప్షన్. మీరు గరిష్టంగా ప్రతి ఆర్థిక సంవత్సరం రూ. 1.50 లక్షలు చొప్పున (అంటే రోజుకు రూ.411) 15 ఏళ్లు నిరంతరం డిపాజిట్ చేస్తే.. మీ మొత్తం మూలధనం రూ. 22,50,000 అవుతుంది. ప్రస్తుత 8.2శాతం వడ్డీ రేటుతో లెక్కించినప్పుడు.. 21 ఏళ్ల తర్వాత ప మీకు దాదాపు రూ.49,32,119 వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా మీ మొత్తం మెచ్యూరిటీ సుమారు రూ.71,82,119 అవుతుంది.

**కాంపౌండింగ్ మాయాజాలం**

సుకన్య సమృద్ధి యోజన యొక్క అతిపెద్ద ఆకర్షణ దాని మెచ్యూరిటీ విధానం. మీరు 15 సంవత్సరాలు మాత్రమే డిపాజిట్ చేయాలి.. అయితే ఈ మీ చేతికి మాత్రం 21ఏళ్ల తర్వాత డబ్బు అందుతుంది. అంటే మీరు చివరి ఆరు సంవత్సరాలు ఒక్క రూపాయి కూడా డిపాజిట్ చేయనప్పటికీ, మీ డిపాజిట్లపై వడ్డీ లభిస్తూనే ఉంటుంది. ఈ చక్రవడ్డీ మాయాజాలం ద్వారా మీ కూతురు ఉన్నత విద్య లేదా వివాహ ఖర్చులను తీర్చడానికి బలమైన పునాది ఏర్పడుతుంది.

**ప్రభుత్వ హామీ - పన్ను మినహాయింపు**

బేటీ బచావో, బేటీ పఢావో ప్రచారం కింద ప్రారంభించిన ఈ పథకానికి దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తోంది. దేశంలో సుకన్య సమృద్ధి ఖాతాల సంఖ్య 40 మిలియన్లు దాటింది. ఇది ప్రభుత్వ పథకం కాబట్టి ఇది మార్కెట్ రిస్క్‌కు గురికాదు. ప్రభుత్వం వడ్డీ రేట్లను త్రైమాసికానికి ఒకసారి సమీక్షిస్తుంది. పన్ను ప్రయోజనం విషయానికి వస్తే ఈ పథకానికి మోడల్ వర్తిస్తుంది. దీని అర్థం డిపాజిట్ సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపుకు అర్హత పొందుతుంది. సంపాదించే వడ్డీ మొత్తం కూడా పూర్తిగా పన్ను రహితం.

**ఖాతా తెరవడానికి నియమాలు**

ఈ పథకాన్ని 10ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్ల పేరు మీద ఆమె తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు తెరవవచ్చు. మీరు కేవలం రూ.250తో ఖాతాను తెరిచి, మీ సౌలభ్యం మేరకు మొత్తాన్ని పెంచుకోవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరానికి కనీసం రూ.250 డిపాజిట్ తప్పనిసరి.

### పెళ్లి చేసుకుంటున్నా..
# పన్ను కట్టాల్సిందేనా?

జీవితంలో వివాహం అనేది ఒక పెద్ద ఘట్టం, ఇద్దరు వ్యక్తుల నూరేళ్ల జీవితం. ఇక వారి లైఫ్ చాలా ఆనందంగా గడిచిపోవాలి అని చాలా సంతోషంగా రెండు రోజుల పాటు, స్నేహితులు, బంధు మిత్రుల మధ్య ఘనంగా వివాహం జరుపుకుంటారు.ఇక పెళ్లి రోజు చాలా మంది విలువైన కానుకలు ఇస్తుంటారు. అయితే పరిమితికి మించి ఆదాయాలు, బహుమతులు వస్తూ ఉంటాయి. అయితే ఇలాంటి సమయంలో ఆదాయపు పన్ను కట్టాల్సిందేనా అనే డౌట్ చాలా మందిలో ఉంటుంది. మరి దాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. చాలా వరకు పెళ్లి బహుమతులపై పన్ను మినహాయింపు ఉంటుంది. కానీ 2025లో వివాహం చేసుకునే జంటలు తమ బహుమతులకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉంచుకోవాలి. అటువంటి సమయంలోనే మీరు పన్ను కట్టకుండా ఉండచ్చు, ఒక వేళ మీరు ఎలాంటి రుజువులు చూపించకుండా, వ్యక్తి బంధువు లేదా స్నేహితుల నుంచి 50.000 కంటే ఎక్కువ విలువైన బహుమతులు పొందినట్లు అయితే పన్ను విధించడం ఖాయం అంటున్నారు నిపుణులు.వివాహ బహుమతి పన్ను చట్టం ప్రకారం, దగ్గరి కుటుంబ సభ్యుల నుంచి వచ్చే బహుమతులకు మాత్రమే పన్ను మినహాయింపు ఉంటుంది. అందులో తల్లిదండ్రుల, అత్తమామలు, పిల్లలు, సోదరులు, సోదరీమణలు ఇలా వీరందరూ ఉంటారు. ఇక కొంత మంది వివాహానికి ముందే బహుమతులను అందజేస్తారు. అయితే దీనికి సంబంధించి కూడా సరైన పత్రాలు, ఫోటోలతో సహా రుజువు చేస్తే వీటికి కూడా పన్ను మినహాయింపు ఉంటుందంట. వివాహం అయిన 11 నెలల తర్వాత ఇచ్చే వివాహ బహుమతులకు కూడా పన్ను మినహాయింపు ఉంటుందంట.



అయితే అన్నింటికీ మినహాయింపు ఉన్నప్పటికీ, పన్ను కార్యాలయం దానిని గుడ్డిగా అంగీకరించదు, వివాహానికి సంబంధించిన రుజువులు, బహుమతికి సంబంధించిన రుజువులు, క్లెయిమ్ మినహాయింపు, వివాహ కార్డు, అతిథిల జాబితా, బ్యాంకు రికార్డులు, బహుమతుల సందేశాలు చూపించే ఫోటోలు, వీడియోలు తప్పనిసరి అంట. ఒక వేళా ఇలాంటి ఆధారాలు ఏవీ లేకుండా వివాహం సమయంలో చాలా విలువ చేసే బహుమతులు అందుకుంటే తప్పకుండా పన్ను కట్టాల్సిందేనంట. అంతే కాకుండా, బహుమతులు అందుకొని ,వాటిని మీరు విక్రయించినప్పుడు పన్ను నియమాలు మారుతాయంట.

### తల్లిదండ్రులకు అలర్ట్..
# మీ పిల్లలకు 18 ఏళ్లు నిండాయా.. ?

## ఈ పనులు తప్పనిసరి

పిల్లలకు 18 ఏళ్లు నిండగానే చట్టపరంగా మైనర్ దశ నుంచి మేజర్‌గా మారతారు. దీంతో వారు చట్టపరంగా ఆర్థికంగా, స్వతంత్రంగా అనేక సౌకర్యాలు, సదుపాయాలకు అర్హత సాధిస్తారు.అప్పటివరకు తల్లిదండ్రులపై ఆధారపడిన పిల్లలు.. సొంతంగా కొన్ని నిర్ణయాలు తీసునేందుకు సిద్ధమవుతారు. వీటి పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండి పిల్లలకు సహకరించాల్సిన అవసరముంది. 18 ఏళ్లు నిండగానే పిల్లలు ఏం చేయాలి.? తల్లిదండ్రులు ఎలాంటి చొరవ తీసుకోవాలి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**పాన్ కార్డ్, ఓటర్ కార్డ్**

18 ఏళ్లు నిండగానే పిల్లలు తప్పనిసరిగా పాన్ కార్డు తీసుకోవాలి. ఈ రోజుల్లో పాన్ కార్డు అనేది ప్రతీఒక్కరికీ అవసరమే. 18 ఏళ్లు నిండినవారు చట్టబద్ధంగా ఆర్థిక లావాదేవీలు చేయొచ్చు. దీని కోసం పాన్ కార్డు అనేది అవసరం కాబట్టి.. వెంటనే తీసుకోవాలి. దీంతో పాటు ఓటుకు అప్లై చేసుకుని కార్డు తీసుకోవాలి.

**బ్యాంక్ అకౌంట్‌లో మార్పులు**

18 ఏళ్ల నిండిన తర్వాత పిల్లలకు ప్రత్యేకంగా బ్యాంక్ అకౌంట్ ఉండాల్సిర అవసరముంది. పిల్లలు మైనర్‌గా ఉన్నప్పుడు తల్లిదండ్రులతో కలిపి జాయింట్ అకౌంట్ తీసుకుని ఉంటారు. దానిని వ్యక్తిగత సేవింగ్స్ ఖాతాగా మార్చాలి. అందులో కొంతమొత్తంలో ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తే వారి అసవరాలకు ఉపయోగపడతాయి.



**హెల్త్ ఇన్సూరెన్స్**

పిల్లలు మైనర్‌గా ఉన్నప్పుడు వారి పేరు మీద హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ వంటికి కొనుగోలు చేయడానికి కుదరదు. దీంతో వారు మేజర్ అయ్యాక వారి పేరుపై హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మంచిది. వారి ఆరోగ్యానికి మీరు భరోసా కల్పించినవారు అవుతారు

**మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి**

18 ఏళ్లు నిండాక వారికి పెట్టుబడి పెట్టడం నేర్పించండి. మీ పేరుపై ఉన్న షేర్లను వారికి బదిలీ చేయండి. లేకపోతే రిస్క్ తక్కువ ఉండే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం వారికి దగ్గర ఉండి చూపించండి. దీని వల్ల వారికి సేవింగ్స్, ఆర్థిక విషయాలపై చిన్న వయస్సుల్లోనే అవగాహన ఏర్పడుతుంది.

### 7 రకాల మ్యూచువల్ ఫండ్స్..
# దేనిలో పెట్టుబడి పెట్టాలి?




మ్యూచువల్ ఫండ్స్ అనేది సాధారణ పెట్టుబడిదారులకు సులభమైన, అనుకూలమైన పెట్టుబడి వేదిక. పెట్టుబడిలో ఎక్కువ రిస్క్ ఉండదు. మ్యూచువల్ ఫండ్స్ వివిధ మార్కెట్లలో వేర్వేరు పెట్టుబడిదారుల నుండి డబ్బును పెట్టుబడి పెడతాయి.భారతదేశంలో ఇప్పుడు 45 కంటే ఎక్కువ మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఉన్నాయి. వాటి ద్వారా నిర్వహించబడే మ్యూచువల్ ఫండ్ పథకాల సంఖ్య 2,500 కంటే ఎక్కువ. ఈ ఫండ్లలో మీరు దేనిలో పెట్టుబడి పెట్టాలి? ఇది తెలుసుకునే ముందు, మ్యూచువల్ ఫండ్స్‌లో ఎన్ని రకాల ఫండ్‌లు ఉన్నాయి? వాటి రిస్క్, రాబడి సామర్థ్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**భారతదేశంలో ఏడు రకాల మ్యూచువల్ ఫండ్లు:**

1. లార్జ్ క్యాప్ ఫండ్స్
2. మిడ్-క్యాప్ ఫండ్స్
3. స్మాల్ క్యాప్ ఫండ్స్
4. ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్లు
5. కన్జర్వేటివ్ హైబ్రిడ్ ఫండ్స్
6. అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్స్
7. డెట్ ఫండ్స్

లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ అంటే ఏమిటి?

క్యాప్ అంటే మూలధనం. స్టాక్ మార్కెట్లో అత్యధిక విలువ కలిగిన షేర్లు కలిగిన కంపెనీలను లార్జ్ క్యాప్ అంటారు. మొత్తం షేర్ క్యాపిటల్ రూ. 20,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంటే, అటువంటి షేర్లను లార్జ్ క్యాప్ షేర్లుగా పరిగణిస్తారు. అటువంటి షేర్లలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్లను లార్జ్ క్యాప్ ఫండ్స్ అంటారు. 5,000 కోట్ల కంటే తక్కువ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న కంపెనీని స్మాల్ క్యాప్ కంపెనీగా పరిగణిస్తారు. మిడ్ క్యాప్ కంపెనీలు లార్జ్ క్యాప్, స్మాల్ క్యాప్ మధ్య ఉంటాయి. ఇక్కడ లార్జ్-క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల పెద్దగా రిస్క్ ఉండదు. మిడ్-క్యాప్ కంపెనీలను భవిష్యత్ స్టార్‌లుగా పరిగణిస్తారు. కొంచెం ఎక్కువ రిస్క్ ఉంటుంది. అవి ఎక్కువ రాబడిని ఇవ్వగలవు. అయితే స్మాల్-క్యాప్ స్టాక్‌లు చాలా రిస్క్ కలిగి ఉంటాయి. కానీ అత్యధిక రాబడిని ఇవ్వగలవు. మీరు దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు స్మాల్-క్యాప్ లేదా మిడ్-క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు.

ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్లను నిర్వాహకులు వారి అభీష్టానుసారం నిర్వహిస్తారు. ఈ ఫండ్లు మార్కెట్ ట్రెండ్ ప్రకారం స్టాక్‌లను ఎంచుకుంటాయి. మీకు ఫండ్ మేనేజర్లపై నమ్మకం ఉంటే, ఫ్లెక్సీ-క్యాప్ లేదా మల్టీ-క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం వల్ల అధిక రాబడి లభించే అవకాశం ఉంటుంది. డెట్ ఫండ్స్ ప్రభుత్వ బాండ్లు, కార్పొరేట్ బాండ్లు మొదలైన స్థిర ఆదాయ సెక్యూరిటీలలో పెట్టుబడి పెడతాయి. మీరు స్థిర డిపాజిట్ల కంటే కొంచెం ఎక్కువ రాబడిని ఆశించవచ్చు. హైబ్రిడ్ ఫండ్లు ఈక్విటీ, డెట్ రెండింటిలోనూ పెట్టుబడి పెడతాయి. డెట్ ఫండ్స్ కంటే కొంచెం ఎక్కువ రాబడిని ఇస్తాయి.

దేనిలో పెట్టుబడి పెట్టాలి?

మీరు స్వల్పకాలిక పెట్టుబడి పెడితే హైబ్రిడ్ ఫండ్స్ లేదా డెట్ ఫండ్స్ ఎంచుకోవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడికి మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ అనుకూలంగా ఉంటాయి. రిస్క్ ఎదుర్కోవడం కష్టంగా అనిపిస్తే, మీరు ఫ్లెక్సీ క్యాప్ లేదా మల్టీ క్యాప్ ఫండ్స్ ఎంచుకోవచ్చు.

# చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే యాదయ్య



**వికారాబాద్, నవంబర్ 21(నినాదం):** చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య శుక్రవారం జిల్లా పరిధి లోని నవాబుపేట మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ 8,20, లక్షలు విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదే విధంగా బస్సు ప్రమాదం లో గాయపడిన తిమ్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన భాదితుడు గంగ్యాడ దయాకర్ కు ప్రభుత్వం అంధించిన రెండు లక్షల రూపాయల చెక్కును కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి, పిఏసిఎస్ చర్మన్లు గీతాసింగ్, పోలీస్ రాంరెడ్డి, తహసీల్దార్ బుచ్చయ్య, నాయకుడు ఇక్బాల్, ఏ ఎం సి డైరెకర్లు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధియే నా ప్రధాన ధ్యేయం

**మాజీ కార్పొరేటర్ పల్లపు రవి**



**జవహర్ నగర్, నవంబర్ 21 (నినాదం):** డివిజన్ అభివృద్ధియే నా ప్రధాన ధ్యేయమని డివిజన్ లోని ప్రజల సంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరవ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లపు రవి పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ బిజెపి నగర్ లో వర్షాకాలంలోని అకాల వర్షాలకు రోడ్లు దెబ్బతిని గుంతల మయం కావడంతో స్థానిక ప్రజలు రోడ్ల సమస్య గురించి మాజీ కార్పొరేటర్ పల్లపు రవి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన గుంతలను బాగు చేయించాడు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో బి జె ఆర్ నగర్ అభివృద్ధి చెందుతున్న డివిజన్లలో ఒక డివిజన్ అని ఈ డివిజన్ మిగతా అన్ని డివిజన్ల కంటే అభివృద్ధిలో ముందు వరుసలోకి తీసుకెళ్తానన్నారు. డివిజన్ అభివృద్ధియే ప్రధాన ధ్యేయమని డివిజన్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు జంగిటి రమేష్, విలాసాగర్ రవి, చంద్రమౌళి చారి, రాజు, వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు**



**కొడంగల్, నవంబర్, 21(నినాదం):** మెడికల్ కాలేజీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాల నిర్మాణాలను శంకుస్థాపన చేసినచోట నుండి హకీంపేట్, పోలేపల్లికి తరలించడం సరికాదని, యథాస్థానంలో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కెడిపి జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థి,ప్రజాసంఘాల నాయకుల చేత వాల్ పోస్టర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు,కేడీపి జేఏసీ కో కన్వీనర్స్ గంటి సురేష్ కుమార్,ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో విద్యా,వైద్య, భవనాలతో పాటు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని, శంకుస్థాపన చేసి పనులు కొనసాగించి, మధ్యలో ఆపేసి మారుమూల ప్రాంతాలకు తరలించడం సరికాదన్నారు.అన్ని రకాల రవాణా, వ్యాపార,సదుపాయాలు కలిగిన నియోజక వర్గ కేంద్రంలో మెడికల్ కాలేజీ,గురుకుల భవనాలు,సైనిక్ పాఠశాలలు వంటివి నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి హకింపేట్, పోలేపల్లికి తరలించిన మెడికల్ కాలేజీ, గురుకుల భవన నిర్మాణాలను కొడంగల్ పట్టణ కేంద్రంలో నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నిఖిల్,బస్వరాజ్, వెంకటేష్,విద్యార్థి సంఘాల నాయకులతో పాటు ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిం చాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జిహెచ్ ఎంసి కమిషనర్ ను కోరారు. శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జిహెచ్ ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవల సిన పలు అభివృద్ధి పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న హెచ్ - సిటీ ప్రాజెక్ట్స్ పనులు, ఎస్ ఎన్ డి పి విభాగంలో జరుగుతున్న నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని తెలియచేసారు. కాలనీలలో విధి దీపాల నిర్వహణ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే విధి దీపాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలన్నారు. దీనిపై కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సానుకూలంగా స్పందించడం జరిగినది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలియచేసారు. అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలియజేసారు.


# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**హైదరాబాద్, నవంబర్ 21 (నినాదం) :** రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్కు చేరుకున్నారు. ఆమెకు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్ తదితరులు ఉన్నారు.

# నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అభివృద్ధికి తారకమంత్రం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం)** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీలో సుమారు 42.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న ఎనిమిది సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అభివృద్ధికి తారక మంత్రమని, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిర్డీ హిల్స్ అధ్యక్షులు బండ మహేందర్, జనరల్ సెక్రటరీ దినేష్ , కోశాధికారి కె.వినోద్ యాదవ్, శోభా నాయక్ , శైలజ ,సురేందర్ రావు, నగేష్, మేకల రమేష్ , రవి, అనిల్, రాజు,ప్రభాకర్ ,విష్ణు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపులు గౌడ్, శశిధర్ ముదిరాజ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, ఆజం, బ్రహ్మానంద చారి, బీఎస్ఆర్ నాని, మెట్ల శ్రీను, విఠల్ , నాగరాజు, ముంతాజ్, గిరి, మనోజ్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, హనుమంతు, సాయిలు యాదవ్, బీరప్ప యాదవ్, పండరి, సంతోష్ యాదవ్, బీరప్ప యాదవ్, పండరి యాదవ్, హనుమంత్ యాదవ్, క్రిష్ణ, శ్రవణ్, నాగేందర్ యాదవ్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, నవంబర్ 21 (నినాదం):** ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ మహిళా పిజి హాస్టల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా నిర్వహకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్, ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్, చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు నేమూరి మహేష్ గౌడ్, రహీం హాస్టల్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఎస్పీ బదిలీ





**వికారాబాద్, నవంబర్ 21(నినాదం ):** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి ఐ పి ఎస్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో స్నేహమిశ్రా ఐ పి ఎస్ జిల్లా ఎస్పీ గా భాధ్యతలు తీసుకొనున్నారు. ఇక్కడ జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహించిన నారాయణరెడ్డి ఐ పి ఎస్ ను డిప్యూటీ కమిషనర్ గా మహేశ్వరం జోన్ కు బదిలీ అయ్యారు. డిప్యూటీ కమిషనర్ గా హైదరాబాద్ సౌత్ జోన్ లో విధులు నిర్వహించిన స్నేహమిశ్రా ఐపీఎస్ ను వికారాబాద్ జిల్లా ఎస్పీగా భాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రజలకు పోలీసు అధికారులు సదా అందుబాటులో ఉండాలి

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



**వికారాబాద్, నవంబర్ 21(నినాదం ):** పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని వికారాబాద్ ఎస్పీ కె. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర ముఖ్య అధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సమావేశం ప్రారంభంలో, ఎస్పీ జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన కేసులను వెంటనే ముగించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, సామాన్యులకు న్యాయం అందించడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ వేగంగా పూర్తి కావాలని ఎస్పీ తెలిపినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాక, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా హైవేలపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, దర్యాప్తును వేగవంతం చేయాలని, వారికి తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అందరూ ప్రజలకు పోలీస్ సేవలు అందుబాటులో ఉండేలా, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ప్రతి కేసు దర్యాప్తులో శిక్షా శాతం కన్విక్షన్ రేటు పెరిగే విధంగా పకడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరాలు, నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.

# సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సీఎం సహకారం తో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి**

**ఇళ్ళు లేని అర్హయులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు**

**పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**మహేశ్వరం, నవంబరు 21 (నినాదం):** పేదల సొంతింటి కలను నేరవే ర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని టీ పీ సీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా రంజక పాలనను ప్రజలు స్వాగతించారని ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ప్రజా పాలన లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన పెర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో రేవంత్ రెడ్డి సహకారం తో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని గత ప్రభుత్వం పదేళ్ల నుండి ఒక్క ఒక్క ఇల్లు ఇచ్చిన పాపానా పోలేదని అర్హులైన వారికీ అందరి ఎమ్మెల్యే శారథ్యం లో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేవస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు కడ్తాల మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో ఉడుతల నీలా మల్లేష్ దంపతులు ఇంది రమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్ర మంలో ము ఖ్య అతిథి గా అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డి సీ సీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బిక్య నాయక్ , పంచా యతీ కార్యదర్శి జంగయ్య గారు జిల్లా నాయ కులు జాటోవత్ జవహర్ లాల్ నాయక్ , రంగారెడ్డి జిల్లా కో -కో ఆర్డినేటర్ విష్ణు , అయోధ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సయ్య ద్ జలాలుద్దీన్ , ఇందిరమ్మ కమిటీ మెంబర్ పట్నం శివ రాజు , యూత్ కాంగ్రెస్ నాయ కులు తుల్సి రాం నాయక్ , మల్లేష్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జాల నుంచి స్వాధీనం చేసుకోవాలి : ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నినాదం):** దుండిగల్ మున్సిపల్ మల్లంపేట సర్వేనెంబర్ 170/1 నందు రెండు ప్రాంతాలొ ప్రభుత్వ భూములు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు చేసి ప్రజలకు అమ్మకం చేస్తున్న కొందరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. బాచుపల్లి వైపు 22 ఎకరాలు ఆక్రమణ ,అక్రమ నిర్మాణాలు కూల్చివేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజు తండ్రి పేరు పై 166/23 బౌరంపేట గెస్ట్ హౌస్ నందు ప్రభుత్వానికీ చెందిన ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వో కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 170 మల్లంపేట్ నందు గత ఎమ్మార్వో మతిన్ వచ్చిన నుండి జాకీర్ అనే వ్యక్తి దాదాపూ 18 ఎకరాలు ఆక్రమించుకొని ప్లాట్లుగా చేసి ప్రజలకు అమ్మడమే కాకుండా, అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్స్ మంజూరు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే నెంబర్లు(170/1) బాచుపల్లి బౌండరీ ఆనుకొని 22 ఎకరాలు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. బౌరంపేట సర్వే నెంబర్ 166/23 నందు 3.05 ఎకరాల ఎక్స్ సర్వీస్ మెన్ భూమి నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు తన తండ్రి పేరున నిబంధనలకు విరుద్ధంగా (10574/2014) రిజిస్ట్రేషన్ చేసుకోవడం కాకుండా, జీవో నెంబర్ 307/2013 విరుద్ధంగా అప్పటి బి ఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీకి అనుకూలంగా పనిచేసిందన్నారు. 2023లో ఎన్ఓసికి అప్లై చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ఓసి ఎలా మంజూరు చేశారని దానిపై విచారణ జరపాలని, అనుమతులు లేకుండా గెస్ట్ హౌస్ నిర్మాణం ఇలా చేశారని ప్రశ్నించారు. గెస్ట్ హౌస్ నందు మూడు ఎకరాల కన్నా అదనంగా మరొక ఎకరం ఆక్రమణపై తక్షణమే సర్వే చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ఈ ప్రజా ప్రతినిధి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదోడి సొంతింటి కల, ఇందిరమ్మ ఇళ్లతో సహకారం

**సజ్జన్ పల్లీలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన భీమ్ భరత్**



**చేవెళ్ల నవంబర్ 21 (నినాదం):** పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతొ సహకారం అవుతుందని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పమేన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామ అనుబంధ గ్రామం అయిన సజ్జన్ పల్లీ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రం ఇచ్చి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్సీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు .ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న ,మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య గారు, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి గారు, బొక్క బాలకృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ పద్మారావు నరేందర్ భాస్కర్ రాములు తోల్కట్ట మాజీ సర్పంచ్ సత్యనారాయణ, జయ రామ్ రెడ్డి గారు సుధాకర్ గౌడ్, మీనాజ్ మాజీ ఎంపీ గణేష్ కరణ్ కుమార్ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కు అందజేత : చామకూర మల్లారెడ్డి



**కీసర, నంబర్ 21, (నినాదం) :** కీసర మండలం, గోధుమకుంట గ్రామం ఎలిఫెంట్ కాలనీకి చెందిన చిట్టి రమణ భర్త పెద్ది రామారెడ్డి వైద్య నిమిత్తం అయిన ఖర్చులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన 18,000 రూపాయల చెక్కును లబ్దిదారులకు అందజేసిన మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి, ఈ కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ అకిటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్య పట్నం నరేందర్ రెడ్డి, గురునాథ్ రెడ్డి

**కొడంగల్, నవంబర్, 21(నినాదం) :** బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి ల నూతన గృహప్రవేశానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఆర్. గురునాథ్ రెడ్డి లు హాజరై వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి ల కుటుంబ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో బిఆర్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి,నాయకులు మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శేరి నారాయణ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, కోట్ల మైపాల్,సురేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి సాగుపై ఫీల్డ్ మేళా



**జమ్మికుంట, నవంబర్ 21 (నినాదం) :** గ్రామ నవనిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం వారి నేతృత్వంలో అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా శుక్రవారం ఇల్లందకుంట మండలం లోని శ్రీరాముల పల్లి వాగొడ్డు రామన్న పల్లె గ్రామం లో ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి పంట పై ఫీల్డ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ ,మాట్లాడుతూ వివిధ పంటలలో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గూర్చి వివరిస్తూ, ఇదివరకు ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల అనుభవాలను మిగతా రైతులకు తెలియజేస్తూ ప్రకృతిలో సహజసిద్ధంగా దొరికే వనరులతో కషాయాలు తయారు చేసుకోవాలని లేనియెడల స్థానికంగా గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి బయో రీసోర్స్ సెంటర్ ల వద్ద కషాయాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు సూచించారు. అదేవిధంగా రానున్న రోజుల్లో అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని భూమిని అదేవిధంగా రైతన్నల ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా రైతు పెద్దలు అందరూ ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన గుత్తికొండ రవి కుమార్ వరి క్షేత్రంలో రైతులు అందరితో కలిసి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ బయో రీసోర్స్ సెంటర్ ఇంచార్జ్ మురళీధర్ 80 మంది రైతు పెద్దలు మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ ఫెసిలిటేటర్ బండి మమత, బొమ్మిడిని అజయ్ మునిగాల కిరణ్ తాళ్ల విద్య ఎద్ద రమేష్ తాటి కంటి శ్రీనివాస్, రాము శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్‌కు దరఖాస్తు ఇస్తే.. చెత్తబుట్ట దాఖలే..!



**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 21 (నినాదం):** జగిత్యాల పట్టణంలో అవసరం లేని చోట వేసే రోడ్లను కట్టలేసిన డ్రైనేజీ వద్దన్నపెట్టి అవసరం లేని చోట కొత్తగా నిర్మించిన డ్రైనేజ్ కూలగొట్టి అభివృద్ధి అంటూ మళ్లీ కట్టడం ఎంతవరకు సమంజసం అని జగిత్యాల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హనుమాన్ల జయశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జయశ్రీ కొత్తగా నిర్మించిన డ్రైనేజ్ పూల కొట్టి కట్టడం పై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ముఖ్య కూడలి తదితర. టవర్ చౌరస్తా చౌరస్తా ప్రతినిత్యం వందలది వాహనాలతో బిజీగా ఉంటుంది. ఈ రోడ్డు చాలా అధ్వాన్నంగా తయారై వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు డ్రైన్లు కట్టాల్సిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజాగా కాంట్రాక్టర్లు అవసరం లేని చోట కొత్తగా నిర్మించిన డ్రైనేజ్ కూలగొట్టి కడుతున్నారని కలెక్టర్కు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టిస్తుంది. అభివృద్ధి చేస్తున్నానని ప్రజలను మోసం చేస్తూ అవసరం లేని చోట సీసీ రోడ్లు డ్రైనేజీలు కడుతూ పబ్లిక్ సొమ్మును బిల్లుల రూపంలో అడ్డగా అడ్డగోలుగా దోచకుంటున్నారని జయశ్రీ ఆవేదన వ్యక్తం చేసింది. గత 5 నెలల క్రితం కలెక్టర్ కు దరఖాస్తు ఇచ్చిన ఫలితం శూన్యం అన్నారు. మున్సిపాలిటీ కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టుతున్న అసలు అత్యవసరమైన రోడ్లను, డ్రైనేజ్ లను వదిలేసి రోడ్లు మంచిగా ఉన్నచోటా లో తిరిగి రోడ్లు వేయడం, మంచిగా ఉన్న డ్రైన్ లను కూలగొట్టి డ్రైన్ కట్టడం అభివృద్ధి ఎలా అవుతుంది ... ఎక్కడైతే అత్యవసరమైన రోడ్లు ఉన్న వాటిని మాత్రం పట్టించుకుంటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అ. "రోడ్డే పాలు" ప్రక్క సందులో కూడ కొన్ని వేల మంది నడుస్తున్నారు. ఎన్నో సార్లు అక్కడ ఉన్న దుకాణ యజమానులు దరఖాస్తులు ఇచ్చారు, నాట్లు కూడా వేసి నిరసన తెలిపారు. గతంలో ఈ రోడ్డు గురించి కూడ మీకు మొలాగైతే ఇచ్చిన దరఖాస్తు వచ్చిన ఎటువంటి చర్య లేక పోవడంతో తిరిగి దరఖాస్తు ఇస్తున్నామన్నారు .ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ప్రజలకు అత్యవసరమైన ఈ రోడ్లకు రోడ్లు. మాత్రమే వేయాలని రోడ్లు వద్దని తెలియ చేస్తూ వెనువెంటనే ఈ మూడు రోడ్లకు అంచనాలు వేయించి టెండర్ పిలిచి రోడ్లు తొందరగా పూర్తయే విధంగా కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్‌మాల్ పై విజిలెన్స్ విచారణ జరిపించాలి

**పాలకవర్గం లేక బల్దియాలో పెచ్చరిల్లిన అవినీతి**

**ప్రత్యేక అధికారిగా కలెక్టర్ ఉన్నా నిధులు పక్కదారి పట్టడం ఏంటి**

**మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్లపు రమేశ్ డిమాండ్**



**కరీంనగర్, నవంబర్ 21(నినాదం):** నగరపాలక సంస్థలో పాలకవర్గం లేక, ప్రత్యేక అధికారుల పాలనలో నూ అవినీతి హెచ్చరిల్లిపోతుందని మాజీ డిప్యూటీ మేయర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేష్ ఆరోపించారు. శుక్రవారం మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకట నలో రమేష్ ఈ విధంగా పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ద్వారా విడుదల చేసిన 30 లక్షల నిధులు, బల్దియాకు ప్రత్యే క అధికారినిగా ఉన్నా కలెక్టర్ హయాంలో గోల్మాల్ కావడం ఏమిటని ప్రశ్నించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసినప్పటి నుండి, ఇప్పటివరకు వచ్చిన నిధులపై వాటిని ఖర్చు చేసిన అం శాలపై విజిలెన్స్ విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ వాల్పెయింటింగ్లు వేయ కుండా, హోర్డింగ్స్ ఏర్పాటు చేయకుండా, ఎలాంటి ప్రోగ్రామ్స్ చేయకుండా, కొంతమంది బల్ది యా అధికారులు, ఉన్నతాధికారుల ను చేతుల్లో పెట్టుకొని రూ.30 లక్షల అవినీతి బాగోతానికి తెరలే పారని విమర్శించారు. దేశవ్యాప్తం గా పట్టణాలు, నగరాల్లో కేంద్ర ప్రభు త్వం స్వచ్ఛసర్వేక్షణ్ అమలులో ఇలాంటి అవినీతి అధి కారుల పనితీరుతో కరీంనగర్ ర్యాంక్ పడిపోయిందన్నారు. నగ రంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించక పోయినా, ఈ సంవత్సరం నగరం లో స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవం తానికి వాల్పెయింటింగ్స్, హోర్డింగ్స్ ద్వారా ప్రచారం కల్పించిన ట్లుగా పెద్ద ఎత్తున బిల్లు తీసుకో వడం చూసుకుంటే అవినీతి ఏ మేరకు కార్పొరేషన్ లో పెరిగిపో యిందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ ఏడాది ఒక కార్యక్రమాన్ని మినహాయిస్తే ఎన్ని కార్యక్రమాలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. వాల్పెయింటింగ్, హోర్డింగ్స్ ద్వారా ప్రచారంతో పాటు, కార్యక్రమాల నిర్వహణ పేరిట నగరపాలకసంస్థలో రూ.30 లక్ష లు బిల్లు చేయడం అధికారుల అవినీతికి పరాకాష్టగా మారింద న్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ స్పందించి స్వచ్ఛ స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్ మాల్ పై విచారణ అధికారిని నియమించి లోతుగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి కి పాల్పడిన అధికారిని గుర్తించి సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆందోళన కార్యక్ర మాలు చేపడుతుందని హెచ్చరిం చారు.

## పోషణ, ఆరోగ్యంపై శుక్రవారం సభలో అవగాహన

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, నవంబర్ 21(నినాదం):** శుక్రవారం సభలో పాల్గొని మహి ళలు తమ ఆరోగ్యం పిల్లల పోషణ పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మం డలం గోపాల్ పూర్ అంగన్వాడి కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం సభ జరిగింది. ఈ కార్య క్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, శు క్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతోం దని అన్నా రు. సృజనాత్మకతతో అంగన్వాడి టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న విభిన్న కార్యక్రమాల తో మంచి ఫలితాలు వస్తున్నా యని, తల్లిదండ్రులు ఉపాధ్యాయు ల సమావేశానికి కచ్చితంగా హాజరు కావాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచి తంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిష నర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ఉచిత పరీక్షలు చేయించుకున్న అనేకమందిలో రోగ నిర్ధారణ ముందుగా గుర్తిం చారని, తద్వారా ఉచిత వైద్య సేవలు పొంది కోలుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షే మ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెండ్

**జమ్మికుంట, నవంబర్ 20 (నినాదం):** హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల తోపాటు మండలంలోని చెల్పూరు పాఠశాలలో పనిచేసే ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, ఇదే పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధించే సమ్మయ్యతో పాటు, హుజురాబాద్ మండలం చెల్పూర్ పాఠ శాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేసే ఐలయ్యలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు. వీరిలో ప్రవీణ్ కుమార్, సమ్మయ్య మద్యం సేవించి పాఠశాలకు హాజరైనట్లు ఆరోపణలు ఐలయ్య అనే టీచర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం, పాఠశాల కార్యక్రమాలలో సహకరించకపోవడం, విద్యార్థులను డిస్కరేజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్న జిల్లా విద్యాధికారి. ఈ ముగ్గురు ఉపాధ్యాయులు తమ ప్రవర్తన మార్చుకోకుండా పదే పదే ఇవే చర్యలకు పాల్పడటంతో కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

### జాతీయ గీతాలపనకు
## మా గ్రామం ఆదర్శం..!



**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 21 (నినాదం):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిత్య జాతీయ గీతాలపన కార్యక్రమం ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ప్రతిరోజూ ఉదయం గ్రామస్తులు కలిసి జాతీయ గీతం ఆలపించడం ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ, సమైక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఈ కార్యక్రమం ఇప్పుడు మొత్తం రాష్ట్రానికి స్ఫూర్తి మారుతోంది. మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ కట్లకుంట గ్రామం ప్రతిరోజూ జాతీయ గీతాన్ని ఆలపించడం దేశానికి ఆదర్శం. ఇలాంటి కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరించాలి. ప్రశాంత్ రెడ్డి గారు ప్రారంభించిన ఈ ఉద్యమం ఎంతో గొప్పది. నన్ను ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు గ్రామస్తులకు నా హృదయపూర్వక ధన్యవాదాలన్నారు. నేను ఎక్కడ డ్యూటీలో ఉన్నా, ప్రతి సంవత్సరం ఈ జాతీయ గీతాలపన కార్యక్రమానికి తప్పకుండా వస్తాను" అని తెలిపారు. ప్రశాంత్ రెడ్డి వారి స్ఫూర్తితో ఎనిమి దేళ్లుగా క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. జాతీయ గీతం పాడడం ద్వారా పిల్లల్లో దేశభక్తి పెంపొం దుతోందని, గ్రామస్తుల్లో ఐక్యత బలపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం కట్లకుంటకే కాదు, తెలంగాణ రాష్ట్రానికి, దేశవ్యాప్తంగా గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంపై ప్రశంసలు కురిపిస్తూ, దీన్ని ఒక మహత్తర సామాజిక మార్పు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

## క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన యూత్ కాంగ్రెస్ నేత




**జమ్మికుంట, నవంబర్ 21 (నినాదం):** క్రీడల పై ఉత్సాహంతో ఉన్న క్రీడాకారులకు వాలీబాల్ నెట్టు తో పాటు జెర్సీలు అందించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో రాణించాలని వారికి తన వంతు మద్దతుగా స్పోర్ట్స్ డ్రెస్ తో పాటు క్రీడా సామాగ్రి అందించడం జరిగిందని తెలిపారు. నేటి యువత ముఖ్యంగా సెల్ ఫోన్ లకు దగ్గరగా మైదానానికి దూరంగా ఉంటున్నారని ఇది మంచి పరిణామం కాదని కచ్చితంగా యువకులు మైదానంలో క్రీడలు వాడుతూ శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని సెల్ఫోన్ వాడటం వల్ల అనారోగ్య సమస్యలకు గురవుతారని తెలిపారు. పిల్లలకు క్రీడలపై మక్కువ పెరిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వీలైనంత వరకు సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు శనిగరం అభిలాష్ చిలుముల జితేందర్ కొత్తూరు సంతోష్ శనిగరపు అభిరామ్ అంతడుపుల సందీప్ అనుపమ రామ్ చరణ్ శనిగరపు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**ఎల్ఎండి జలాశయంలో చేప పిల్లల విడుదల**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 21 (నినాదం):** అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో లోయర్ మానేరు జలాశయంలో 100% రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్ర మం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జలాశయం లో చేప పిల్లలు విడుదల చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువులు, కుంటలు జలాశయాల్లో విడుదల చేస్తున్నా మని అన్నారు. 80 నుండి 100 ఎంఎం సైజు గల ఈ చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా సుమారు 2500 మంది మత్స్యకా రులు ప్రత్యక్షంగా, 1300 మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతార ని తెలిపారు. ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నా మని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బం దులు ఎదురైనా ప్రభుత్వం కుల వృత్తులను ఆదరిస్తూనే ఉందని తెలిపారు. గత ప్రభుత్వం హయాం లో మత్స్యశాఖ కాంట్రాక్టర్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసేలా కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణా నికి నిధులు మంజూరయ్యేలా ప్ర యత్నిస్తామని తెలిపారు. అనంత రం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. జిల్లాలో మొట్టమొ దటగా మహిళా మత్స్యకార్మిక సహకార సంఘం ఏర్పాటు చేసినం దున వారికి రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు. మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల రవీందర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, మత్స్య కార్మిక సహకార సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి
## ఆర్చరీ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 21( నినాదం)** ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తం గా చాలా క్రేజ్ ఉన్నదని మరియు వినో దాత్మక క్రీడగా గుర్తించబడిందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినం దన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, ఆర్చరీ పోటీలు చాలా విశిష్టమైనవని ప్రధానంగా ఏకాగ్రతను పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని తెలుపుతూ ఈ క్రీడ ద్వారా విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడ నియంత్రణకు ప్రత్యేకమైన కమిటీ ఉన్నదని ఈ కమిటీ ద్వారా పలు ఆర్చరీ క్రీడా వ్యవహారాలను కొనసాగించడం జరుగుతుందని పోటీలను నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేస్తూ విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనడానికి ఆసక్తిని పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ క్రమంలో ఈ నెలలో మహబూబ్నగర్ లోని నెల్లికుదురులో నిర్వహింపబడిన ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 19 బాలికల ఆర్చరీ పోటీలలో కళాశాలకు చెందినటువంటి వందన అత్యుత్తమ ప్రదర్శన కనబరచి ప్రతిష్టాత్మకంగా వచ్చేనెల డిసెంబర్ మూడోవవారంలో మణిపూర్ లో నిర్వహించబోయేటువంటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయమని అభినందిస్తూ విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయ స్థాయిలోనూ కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు.

## అభివృద్ధి పనులపై ఆసక్తి చూపని ప్రభుత్వం

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జీవీ రామకృష్ణ రావు**

**కరీంనగర్, నవంబర్ 21(నినాదం):** మనకొండూరు నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో శుక్రవారం రోజున రహదారుల దయనీయ పరిస్థితులపై ప్రజలు, పార్టీ నాయకులు భారీస్థాయిలో ధర్నా నిర్వహించారు. గ్రామాలు, మండలాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో పరిరామం, బస్సులు, అత్యవసర సేవలు కూడా తీవ్ర ఇబ్బందు లు పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా, రహదారి అభివృద్ధిపై కనీస శ్రద్ధ పెట్టకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మాటలు మాత్రమే అయ్యాయని, ప్రజలకు ఉపయోగపడే పనులపై ప్రభుత్వానికి ఆసక్తి లేదని నాయకులు తీవ్రంగా విమర్శించారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జీవీ రామకృష్ణ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, రహదారుల దుస్థితి వల్ల విద్యార్థులు, రైతులు, రోజువారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఈ సమస్యలు కనిపించడం లేదా? వెంటనే నిధులు కేటాయించి రహదారులను పునరుద్ధరించాలి ప్రజలకు అన్యాయం జరగనివ్వం అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షులు శేకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పులకేశి లాగా మారిన కేటీఆర్




**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం):** జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కేటీఆర్ కు మైండ్ దొబ్బి పులకేసి లెక్క మాట్లాడు తున్నాడని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంక ట్ అన్నారు. హైదరాబాదులో గాంధీభ వన్లో ఏర్పాటుచేసిన మీడి యా సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే పై విచారణ చేయాలంటే గవ ర్నర్ అనుమతి తప్పకుండా తీసుకోవా లని, ఐఏఎస్ అధికారులను విచారించా లంటే డి ఓ పి టి నుండి అనుమతులు తీసుకున్న తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం చట్ట పరంగా ముందుకు పోతుందని పేర్కొ న్నారు. కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తే ఆ ఆరోపణలకు సమాధానం కాదని, విషయాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఊర్కనేది లేదని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కారు బుల్డోజర్కు మధ్య పోటీ అని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రజల తీర్పుతో కారును బండకేసి కొట్టిన కేటీఆర్ ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తా రు. ఫార్ములా ఈ రేస్ విషయంలో మాట్లాడమని చెప్తే లైవ్ డిటెక్టర్ పరీక్షలని మాట్లాడుతూ ఆరోపణలు చేస్తున్నావని ఆరోపణలు నిజం కావని ప్రెస్ మీట్ పెట్టి క్లారిటీ ఇవ్వాలని సూచించారు. మంత్రిగా ఉన్నప్పుడు నేను చెప్తేనే అధికారులు చేశారని ఒప్పుకోవాలి తప్ప ఏసీబీ విచారణలో ఒక మాట బయట ఒక మాట మాట్లాడితే ప్రజలంతా ప్రతిదీ గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. కవిత చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కేటీఆర్ హరీష్ రావులపైన ఉందన్నారు. కేటీఆర్ తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో డిపాజిట్ కూడా గల్లంతవుతుందని ఇదే పరిస్థితి కొనసాగితే అమెరికాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రెండేళ్ల ప్రజాపాలనపై అసెంబ్లీలో చర్చకు ప్రతిపక్షనేత కేసీఆర్ను తీసుకొని కేటీఆర్ రావాలని పదేళ్ల మీ హయాంలో జరిగిన అభివృద్ధి రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని హితువు పలికారు.

### పారమిత విద్యా సంస్థల చైర్మన్‌కు
## లైఫ్ టైమ్ ఎడ్యుఐకాన్ అవార్డు




**కరీంనగర్, నవంబర్ 21(నినాదం)** పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ప్రసాద రావు కు ఇంటర్నేషనల్ లైఫ్ టైమ్ ఎడ్యు ఐకాన్ అవార్డు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు కు అత్యంత ప్రతిష్ఠాకరమైన ఇంటర్నేషనల్ లైఫ్ టైమ్ ఎడ్యు ఐకాన్ అవార్డు ప్రధానం చేయబడినది. ఈ అవార్డును నిసా ఆధ్వర్యంలో డామినిక్ సేవేజ్, డైరెక్టర్ ఎడ్యుకేషన్ వరల్డ్ ఫోరమ్ , యునైటెడ్ కింగ్డమ్, డా. కుల్ భూషన్ శర్మ నిసా ప్రెసిడెంట్ చేతుల మీదగా ఢిల్లీ లోని యశో భూమిలో నవంబర్ 19 వ తేదీన అందుకొన్నారు. పారమిత విద్యాసంస్థలలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ భారత దేశంలో వివధ విద్యా సంస్థలను సందర్శిస్తూ తను చేస్తున్న ఈ విద్యారంగ సేవలకు గాను ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ మూడు రోజులు ఢిల్లీ లోని యశోభూమిలో జరిగిన ఈ అంతర్జాతీయ విద్యా సదస్సులో భారత్, జర్మనీ. ఫిన్ లాండ్, యెనైటెడ్ కింగ్డమ్, ఈస్ట్రేలియా మరియు ఎన్నో ఇతర దేశాలనుండి వచ్చిన విద్యావేత్తలు పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సుకు పారమిత డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ అవార్డును అందుకున్న డా. ఇ. ప్రసాదరావును పారమిత డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు కోఆర్డనేటర్లు, ఉపాధ్యాయులు, పారమిత విద్యాసంస్థల తల్లిదండ్రులు అభినందించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రతిష్ట మహోత్సవం

**-వేడుకల కోసం విచ్చేసిన విద్యారణ్య భారతి స్వామి**



**కరీంనగర్, నవంబర్ 21 (నినాదం):** తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ఎండి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వా మి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యాది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ఠ ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం వరకు గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహనములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## అనుమానాస్పద హత్య కేసును చేదించిన పోలీసులు




**కరీంనగర్, నవంబర్ 21(నినాదం):** కొత్తపల్లి మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన కవ్వంపల్లి దినేష్ (40) అనుమా నాస్పద హత్య కేసును చొప్పదండి పోలీ సులు ఛేధించారు. ఈ హత్య భూ తగాదా లు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం జరిగినట్లు,పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అన్నారు. శుక్రవారం రోజున జరిగిన విలేకరుల సమావేశం లో కమీషనర్ మాట్లాడుతూ, హత్య చేసిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు దేవునూరి సతీష్‌కు, మృతుడు కవ్వంపల్లి దినేష్‌కు మధ్య భూమి అమ్మకం విషయంలో కమీషన్ గొడవలు ఉన్నాయి. అలాగే, దినేష్ మరో నిందితుడు దేవునూరి సంతోష్‌ను, ఒక మహిళతో సన్నిహితంగా ఉంటున్న విషయంపై చంపుతానని పలుమార్లు బెదిరించాడు. దీంతో సంతోష్ తన అన్న దేవునూరి శ్రావణ్‌కు విషయం చెప్పగా, దినేష్ వలన తమ ఇద్దరికీ ముప్పు ఉందని భావించి, దినేష్‌ను అంతమొం దించాలని నిర్ణయించుకున్నారు. గత సంవత్సరం. దేవునూరి శ్రావణ్ వాళ్ళ వదిన చనిపోవడంతో, అక్కడికి వచ్చిన దినేష్‌ను మట్టుబెట్టాలని నిందితులు పథకం పన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం నిందితులు కరీంనగర్ నుండి ఒక ఎర్టిగా కారును, కిరాయికి తీసుకువచ్చారు. అదే రోజు సాయంత్రం దేవునూరి సతీష్, దినేష్‌ను మద్యం తాగించడానికి తన యమహా బైక్ పై కరీంనగర్ తీసుకెళ్లాడు. అనంతరం మద్యం సేవించిన తర్వాత ముందస్తు ప్రణాళిక ప్రకారం మల్కాపూర్ కెనాల్ వద్దకు దినేష్‌ను తీసుకొచ్చి, మిగతా నిందితులతో కలిసి దినేష్‌ను చితక బాదారు. అక్కడి నుండి కారులో ఎక్కిం చుకొని జగిత్యాల వైపు వెళ్తూ, నూకపల్లి గ్రామ శివారులో కారును ఆపి, సతీష్ నల్లని తాడుతో దినేష్ మెడకు బిగించి హత్య చేసే ప్రయత్నం చేసాడు. అనంతరం అందరూ కలిసి దినేష్ కాళు , చేతులు తాళ్లతో కట్టి చొప్పదండి శివారులోని కెనాల్‌లో పడేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు చొప్పదండి సి.ఐ మరియు సిబ్బంది మల్కాపూర్ గ్రామంలోని దేవునూరి శ్రావణ్ ఇంటి వద్ద దాడి చేసి, అక్కడ ఉన్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరిం చారు. వారి నుండి హత్యకు ఉపయోగిం చిన కారు మరియు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులోని ప్రధాన నిందితులైన దేవునూరి సతీష్, శ్రావణ్‌లు గతంలో గంగాధరలో ఒక వృద్ధురాలిని హత్య చేసిన కేసులో కూడా నిందితులుగా ఉండి జైలుకు వెళ్లిన చరిత్ర ఉంది. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ ఏసీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు చేదించుటలో కృషి చేసిన చొప్పదండి ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై లు నరేష్ రెడ్డి (చొప్పదండి), వంశీకృష్ణ, (గంగాధర) రాజు (రామడుగు), సాంబమూర్తి (కొత్తపల్లి) మరియు వారి సిబ్బందిని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## ధాన్యం కొనుగోలులో
# ఎఫ్ఏ క్యూ ప్రమాణాలను పాటించాలే

- పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రైతుల నుండి ప్యాడీ కొనుగోలు సమయంలో ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. భూపాలపల్లి మండలం ఆజాంనగర్, మహాముత్తారం మండలం మీనాజీపేట, బొర్లగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు నుండి కొనుగోలు చేసిన ధాన్యం క్రమ సంఖ్యల నమోదు చేసి, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల్లో ఇచ్చిన సూచనల ప్రకారం, ప్రతి పర్చేసింగ్ సెంటర్‌లో ప్యాడీ ప్రొక్యూర్మెంట్ సెంటర్ వివరాలు, కొనుగోలు మరియు ఇతర సంబంధిత సమాచారాన్ని స్పష్టంగా ప్రదర్శించే నోటీస్ బోర్డులను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇది రైతులకు అవసరమైన సమాచారాన్ని చేరవేయడంలో ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. రోజువారీ ప్రక్రియలో భాగంగా, తేమశాతం పరిశీలన తప్పనిసరి అని, దీనికి సంబంధించిన రికార్డులను ప్రత్యేక రిజిస్టర్‌లో ప్రతిరోజూ నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల ధాన్య నాణ్యతపై నిర్ణయాలు పూర్తిగా ఈ రికార్డుల ఆధారంగా ఉండాలని సూచించారు. అదనంగా, రైతుల వ్యక్తిగత వివరాలు, కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, రకం, మొదలైన వాటిని రిజిస్టర్‌లలో సంపూర్ణంగా, తప్పులేకుండా నమోదు చేయాలని పీపీసీ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం విడుదల చేసిన ప్యాడీ కొనుగోలు మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలని, ఏ విధమైన నిర్లక్ష్యం జగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి, ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు వెంటనే తరలించడంతో పాటు రవాణా వివరాలను సమయానికి నమోదు చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీసీఓ వాలియా నాయక్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి, పొలికపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ట్యాబ్ ఎంట్రీ లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తెచ్చిన ధాన్యం లో తాలు ఉంటే క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలకు పోవాలి

## కలెక్టరేట్ ముట్టడి




నల్లగొండ ప్రతినిధి నవంబర్ 21( నినాదం): నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముట్టడి కార్యక్రమం ని ర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రా జ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రం లో కలెక్టరేట్ ముందు 42 శాతం రి జర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవా లని చట్టబద్రత కల్పియాలని ని నాదంతో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షులు దుదుకు ల క్ష్మీనారాయణ, జెసి జాబ్ చైర్మన్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో చె ప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం గడిచిన 42 శాతం స్థా నిక సంస్థలు రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. విద్య. ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలంటే కేంద్రం పార్లమెంట్లో బిల్లు పెట్టి 9%ష్ట్ర% షెడ్యూ ల్లో చేరిస్తే తప్ప దానికి చట్టబద్రత రాదని, 3500 కోట్ల రూపాయలు సాకు చూసి అభివృద్ధి కుంటుబో తుందని చెప్పి స్థానిక సంస్థ రిజర్వే షన్ల కోసం తర్వాత జెడ్పిటిసి ఎం పిటిసి లకు ఎన్నికలకు నిర్వహిస్తా మని చెప్పడం ఇది చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల రిజర్వేషన్లు చట్టబద్రత కల్పించేంతవరకు ఎన్నికలకు పోకూడదని నల్గొండ బీ సీ సంక్షేమ సంఘం పక్షాన డిమాం డ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరి గిందని చెప్పారు. అనంతరం ఏవో కి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం ల క్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి జే రిపోతుల రమేష్ గౌడ్, విద్యార్థి సం ఘం జిల్లా అధ్యక్షులు అయిత గోనీ జనార్దన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ క ట్ట హరిబాబు, బక్కతట్ల వెంకన్న యాదవ్, కట్టబోలు ధీపేందర్, మ చ్చ నాగరాజు యాదవ్, తిరుపత య్య గౌడ్, పుట్ట వెంకన్న గౌడ్, క ర్నాటి యాదగిరి, గజ్జి అజయ్ గడ్డం శంకరయ్య, భరద్వాజ్ మల్లబోయి న సతీష్ యాదవ్, చిలుకరాజు స తీష్, చిలక రాజు చెన్నయ్య, వడ్డే పోయిన రామకృష్ణ, అంబటి శివ, అనంత నాగరాజు రమణ ముదిరా జ్, వి కృష్ణ భాస్కర్, సతీష్ యాద వ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుల వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలోని జర్నలిస్టుల సమ స్యలను పరిష్కరించాల ని తెలంగాణ వర్కింగ్ జర్నలి స్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, కార్య దర్శి గుజ్జ సారేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రం సతీష్ కుమార్, గుజ్జ సారేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పనిచేస్తుందన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తుందన్నారు. జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందింది. వేలాది మంది సభ్యత్వం కలిగిన ఫెడరేషన్, సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తెస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 500మంది వర్కింగ్ జర్నలిస్ట్ ఉన్నారనీ, ఇందులో కేవలం 274 మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులున్నాయన్నారు. అక్రిడిటేషన్లు గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయనీ, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు వెంటనే ఏర్పాటు చేసి వర్కింగ్ జర్నలిస్టులందరికీ కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో గతంలో 37 మందికి ఇంటి స్థలాల పట్టాలిచ్చారని, వీరితో పాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన 12 మంది జర్నలిస్టులకు ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చారని, వీరికి కూడా స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా టేకుమట్ల మండలంలోని జర్నలిస్టులకు సైతం పట్టాలు ఇచ్చారు కానీ స్థలం కేటాయింపులో జాప్యం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు రాయితీ కల్పించడం లేదన్నారు.

## రైతు దళారులను నమ్మి మోసపోవద్దు

- ఐకెపి కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి
-ఏపీఎం మంగమ్మ



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 21(నినాదం న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ఏపిఎం అలివేలు మంగమ్మ అన్నారు. మరిపెడ మండలంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుండెపుడి గ్రామంలో స్వయంకృషి, తాళ్ల ఊకల్ గ్రామంలోని చామంతి, తండ ధర్మారంలోని షిరిడి సాయిబాబా కొనుగోలు కేంద్రం సెంటర్లను ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి, గరిష్ట మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఐకేపీ సెంటర్ లో ధాన్యం విక్రయించడం ద్వారా రైతులు అందవలసిన డబ్బులను ఒకేసారి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. తేమ శాతం అధికంగా లేకుండా, తూరుపాలు పట్టిన వడ్లను మిల్లులకు తరలించి ఏ వన్ గ్రేడ్ ధరను రైతులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ గడ్డం వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు సూరబోయిన ఉప్పలయ్య, పులుసు మల్లేష్ , పెద్దపులి శ్రీనివాస్, బిజెపి నాయకులు బింగి రమేష్ యాదవ్, సిపిఎం నాయకులు గుండగాని మధుసూదన్ గౌడ్, కందల రమేష్, రెట్కతులు వీరన్న, వెంకన్న, రాంబాబు ,గణేష్, అగ్రికల్చర్ అధికారులు ఏఈఓ సైదమ్మ , గుండెపుడి సిసి చందులాల్, గ్రూప్ సభ్యులు ఒర సైదమ్మ, మంజుల, ఉమ, తాళ్ళ ఉకల్ సీసీ శ్రీరాములు, గ్రూప్ సభ్యులు ఉమరాణి, జ్యోతి, సుభద్ర, తండ ధర్మారం సిసి శ్రీను, గ్రూప్ సభ్యులు బుజ్జమ్మ , నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్లగుట్టపై కమ్యూనికేషన్ రిపీటర్ భవనం

-పోలీసింగ్‌కు సాంకేతిక బలం
-వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం) :** ఆధునిక పోలీసింగ్‌కు పీర్లగుట్ట కమ్యూనికేషన్ నెట్‌వర్క్ మరింత బలోపేతం చేస్తుందని, పోలీసు కమ్యూనికేషన్ నెట్‌వర్క్ బలోపేతానికి ఇది ఒక కీలకమైన ప్రాజెక్టు అని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి పీర్లగుట్ట పై కమ్యూనికేషన్ రిపీటర్ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రజలకు మరింత భద్రతను అందించడానికి పోలీస్ విభాగంలో ఆధునిక సదుపాయాలు అవసరమని, రూ.72 లక్షల వ్యయంతో కమ్యూనికేషన్ రిపీటర్ భవనం నిర్మాణం ప్రారంభమవడం వనపర్తికి ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ వసతి ద్వారా పోలీసులు వేగవంతంగా స్పందించి ప్రజలకు దగ్గరవుతారని అన్నారు. అభివృద్ధి ప్రతిచోటా కనిపించేలా ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పోలీసింగ్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ బలంగా ఉండటం అత్యంత అవసరం అన్నారు. తెలంగాణ పోలీసు హౌజింగ్ బోర్డు వల్ల దీనికి మరింత బలం లభిస్తోందన్నారు. పీర్ల గుట్టపై నిర్మించబడుతున్న ఈ రిపీటర్ భవనం జిల్లా మొత్తం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర సేవల్లో ఇది మరింత వేగాన్ని, ప్రజా భద్రతలో అధిక నాణ్యతను తీసుకొస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీసు కమ్యూనికేషన్ అనేది శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత కీలకమైన విభాగమని వివరించారు. వనపర్తి జిల్లా పోలీసింగ్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లడానికి ఈ రిపీటర్ నూతన భవనం భారీ మార్పును తీసుకువస్తుందన్నారు. తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు అందించిన రూ.72 లక్షల నిధులు జిల్లా పోలీసింగ్‌కు సాంకేతికంగా బలాన్నిస్తాయని అన్నారు. వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి సిఐ కృష్ణయ్య, కొత్తకోట సిఐ రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి ఎమ్మార్వో రమేష్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ ఎఈ అనిల్ శాస్త్రి, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలి

- ఇంచార్జ్ హెచ్ఎం దేవ్ సింగ్



**మహాముత్తారం, నవంబర్ 21(నినాదం):** విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలని పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం దేవ్ సింగ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్సు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాటాడుతూ విద్యా ర్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి టాలెం ట్ టెస్టు దోహదం చేస్తాయన్నారు విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఎన్నో యేళ్ళుగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతీ ఏటా మండల స్థాయిలో పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ములుగుపల్లె ఉన్నత పాఠశాల బయోలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ వర్ధంతి సందర్భంగా మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అభిరుచి ఆసక్తిని కలిగి ఉండాలని పేర్కొన్నారు. సత్యాన్వేషణ ద్వారానే సైన్స్ సాధ్యమవుతుందని విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం మండల స్థాయిలో గెలుపొందిన వారికి మెమెంటో ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం లో ములుగుపల్లి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ బోర్ల గూడెం స్కూల్ రెసిడెన్షియల్ విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ ద్వితీయ స్థానంలో కేజీబీవీ మహాముత్తారం జిల్లా స్థాయికి ఎంపికైనట్లు దేవ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు వెంగళ శ్యాంసుందర్, జయ మధుకర్, రాంనాయక్, కట్ల సతీష్ రెడ్డి, చైతన్య భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వరదలతో చేప పిల్లల నష్టం, ప్రభుత్వ సహాయం కోరిన ముదిరాజ్ సంఘాలు



**నల్లబెల్లి, నవంబర్ 21(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు దామ సాంబయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అక్టోబర్ 30న కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని చెరువులలో విడదల చేసిన చేప పిల్లలు మత్తడి ద్వారా పెద్ద ఎత్తున తిగిపోవడంతో ముదిరాజ్ కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సామాజిక వర్గాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ ముప్పు కృష్ణ కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ కుల సంఘం అధ్యక్షుడు పాండవుల రాంబాబు, గోనెల నరహరి, గుండాల శ్రీశైలం, గుండాల కుమారస్వామి, మేకల రాజయ్య, జక్కుల కుమారస్వామి, పిట్టల ప్రవీణ్, జక్కుల శీను, ఎద్దు రాజేందర్, జక్కుల రవి, పెండ్యాల మహేందర్, రెడ్డి రాజన్న, పండుగ మధుకర్, ఎల్లబోయిన మల్లికార్జున్‌తో పాటు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**మహాముత్తారం, నవంబర్ 21(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల పరిధిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. మండలంలోని మీనాజీపేట, కోనంపేట, జిసిసి ఆధ్వర్యంలోని బోర్లగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం మహాముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాల్య నాయక్ , డీసీఎస్ఓ కిరణ్ , ఎమ్మార్వో దండు శ్రీనివాస్ , ఆర్ఐ భానోత్ భాస్కర్, డీటీ సందీప్, పిఏసిఎస్ సీఈవో మార్క శ్రీధర్ తో పాటు ఇతర అధికారులు. రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అటవీ అధికారులు అడ్డు పడద్దు



**మహాముత్తారం, నవంబర్ 21 (నినాదం):** పేద ప్రజల, గిరిజనుల చీకటి జీవితంలో వెలుగు చూసేందుకు దేశప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి జనత్ ఉన్నత్ అభియాన్ పథకం ద్వారా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలలో, విద్యుత్ సౌకర్యం లేని గుడి, బడిలలో విద్యుత్ సరఫరా అందిచాలని దృఢ సంకల్పంతో విద్యుత్ సరఫరా పనులు జరుగుతున్నాయని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ తెలిపారు. ఇందులో భాగంగా బోర్లగూడెం హనుమాన్ నగర్ లో పూర్తిగా విద్యుత్ లేకపోవడంతో మండల విద్యుత్ అధికారులు అక్కడ కూడా విద్యుత్ స్థంబాలు వేసే క్రమంలో అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్ స్థంబాలు కొన్ని వేసి అభివృద్ధి అక్కడే ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలనుండి అక్కడ నివసిస్తున్న గిరిజన ప్రజలు విద్యుత్ లేక, నీటి సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ క్రమంలో ఇక్కడి ప్రజలకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అటవీ శాఖ అధికారులు వెంటనే ఇక్కడ నివసిస్తున్న ప్రజల బాధలు దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాని ముందుకు వెళ్లే విదంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు డా. రఫీ, జాడి రమేష్, ఉపాధ్యక్షులు లింగమల్ల సదువులి రావు, బీజేవైఎం మండలం అధ్యక్షులు అజ్మీరా నవీన్ నాయక్, మండల కోశాధికారి నితిన్ నాయక్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి వంశీ, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఉదయ్, కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయలు సరఫరా చేయకపోతే చర్యలు



**మహాముత్తారం, నవం బర్ 21(నినాదం):** కేజీబీవీ హాస్టల్‌కు కూరగాయలు సక్రమం గా సరఫరా చేయడం లేదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్శన సందర్భంగా విద్యాలయంలోని వసతి సదుపాయాలు, విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, మెనూ నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, హాజరు రిజిస్టర్, వంటశాల పరిశుభ్రత వంటి అంశాలను ఆయన పరిశీలించారు. ఆహార మెనూ అమలు చేయడం లేదని ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, పోషణ దృష్ట్యా ప్రతి రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ప్రిన్సిపాల్ పర్యవేక్షణ చేస్తూ ఇన్‌చార్జ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాలయంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయలు సక్రమంగా సరఫరా చేయడం లేదని విద్యాశాఖ అధికారి విచారణ నిర్వహించి నివేదిక అందచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ ఆర్ఐ పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలల్లో అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి



**మహాదేవపూర్ నవంబర్ 21, (నినాదం):** మహాదేవపూర్ మండలంలో ఇసుక క్వారీలో టీఎస్ఎండిసి మరియు ఇసుక కాంట్రాక్టర్లు లారీ డ్రైవర్ల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండల బిజెపి అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మండలంలోని ఆయా ఇసుక క్వారీ లల్లో ఇసుక లోడింగ్ వచ్చిన లారీ డ్రైవర్ల నుండి లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో క్వారీ నుండి ఒక్కో విధంగా బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆయన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోయారు. అక్రమంగా లోడింగ్ చార్జి పేరుతో ఎందుకు వసూలు చేస్తున్నారని టీఎస్ఎండిసి మరియు ఇసుక కాంట్రాక్టర్లను అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్తు దురుసుగా ప్రవర్తిస్తున్నారని మనోజ్ పేర్కొన్నారు. సంబంధిత పిఓ కు ఆధారలతో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని లోడింగ్ ఛార్జిల పేరుతో వసూల్ చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదు చేశారు.

# విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలి

- మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్ గౌడ్



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 21 (నినాదం న్యూస్):** జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల శాఖ, బయగాని రామ్మోహన్ అధ్యక్షతన కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. మొదటగా సెయింట్ ఆగస్టన్ చిన్నారులు చేసిన ఆహ్వాన నృత్యం అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మరిపెడ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజ్ కుమార్ గౌడ్ ప్రశ్న పత్రములను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదడుకు పదును టాలెంట్ టెస్టని అన్నారు. పోటీ పరీక్షలలో పాల్గొన్నప్పుడు అందరికంటే నేనే ద బెస్ట్ అనుకొని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చెప్పారు. తదుపరి గెలిచినా, ఓడినా పట్టించుకోకూడదని, పార్టిసిపేట్ కావడమే గొప్ప విషయమని అన్నారు. సంకల్పబలం ఉన్నతమైనదిగా ఉండాలని అన్నారు. మండల జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని విద్యార్థులు వివిధ సంస్థలు నిర్వహించే టాలెంట్ టెస్టో పాల్గొనీ మెళుకువలు నేర్చుకోవాలని సూచించారు. తదుపరి మధ్యాహ్నం సమావేశంలో ముఖ్య అతిథి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ కు సంబంధించిన జ్ఞానాన్ని వివిధ రకాలైన ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించి కొత్త కొత్త విషయాలని అర్థం చేసుకోవాలని చెప్పారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముగింపు కార్యక్రమంలో మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ మాట్లాడుతూ ఈ టెస్ట్ లో 18 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా జడ్.పి. హెచ్.ఎస్ చిల్లంచర్ల, సెయింట్ ఆగస్టిన్ హై స్కూల్, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ మరియు జడ్పీహెచ్ఎస్ వీరారం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారని చెప్పారు. వారికి జిల్లా స్థాయిలో 28 నవంబర్ 2025 న తదుపరి పరీక్ష ఉంటుందని తెలిపారు. మండల స్థాయిలో విజేతలకు ముఖ్య అతిథి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన్ గారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిఎంఎస్ ఈ బైక్స్ అధినేత షేక్ రహీముద్దీన్ విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనము అందజేశారు. అడ్వకేట్ రవీందర్ నాయక్ మెమోంటోలను స్పాన్సర్ చేయడం జరిగింది. జన విజ్ఞాన వేదిక సోషల్ జస్టిస్ కన్వీనర్ శ్రీశైలం విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం జరిగింది. ఈ సమావేశం లో జన విజ్ఞాన వేదిక మండల శాఖ ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్, చెకుముకి కన్వీనర్ షేక్ సుభాన్, జిల్లా బాధ్యులు రాంచంద్రయ్య, ట్రెజరర్ లాల్ చంద్, జన విజ్ఞాన మండల బాధ్యులు, గైడ్ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(నినాదం):** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను అందించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్లతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, సభ్యుల ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గొడవలు జరిగిన పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ సంతకాలతో అందించాలని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డెడికేషన్ కమిషన్ కేటాయించిన ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఈ నెల 22వ తేదీలోగా ఓటరు జాబితాలోని అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించాలని, 23వ తేదీన తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించాలన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఎన్నికల కార్యచరణ ఖరారు అయిన రోజు నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాస పోటీలో గాయత్రి విదార్థులు అగ్రస్థానం



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 21(నినాదం) :** శ్రీ సత్యసాయి సేవా సంస్థ నిర్వహించిన కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థిని అమీమా తహరీమ్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానములో నిలిచారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 10న నిర్వహించిన ఈ పోటీలో,అమీమా తహరీమ్ ప్రతిభను గుర్తిస్తూ,శ్రీ సత్యసాయి అచీవ్‌మెంట్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజని దేవి,ప్రిన్సిపల్ విజయ్,మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక మరియు ఉపాధ్యాయులు ఈ విజయాన్ని అభినందిస్తూ,అమీమా తహరీమ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

## మంథని మాతా శిశు ఆస్పత్రిలో గైనిక్ సేవలు

**జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**





**మంథని టౌన్, నవంబర్21 (నినాదం):**మంథని మాతా శిశు ఆసుపత్రిలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక చొరవతో గైనిక్ సేవలను పునర్ ప్రారంభించినట్లు జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. గర్భిణీలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా డబ్బులు వృధా చేసుకోకుండా మంథని పరిసర ప్రాంతాలకు చెందిన గర్భిణీలు గైనిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పత్తి రైతుల సమస్యల దృష్టి మళ్లించేందుకే కేటీఆర్‌పై విచారణ

**దారి మైసమ్మ ఆలయాల కూల్చివేతపై మౌనం**

**హనుమాన్ ఆలయం ముందుకు తెచ్చి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు**

**రామగుండం ఎరువుల కర్మాగారం మోసాలపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు?**

**బిఆర్ఎస్ నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి**




**గోదావరిఖని నవంబరు 21 ( నినాదం):** రాష్ట్రంలో పత్తి రైతులు పడుతున్న ఇబ్బందులను పక్కదారి పట్టించేందుకు కేటీఆర్ ను విచారించేందుకు హడావిడిగా చేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాల్య హరీష్ రెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం లో హరీష్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పటివరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో దారి మైసమ్మ ఆలయాలను ఎవ్వరు కూల్చివేసరో స్పష్టత లేదని, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే.రామగుండం గుట్టపై హనుమాన్ ఆలయాన్ని ముందుకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఏ నిధులతో హనుమాన్ ఆలయాన్ని నిర్మిస్తున్నారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే అనుచరులు అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పత్తి రైతుల గురుంచి తెలంగాణ ఎంపి లు కేంద్రం పై ఒత్తిడి తేవడానికి ఢిల్లీలో నిరసన కార్యక్రమం చేపట్టాలని సూచించారు. పాలకుర్తి అంతర్గాం లో పెద్దఎత్తున పత్తి పంటను వేశారని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే లు వారి బాధలను పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను విస్మరించాయన్నారు. అలాగే రామగుండం ఎరువుల కర్మాగారం లో జరిగిన మోసలపై ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు సమాధానం చెప్పాలని, అప్పుడు జరిగిన ఉద్యోగాల అవినీతిలో ఎమ్మెల్యే కు కూడా సంబంధం ఉంది కాబట్టే చర్యలు తీసుకోవడం లేదనే ప్రచారం జరుగుతుందన్నారు. పోలీసులు ఎమ్మెల్యే కు కొమ్ము కాస్తున్నారని,బీఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు ప్రజా వ్యతిరేక కార్యక్రమలు చేపడుతున్న వారి భారతం పడుతామని హెచ్చరించారు.

## వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయవద్దు

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**



**గోదావరిఖని, నవంబరు21 (నినాదం):** హానికరమైన బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడ వేయకుండా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పని చేస్తున్న ఏజెన్సీకి అప్పగించాలని ఆసుపత్రి నిర్వాహకులను రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు.ఈ మేరకు డి ఎం అండ్ హెచ్ ఓ తో కలిసి స్థానిక ప్రభుత్వ,సింగరేణి,ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులతో శుక్రవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వాడిన సిరంజీలు,ప్లాస్టర్,దూది తదితర ప్రమాదకర వ్యర్థాలను సాధారణ చెత్తలో పడవేస్తే చెత్త తొలగించేటప్పుడు మున్సిపల్ సిబ్బందికి హాని జరిగే అవకాశం ఉందని, ఈ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి సదరు ఆసుపత్రి నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ మాట్లాడుతూ బయో మెడికల్ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పని చేస్తున్న వెంకట రమణ ఇన్సినరేటర్స్ కు మాత్రమే అప్పగించాలన్నారు.సదరు ఏజెన్సీ నిర్వాహకులు క్రమం తప్పకుండా ఆసుపత్రుల నుంచి బయో మెడికల్ వ్యర్థాలను సేకరించాలన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రుల లైసెన్సులను రద్దు చేస్తామన్నారు.ఈ సంధర్భంగా బయో మెడికల్ వ్యర్థాలను వేరు చేసి పసుపు,ఎరుపు,నీలం డబ్బాల్లో వేయడంపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ప్రభుత్వ, సింగరేణి ఎన్ టి పి సి ఆసుపత్రుల వైద్యాధికారులు,ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు,నగర పాలక సంస్థ సానిటేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు కట్టుదిట్టం

**సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్**

**మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్21.(నినాదం):** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహన తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహనానికి సంబంధించిన తప్పనిసరి పత్రాలు వాహనదారులు తమ వద్ద ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ పత్రాలు లేని వాహనాలను పోలీసులు సీజ్ చేయడంతో పాటు, సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్ర నేరమని, అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష చూపబో మని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి కోర్టు ద్వారా శిక్షలు, జరిమానాలు విధించబడుతాయని హెచ్చరించారు.

## తపస్ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**మండల కమిటీల నియామకం**




**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ బలోపేతానికి ఉపాధ్యా యులు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం వివిధ మండలాలకు సంబంధించిన మండల ఎన్నికలు జరిగాయి. జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆవరణలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్, పెద్దపల్లి, పాలకుర్తి, అంతర్గాం, రామగుండం మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం జరిగింది.మంథని మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొబ్బల ఉమాపతి రెడ్డి, శంకరయ్య, ముత్తారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ముదుగంటి సతీష్ రెడ్డి, గంధం రమేష్,రామగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఆకుల శ్రీనివాస్, వీరా స్వామి, కమాన్ పూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు,సంతోష్, పెద్దపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాలసంకుల అనిల్ ప్రసాద్, రాజేందర్,పాలకుర్తి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చెట్ల గణేష్,రాజేష్,అంతర్గాం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కన్నోజు రామేశ్వర్,దివాకర్, రామగుండం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గోపి క్రిష్ణ,ఐత రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులుగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోనగిరి దేవయ్య, జోన్ ఇంచార్జీ తపసు రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణరావు ఎన్నికలు నిర్వహించారు.వివిధ మండలాల కాంప్లెక్స్ కన్వీనర్లు,కో–కన్వీనర్లు,జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టికి సారించాలి

**రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టికి సారించాలని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఇతర బీజేపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూ, ఎప్పుడూ పూర్తవుతాయో తెలియక ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కోట్ల రూపాయలతో కట్టిన కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుందనీ, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదని చుట్టూ ప్రక్కల కాలనీల ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకుని రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే కూరగాయల మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. జిహెచ్ఎంసి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వలనే రోడ్డుపనలో జాప్యం జరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనుల విస్తరణ కోసం పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి చందానగర్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందించామనీ, అయినా కూడా అభివృద్ధి పనులలో కమిషనర్, సంబంధిత అధికారులు అలసత్వం వహించడం వలనే నత్తనడకన సాగుతున్నాయన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. కోట్ల రూపాయల వ్యహంతో నిర్మించిన కూరగాయల షెడ్లను లబ్ధిదారులకు కేటాయించకపోగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారని గతంలో కుడా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాధనం అన్న ప్రజా సమస్యలన్న లెక్కలేకుండా పోయిందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యల తీర్చడంలో విఫలమై, పార్టీలు మారడంలో సఫలీకృతుడౌతున్నాడని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను, డ్రైనేజ్, పారిశుధ్యం, అభివృద్ధి మౌలిక వసతులపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, సత్యనారాయణ రాజు, కోటేశ్వరరావు, దేవాల్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్, పవన్, రాజు, రంగారెడ్డి, బాబు రెడ్డి, పద్మ, సరోజ, శ్రీనివాస్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 21( నినాదం) :** జలసంచాయ్– జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందుకు, శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ ఎమ్మెల్యే కాదు పవార్ రామారావు పటేల్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగు చ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా ఖ్యాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

## హెల్మెట్ పెట్టుకోండి.. ప్రాణాలు కాపాడుకోండి

**గోదావరిఖనిలో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్**

**మైనర్లకు వాహనాలు వద్దు : ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ హెచ్చరిక**



**గోదావరిఖని నవంబరు 21 ( నినాదం):** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న టూ వీలర్ వాహనదారులను ఆపి, వారి మొబైల్ ఫోన్లను తీసుకుని,హెల్మెట్ పెట్టుకుని రావాలని సూచిస్తూ విడిచిపెట్టారు.ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలవల్లనే ప్రాణ నష్టం జరుగుతుందని, హెల్మెట్ ప్రాణాలను కాపాడగల ముఖ్య రక్షణ కవచమని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదాల్లో అధికంగా చిన్నారులే గురవుతున్నారని హెచ్చరించారు. ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న కృషికి సహకరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్ రావు, కానిస్టేబుల్ ప్రశాంత్, గౌస్, మల్లన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో ముదిరాజ్ హక్కులు సాధించుకుందాం

**ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు**



**(కుత్బుల్లాపూర్, నవంబర్ 21(నినాదం) :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం, మత్స్యకారుల ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుమ్మల స్వామి, కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలతో పోలిస్తే మత్స్యకారులు అధికంగా ఉన్నారన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకు ప్రభుత్వం 1000కోట్ల నిధులు సమకూర్చాలని,తెలంగాణ మత్స్య శాఖకి 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులను వెంటనే ఆదుకోవాలని కోరారు. సామాజికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులను తక్షణమే బిసి– డి నుండి బిసి– “ఎ” గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించి,అందులో ముదిరాజులకు జనాభా ప్రాతిపాదికన ఎక్కువ సీట్లు కేటాయించాలని, ప్రతి సొసైటీ కి ఉచిత చేప పిల్లల పంపిణీ పేరుతో నాసిరకం చేపలను పంపిణీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాటం చేద్దామని, మనమందరం ఐక్యతతో మన హక్కులను సాదించుకుందామని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్ , ఆగం పాండు ముదిరాజ్, కోల రవీందర్ ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు రామకృష్ణ ముదిరాజ్, సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, గరిగే శేఖర్ ముదిరాజ్, మానయ్య ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, బక్కని పాండురంగ ముదిరాజ్, తోదేటి సత్యం ముదిరాజ్, గంజి ఉదయ్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, శివ ముదిరాజ్, కృష్ణవేణి ముదిరాజ్, నాగమణి ముదిరాజ్, పద్మా ముదిరాజ్, రవి ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, శ్యామ్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

**రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**చేవెళ్ళ నవంబర్ 21(నినాదం):** పేదోడి సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో నెరవేరిందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం ఆస్పల్లిగూడ గ్రామంలో చిలకల సువర్ణ గారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లిఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, పేదవాడి సొంత ఇంటి కల ప్రజా ప్రభుత్వంలో నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కా పూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాహుల్, కృష్ణారెడ్డి, మహేష్, రమేష్, గౌరీ, సూర్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...



## విధుల్లో అంకితభావం చాటిన వారికి రాష్ట్ర స్థాయి పథకాల ప్రదానం



**వికారాబాద్, నవంబర్21(నినాదం):** విధుల్లో అంకిత భావంతో, సేవానిరతితో విధుల్లో చతుతతో పోలీసు శాఖలో విధులు నిర్వహించిన వారికి ప్రభుత్వం సేవా, ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట పతకాలతో సత్కారం పొందిన పోలీసు అధికారులను శుక్రవారం జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ఘనంగా సత్కరించారు. 2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర స్థాయి పోలీస్ సేవా పతకాలను ఎస్పీ స్వయంగా అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పతకాలు సాధించడం అనేది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, అది వారు చేసిన అత్యుత్తమ సేవకు, నిబద్ధతకు నిజమైన నిదర్శనం. ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో మన జిల్లా పోలీసులు ఎంతో అంకితభావంతో పనిచేసున్నారు. నేడు పతకాలు అందుకున్న అధికారుల పనితీరు తోటి ఉద్యోగులకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాలో మరింత మెరుగైన శాంతి భద్రతలను నెలకొల్పాలని ఆయన ఆకాంక్షించారు. పతక గ్రహీతల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మొత్తం ఏడుగురు అధికారులకు ఎస్పీ పతకాలను ప్రదానం చేశారు. అతి–ఉత్కృష్ట సేవా పతకం హెచ్.సి. ఆర్. భీమ్ రెడ్డి దోమ పోలీస్ స్టేషన్, పి.సి. చాకలి సురేష్ కొడంగల్ పోలీస్ స్టేషన్ లకు ఉత్కృష్ట సేవ పథకాలు అందుకున్నారు. వికారాబాద్ సి సి ఎస్ ఎస్ ఐఎ రమేష్, ఏ ఆర్ ఎస్ ఐ లు ఎం రషీద్, బిచ్చప్ప, ఏ డి ఏ ఆర్ వికారాబాద్, సిసిఎస్ ఏ ఎస్ ఐ వికారాబాద్, హెచ్ సి టి. రాజు లకు సేవా పథకాలు, అందుకున్నారు. ఈ పథకాలు అందుకున్న వారిని ఎస్పీ ప్రత్యేకంగా అభినధించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలే

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు, సమస్యలు, మెనూ అమలు, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ జిల్లా కోఆర్డినేటర్లు,



వసతి గృహాలు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, అన్ని రెసిడెన్షియల్, వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హెచ్ ఎంలు, ఎస్ఓలు, హెచ్‌డబ్ల్యుఓలు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డైట్, కాస్మొటెక్ చార్జీలు పకడ్బం దీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇంతకు ముందు ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించామని, అది అమలు జరగడం లేదని అంటూ ఇకనుండి అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. బాలికల వసతి హృహాల్లో తప్పక సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థు లకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం ఇవ్వాలని ఆదేశించారు. వారంలో మూడు రోజులు తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీలు తగ్గిపోయాయని, క్రమం తప్పక తనికీలు చేయాలన్నారు. ఏదేని ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. రెసిడెన్షియల్, వసతి గృహాలు తనిఖీలు చేసి గుర్తించిన సమస్యలపై నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. చలికాలంలో వేడినీరు ఇవ్వాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, ఎలాంటి నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారి ఇందిర, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు పూర్తి

### ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 21 (నినాదం):** సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి శుక్రవారం రఘునాథపాలెం మండల వి.వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసం ధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భం గా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోట ర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉం డేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్త య్యేలా యుద్ధ ప్రాతిపదికన పను లు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలం లోని కొన్ని చెరువులకు నీరు నిం పేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు.3 సంవత్స రాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లా లో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నా రు.ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశం చారు.గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్త య్యేలా స్థానిక ప్రజా ప్రతిని ధులు, అధికారులు పర్యవేక్షిం చాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు.మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు.ప్రజలందరూ చర్చించు కుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయ తీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధా నంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టా లపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నా రు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కేసీఆర్‌దే

### కేసీఆర్ ముందు చూపుతో మెరుగైన జీవన ప్రమాణాలు

### హామీలు అమలు చేయలేని సీఎంకు ఓట్లడిగే నైతికత లేదు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 (నినాదం)** పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఉత్పత్తులు, జీవనోపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని, హామీలు అమలు చేయలేని సీఎంకు ఓట్లు అడిగే నైతికత లేదని ఆయన విమర్శించారు. శుక్రవారం వనపర్తి జిల్లా రేవల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నాగపూర్ గ్రామంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని, గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని, రైతాంగానికి సాగునీళ్లు, ఉచిత కరెంట్, పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని ఆయన కొనియాడారు. ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు



భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా అందక, సాగునీళ్ళు, కరెంట్ అందక 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతు బంధు, రైతు రుణ మాఫీ, రైతు బీమా అందించిన గొప్ప ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని,1000 గురుకులాలు స్థాపించి ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యావంతులను చేశారని చెప్పారు. ప్రజలకు పాలన అందుబాటులోకి రావాలని జిల్లా కలెక్టరేట్‌లు అందుబాటులోకి తెచ్చారని మాజీ మంత్రి అన్నారు. రూ.32వేల కోట్లు ఖర్చు పెట్టి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ 90శాతం పూర్తి చేశారని, కేవలం రూ.1000 కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి విమర్శించారు.ఉమ్మడి గోపాల్ పేట మండలంలో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రేవల్లి, ఏదుల గ్రామాలను నూతన మండలాలుగా ఏర్పాటు చేశానని, ఆంజనేయుని గుడిలేని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం లేని గ్రామము కూడా లేదని ఆయన పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎన్నికల కోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి స్థానిక సంస్థల్లో గెలిపించాలని మాజీ మంత్రి కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని మాజీ మంత్రి కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, నాగం తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ భీమన్న, మాజీ ఎంపీపీ సేనాపతి, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, శివరామి రెడ్డి, ఖాజా, శ్రీనివాస్ రెడ్డి, పాపులు, జగదీష్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త తరానికి కొత్త కథ.. ప్రేమంటే



ప్రమోషన్ మొదలైన నాటినుంచి 'ప్రేమంటే' సినిమాపై ఆడియన్స్‌లో ఓ పాజిటీవ్ వైబ్ క్రియేటైంది. దానికి తోడు లియోన్ జేమ్స్ పాటలు కూడా జనబాహుళ్యంగా బాగా వినిపిస్తున్నాయి. ఖర్చును వెనుకాడని నిర్మాతలు పుస్కూర్ రామ్మోహన్‌రావు, జాన్వీ నారంగ్ ఈ చిత్రానికి నిర్మించడం.. యువతరానికి ఆకట్టుకునే ప్రియదర్శి, ఆనంది ఇందులో జంటగా నటించడం సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి పెరగడానికి కారణాలని చెప్పొచ్చు. ఎట్టకేలకు శుక్రవారం 'ప్రేమంటే' విడుదలైంది. ఇందులో ఆనంది పోషించిన రమ్య పాత్ర జనాలకు పడితే.. సినిమా హిట్. పట్టకపోతే సినిమా ఫట్. ఈ విషయం దర్శకుడు నవనీత్ శ్రీరామ్ కొంతమేర సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. ఓ వైపు గమ్మత్తైన ఈ కథను వినోదంగా ప్రజెంట్ చేస్తూనే.. మరోవైపు ఆ జంట మధ్య ఉండే పరస్పర ప్రేమానురాగాలను తెరపై చక్కగా ప్రజెంట్ చేశాడు దరశకుడు నవనీత్ శ్రీరామ్. ఆనంది, ప్రియదర్శి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ సినిమా బావున్నాయి. సుమ, వెన్నెల కిశోర్ తమ పాత్రలను ఎప్పటిలాగే రక్తికట్టించారు. మిగతా నటీనటలంతా పరిధిమేర ఆకట్టుకున్నారు. సాంకేతికంగాదర్శకుడు రాసుకున్న కథ కొత్త ఉంది. కథనం కూడా ఆకట్టుకునేలా ఉంది.



## భన్సాలీ ప్రొడక్షన్ నుంచి మరో లవ్ స్టోరీ

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు జీ స్టూడియోస్, భన్సాలీ ప్రొడక్షన్స్ కలిసి ఒక భారీ ప్రాజెక్ట్‌ను నిర్మించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి 'దో దీవానే షెహర్ మే' అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. ఇందులో బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటించబోతున్నారు. లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంకి రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ, ప్రేరణ సింగ్, ఉమేష్ కుమార్ బన్సాల్, భరత్ కుమార్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియోను పంచుకుంది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే మెట్రో లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.

N NADAM CINEMA

## అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి


### అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ



అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్టలతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, డౌట్ టు ఎర్త్ యాక్టర్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారని ఆశ్చర్యపోయా. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది. అందరూ తమ అమ్మాయిగా అభిమానాన్ని చూపించారు. ఆ అభిమానం మరింత పొందాలని కోరుకుంటున్నట్లు భాగ్యశ్రీ వెల్లడించింది.

## ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

### 23న రాజసాబ్ నుంచి పాట విడుదల



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.



## నాస్తిక వాదనలు అర్థం లేనివి

### రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి

దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787